# కరీంనగర్ వార్త

కరీంనగర్ - జగిత్యాల - పెద్దపల్లి - రాజన్నసిరిసిల్ల

సోమవారం 01, డిసెంబర్ 2025 16 పేజీలు




2వ పేజీలో...

## ప్రజావాణి కార్యక్రమం రద్దు

### ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్

సిరిసిల్ల బ్యూరో, నవంబర్ 30, ప్రభాతవార్త

రాజన్న సిరిసిల్ల జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో ప్రతీ సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేసినట్లు ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఒక ప్రకటనలో తెలిపారు. గ్రామ పంచాయతీ ఎన్నికల షెడ్యూల్ విడుదలైన నేపథ్యంలో సమస్యల పరిష్కారం కోసం ప్రజల

# కొండగట్టులో.. అగ్ని ప్రమాదం

- బాధితులను పరామర్శించిన రాష్ట్ర మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్
- సీఎం దృష్టికి తీసుకెళ్లి బాధితులకు అండగా నిలుస్తాం: మంత్రి
- రూ. 20 వేలు తక్షణ సహాయానికి కలెక్టర్ కు ఆదేశం
- బాధితులకు తక్షణ సహాయ చర్యలకు కేంద్ర సహాయ మంత్రి బండి ఆదేశం
- బాధితులకు వెంటనే షెడ్లు, విద్యుత్ అందిస్తామన్న ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం
- ఘటనపై దిగ్భ్రాంతి కలిగించింది,ఇది ప్రభుత్వ వైఫల్యమే ; కేటీఆర్
- కుటుంబానికి 5 వేలు అందజేసిన మాజీ ఎమ్మెల్యే రవిశంకర్



మల్యాల (జగిత్యాల జిల్లా), ప్రభాతవార్త : జగిత్యాల జిల్లా మల్యాల మండలంలోని కొండగట్టు దిగువలో శనివారం అర్ధరాత్రి సంభవించిన భారీ అగ్ని ప్రమాదంలో 30 ప్లాస్టిక్ బొమ్మల దుకాణాలు మంటల్లో బుగ్గి పాలయ్యాయి. ఉపాధి కోసం పేద మధ్య తరగతి కుటుంబాలు యాత్ర స్థలమైన కొండగట్టు దిగువ ప్రాంతంలోని ఆంజనేయస్వామి విగ్రహం సమీపంలో ప్లాస్టిక్ బొమ్మల దుకాణాలను నెలకొల్పుకొని బతుకుతున్నారు. ఈ ఘటనలో 24మంది కుటుంబాలకు చెందిన దుకాణాలు అగ్నికి ఆహుతయ్యాయి. అర్ధరాత్రి చెలరేగిన మంటలలో లక్షలు విలువచేసే ప్లాస్టిక్ బొమ్మలు, ఆట వస్తువులు వ్యాపారులు దాచుకున్న డబ్బు నగదు బంగారం కూడా నిప్పుల్లో కాలిపోయాయి.

చిరు వ్యాపారులు రాబోయే మేడారం సమ్మక్క జాతర కు లక్షల్లో అప్పులు చేసి నిల్వ చేసుకున్న వివిధ రకాల స్టాక్ ఈ ప్రమాదంలో కాలి బూడిద కావడంతో పేద వ్యాపారుల ఆశలు ఆవిరయ్యాయి, కాగా, ప్రమాదానికి షార్ట్ సర్క్యూట్ కారణమని తెలుస్తుండగా క్షణాల్లోనే దుకాణాలకు మంటలు వ్యాపించి



2 లో..

- 30 బొమ్మల షాపుల్లో వస్తువులు బుగ్గి పాలు
- రూ. కోటికి పైగానే ఆస్తి నష్టం
- కాలిపోయిన నగదు, బంగారం,డాక్యుమెంట్లు
- ఘటనపై పూర్తిస్థాయి విచారణ
- తప్పిన ప్రాణ నష్టం
- సకాలంలో చేరుకొని ఫైర్ ఇంజన్లు

- ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలం
- స్థానిక ఎన్నికల్లో బిఆర్ఎస్ కు అత్యధిక సీట్లు ఖాయం
- " వార్త "తో ప్రత్యేక ఇంటర్వ్యూలో బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు



# కాంగ్రెస్ పాలనపై ప్రజల్లో.. తీవ్ర అసంతృప్తి



మెట్‌పల్లిటౌన్, ప్రభాతవార్త : తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం పై ప్రజల్లో తీవ్ర అసంతృప్తి ఉందని బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు కోరుట్ల మాజీ ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు అన్నారు.ఆయన ఆదివారం " వార్త " జాతీయ దినపత్రిక తో ప్రత్యేకంగా మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమయ్యారని విమర్శించారు. ఎన్నికల ముందు కాంగ్రెస్ మేనిఫెస్టో లో పెట్టిన ఆరు గ్యారెంటీ పథకాలు అధికారంలోకి రాగానే అమలు చేస్తామని వాగ్దానం చేసి సుమారు రెండు సంవత్సరాలు పూర్తయితున్న గాని ఆరు గ్యారెంటీ పథకాలను అమలు చేయలేకపోతున్నారని విమర్శించారు.

2 లో..



2వ పేజీలో...

# కష్టపడ్డ వారికి పార్టీలో .. ప్రాధాన్యత

సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త : కాంగ్రెస్ పార్టీ కోసం కష్టపడిన ప్రతి కార్యకర్తకు గుర్తింపు ఉంటుందని, పార్టీలో ప్రాధాన్యత కలుగుతుందని రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలో పాత బస్టాండ్ నుండి లహరి ఫంక్షన్ హాల్ వరకు భారీ ర్యాలీ నిర్వహించి డిసిసి అధ్యక్ష ప్రమాణస్వీకారం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా రవాణా శాఖ మంత్రి పొన్న ప్రభాకర్, మాజీ రాజ్యసభ సభ్యులు విహెచ్ హనుమంతరావు, ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్

- స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ఎగరాలి
- రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్
- ఘనంగా డిసిసి అధ్యక్ష పదవి ప్రమాణ స్వీకారం

## కొండగట్టులో అర్ధరాత్రి ఘోర అగ్ని ప్రమాదం

**(మొదటి పేజీ తరువాయి..)**

వరుసగా ఎగిసిపడి కళ్ళ ముందే తమ దుకాణాలు కాలిపోవడంతో వారంతా గుండెలు పగిలేలా రోదిస్తున్నారు, ఇదిలా ఉండగా దుకాణాల పైనే ఆధారపడి జీవిస్తున్న చిరు కుటుంబాలు జాతరకు లక్షల్లో పెట్టుబడితో వచ్చిన సామాగ్రి ప్రమాదంలో కాలి బూడిదైన ఫుటికి, ఎటువంటి ప్రాణ నష్టం జరగలేదు, అయితే ఈ ఘటనలో దుకాణాలలో భద్రపరచు కున్న డబ్బు, పిల్లల విద్య కు సంబంధించిన విలువైన సర్టిఫికెట్లు కుటుంబాలకు చెందిన అనేక డాక్యుమెంట్లు కాలిపోవడంతో కుటుంబాలు బోరుమంటు న్నాయి, ఈ ఘటన వల్ల సర్వం కోల్పోవడంతో కుటుంబాలు కూడా రోడ్డున పడ్డాయి, అయితే రాత్రి సమయంలో దుకాణాల్లో మంటలు చెలరేగగా చూసిన స్థానికులు ఫైర్ స్టేషన్ కి పోలీసులకు సమాచారం అందించారు, జగిత్యాల ఫైర్ ఇంజన్ మొరాయించడం మరో ఫైర్ ఇంజన్ సంఘటన స్థలానికి చేరుకోవడానికి గంటకు పైగా సమయం పట్టడం వల్ల అప్పటికే ప్రమాదంలో దుకాణాలు దగ్ధమయ్యాయి, సమయానికి ఫైర్ ఇంజన్లు చేరుకుంటే ఆస్తి నష్టం తగ్గేదని అంటున్నారు, ప్రమాద సంఘటన ప్రాంతంలో రెండువైపులా ఈ ప్లాస్టిక్ బొమ్మలు, ఆట వస్తువుల దుకాణాలు ఉండగా వీటి వెనకాలే కొందరు నివసిస్తుండగా, మరికొందరు ఇతర చోట్ల ఉంటున్నారు, ప్రమాదానికి కరెంటు తీగల వల్ల షార్ట్ సర్క్యూట్ కారణమా? లేక ఇతర కారనాలపై ఆరా తీస్తున్నారు, చలి మంటల్లో అగ్ని మంటలు చెలరేగడం ఒకసారిగా కొండగట్టు దిగువ ప్రాంతంలో ఉంటున్న కుటుంబాలు భయభ్రాంతులకు గురయ్యారు, ఈ ఘటనతో ఒక్కో షాపు నిర్వాహకుడికి ఒక్కో విధమైన విషాదం నెలకొల్పింది, ప్రతి షాపు లో వచ్చే మేడారం జాతర కోసం స్టాక్ నిల్వ పెట్టుకున్నారు, కేవలం ఈ దుకాణాలపైనే ఎన్నో ఏళ్లుగా ఉపాధి పొందుతున్న ఈ కుటుంబాలు అగ్ని ప్రమాదం వల్ల కోలుకోలేని విధంగా మారగా, పలువురి గాథలు విషాదాన్ని నెలకొల్పుతున్నాయి, తన కుమార్తె పెళ్లి కోసం సమకూర్చుకున్న పది లక్షల నగదు కూడా ప్రమాదంలో కాలి బూడిద అయిందని ప్రకాష్ అనే నిర్వాహకుడు రోదిస్తున్నాడు, దుకాణాల మీదనే ఆధారపడ్డ తమ జీవితాలు తమ పిల్లలు బతుకు ఎట్లా అని మహిళలు రోదనలు మిన్నంటాయి, తమను ప్రభుత్వమే ఆదుకోవాలని వారు కోరుతున్నారు, ఇదిలా ఉండగా , అర్ధరాత్రి చెలరేగిన మంటలు తెల్లవారు జాము వరకు కూడా కొనసాగగా, ,సంఘటన స్థలానికి పోలీసులు, ఫైర్ అధికారులు సహాయక చర్యలు చేపట్టారు, ఆదివారం కాలిపోయిన దుకాణాల ను చూసి బాధితులు కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరయ్యారు, దీంతో వారి కుటుంబాలలో తీరని విషాద ఛాయలు నెలకొన్నాయి, జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ ఆదేశాలతో ఆదివారం అధికార యంత్రాంగం కొండగట్టులో ముమ్మర సహాయ చర్యలను చేపట్టారు, మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, మాజీ మంత్రి జీవన్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే రవిశంకర్ లు కుటుంబాలను పరామర్శించి అధైర్య పడవద్దు తాము అండగా ఉంటామని తెలిపారు, బాధిత కుటుంబాలను ఆదుకుంటాం;; మంత్రి లక్ష్మణ్ కుమార్ కొండగట్టు లో జరిగిన దుర్ఘటన పట్ల రాష్ట్రమంత్రి అడ్లూరి లక్ష్మ న్ కుమార్ విచారణ వ్యక్తం చేశారు, ఆదివారం ఆయన సంఘటన స్థలానికి చేరుకొని బాధితులకు ప్రభుత్వం నుండి సహాయం అందేలా ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు, ఇటువంటి సంఘటనలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, సంఘటన పై పూర్తిస్థాయి దర్యాప్తు చేసి, నష్టపోయిన వారికి సహాయం అందిస్తామని ఆయన అన్నారు, అంతేకాకుండా తక్షణ సహాయం రూ, 20 వేలు అందజేయాలని ఆయన కలెక్టర్ ను ఆదేశించారు, ఈ సంఘటనపై స్పష్టమైన నివేదికను వెంటనే పూర్తి చేసి ప్రభుత్వానికి అందజేయాలని ఆయన అన్నారు, పూర్తి నివేదికతో ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి న్యాయం చేస్తామని కూడా పేర్కొన్నారు, కార్యక్రమంలో చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, మాజీ మంత్రి జీవన్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు ఆదిరెడ్డి, శ్రీనివాస్ గౌడ్ పాల్గొన్నారు, బాధితులకు ఆదుకోవడానికి తక్షణ చర్యలను తీసుకోవాలి;; కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ కొండగట్టు లో విషాదం చోటు చేసుకోవడం పై చత్తీస్గఢ్ పర్యటనలో ఉన్న కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ విచారణ వ్యక్తం చేస్తూ, వెంటనే బాధితులకు తక్షణ సహాయ చర్యలు చేపట్టాలని జగిత్యాల జిల్లా కలెక్టర్ కు ఫోన్ లో కోరారు, సంఘటనలో సర్వం కోల్పోయిన బాధితులకు ఆదుకోవాలని ఆయన సూచించారు, ప్రభుత్వ వైఫల్యమే కారణం: కేటీఆర్ ఘటనకు ప్రభుత్వ వైఫల్యమే కారణమని , ప్రభుత్వాన్ని లక్ష్యం వల్లనే భారీ ఆస్తి నష్టం జరిగిందని, సంఘటన తెలుసుకున్న టిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు, ఈ మేరకు ఆయన చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకే రవిశంకర్ తో ఫోన్లో మాట్లాడి సంఘటన వివరాలు తెలుసుకు న్నారు, సకాలంలో ఫైర్ ఇంజన్ లు చేరకపోవడం, వాటి ఇంజన్ కూడా చెడిపోవడం ప్రభుత్వ యంత్రాంగా వైఫల్యానికి నిదర్శనమని విమర్శించారు, సంఘటనకు ప్రభుత్వమే బాధ్యత వహించాలని నష్టపోయిన కుటుంబానికి 30 లక్షల చొప్పున నష్టపరిహారం చెల్లించాలని కేటీఆర్ డిమాండ్ చేశారు, తక్షణమే షెడ్ల కరెంటు సౌకర్యం అందిస్తాం;; ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం గతంలో సర్వం కోల్పోయిన చిరు వ్యాపారులకు వెంటనే షెడ్ల నిర్మా ణంతో పాటు విద్యుత్ సౌకర్యాన్ని కల్పించి ప్రభుత్వ పరంగా ఆదుకుంటామని చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం భరోసా ఇచ్చారు, సంఘటన జరగడం దుర దృష్టకరమన్నారు, బాధితులను ఆయన పరామర్శించి ప్రభుత్వంనుండిసహాయందేలా కృషి చేస్తానన్నారు,

**కుటుంబానికి 30 లక్షలు ఇవ్వకుంటే న్యాయపోరాటం;**

మాజీ ఎమ్మెల్యేరవిశంకర్ ప్రభుత్వ నిర్లక్ష్యం , ఫైర్ ఇంజన్ సకాలంలో రాక ఆస్తి నష్టం సంభవించిందని, ఇందుకు ప్రభుత్వమే బాధ్యులని బాధితులకు 30 లక్షల చొప్పున నష్టపరిహారం ఇవ్వాలని లేకుంటే బాధితుల పక్షాన న్యాయపోరాటం చేస్తామని చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకే రవిశంకర్ డిమాండ్ చేశార, ఈ సందర్భంగా, బాధితులకు రూ 5 వేల చొప్పున ఆర్థిక సహాయాన్ని అందజేశారు, కొండగట్టులో వెంటాడుతున్న దుర్ఘటనలు 2018 సెప్టెంబర్ లో కొండగట్టు ఘాట్ రోడ్డుపై బస్సు బోల్తాపడ్డ సగటంలో 65 మంది మృతి చెందిన సంఘటన దేశవ్యాప్తంగా సంచలనం కలిగించింది, ఇప్పుడు ఒకేసారి 30 దుకాణాలు అగ్నికి ఆహుతి కావడం కొండగట్టు మళ్లీ తెర పైకి ఎక్కింది, దీంతో సుమారు 20 అయిదు కుటుంబాలు ఆస్తి నష్టానికి గురై రోడ్డు పాలయ్యారు, వరుసగా పెద్ద ఎత్తున ప్రమాదాలకు చోటు చేసుకోవడం, ప్రస్తుత సంఘటనతో కొండగట్టు ప్రమాద అంశం పై చర్చనీ యాంశం గా మారింది,ఈ సంఘటనల పట్ల ఏమైనా దోషాలా? లేక నిర్లక్ష్యమా ?సహజ కాల నిర్ణయమా? అని పలువురు చర్చించుకుంటున్నారు,

## కాంగ్రెస్ పాలనపై ప్రజల్లో తీవ్ర అసంతృప్తి

**(మొదటి పేజీ తరువాయి..)**

స్థానిక సంస్థల ఎన్నికల్లో కోరుట్ల నియోజకవర్గంలోని మెట్ పల్లి, మల్లాపూర్, ఇబ్రహీంపట్నం, కోరుట్ల మండలాల్లో బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థులు అత్యధిక మెజార్టీతో గెలుపొందనున్నారని తెలిపారు. గ్రామీణ ప్రజలలో ఇప్పటికీ కెసిఆర్ పాలన మీద ఉన్న నమ్మకం రేవంత్ రెడ్డి పాలన పై లేదన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వ హాయాంలో అమలైన పథకాలను గ్రామ గ్రామాన ప్రతి ఇంటికి చేరవేసి మళ్లీ అధికారం చేపట్టే దిశగా అడుగులు వేస్తున్నామని తెలిపారు. కెసిఆర్ అమలుపరిచిన జనాకర్షగా పథకాలు పేద మధ్య తరగతి ప్రజలను ఆకట్టుకున్నాయని వారి ఆర్థిక అభివృద్ధికి తోడ్పాటును అందించాయని పేర్కొన్నారు. కోరుట్ల నియోజకవర్గంలో పూర్తయ్యే దశలో ఉన్న అభివృద్ధి పనులకు కాంగ్రెస్ ప్రభుత్వం నిధులు కేటాయించకపోవడంతో కాంట్రాక్టర్లు చేతులెత్తేసారని విమర్శించారు. మెట్ పల్లి లో నిర్మాణంలో ఉన్న వంద పడకల సామాజిక ఆసుపత్రి భవనం, ముస్లింల కోసం షాదిఖానా భవనం, ఇంటిగ్రేటెడ్ వెజ్ అండ్ నాన్ వెజ్ మార్కెట్ భవన నిర్మాణం, శిథిలావస్థలో ఉన్న ప్రభుత్వ పాఠశాల అదనపు తరగతుల నిర్మాణాలు.. కాంగ్రెస్ ప్రభుత్వం నిధులను విడుదల చేయకపోవడంతో ఆగిపోయాయన్నారు. బీ ఆర్ ఎస్ పదేళ్ల కాలములో గ్రామాలకు నిధుల కేటాయింపు లో అధిక ప్రాధాన్యం ఇచ్చి మౌళిక వసతుల ను కల్పించడం జరిగిందన్నారు. గడిచిన రెండేళ్ల లో ఒక్క పైసా కూడా ఇవ్వని కాంగ్రెస్ కు పంచాయతీ ఎన్నికల్లో ఓట్లు అడిగే అర్హత లేదన్నారు. తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించిన నాటి నుండి కోరుట్ల నియోజకవర్గం ప్రజలు ప్రతి ఎన్నికల్లో బిఆర్ఎస్ కు అండగా నిల్చారని పేర్కొన్నారు. సర్పంచ్ ఎన్నికల్లో కూడా బిఆర్ఎస్ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థులని గెలిపించాలని కోరారు. ఏ ప్రభుత్వం లో తమకు మేలు జరిగిందో ప్రజలు ఆలోచన చేసి.. స్థానిక సంస్థల ఎన్నికల్లో ఓటు వేయాలన్నారు. అభివృద్ధి చేయని కాంగ్రెస్ ను గెలిపిస్తే గ్రామాలు అధోగతి పాలవుతాయన్నారు. ప్రతిపక్షం లో ఉన్నప్పటికీ తన తనయుడు కోరుట్ల ఎమ్మెల్యే సంజయ్ నిత్యం ప్రజల్లో ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నారన్నారు.

## కష్టపడ్డ వారికి పార్టీలో ప్రాధాన్యత

**(మొదటి పేజీ తరువాయి..)**

హుజరయ్యారు. రవాణా శాఖామంత్రి పొన్న ప్రభాకర్ సంగీతం తో జిల్లా అధ్యక్షుడిగా ప్రమాణస్వీకారం చేయించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ ధైర్యంగా పల్లెల్లో కి వెళ్ళండి, కాంగ్రెస్ పార్టీ పథకాలను వివరించి సర్పంచ్ ఎన్నికల్లో గెలవండి అని కాంగ్రెస్ శ్రేణులకు పిలుపునిచ్చారు.సిరిసిల్ల ప్రాంతం కాంగ్రెస్ కు పట్టు ఉన్న ప్రాంతం కాని దురదృష్టవశాత్తు ఇక్కడ గెలవలేక పోయాం అన్నారు . నియోజక వర్గం కు 3,500 ల ఇందిరమ్మ ఇళ్ల మంజూరు చేశాం,మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించాం అని,200 యూనిట్ల ఉచిత విద్యుత్ ఇస్తున్నాం అని,ప్రభుత్వం అందిస్తున్న పథకాలను ప్రజలకు వివరించి ధైర్యంగా ప్రజల్లోకి వెళ్లాలని పిలుపునిచ్చారు. పంచాయతీ ఎన్నికల్లో జిల్లాలో కాంగ్రెస్ జెండా ఎగరాలని అన్నారు.నాడు ప్రజా సమస్యలు ప్రభుత్వ దృష్టిలో పెట్టడానికి, ప్రభుత్వం పై ఒత్తిడి తేవడానికి పాదయాత్ర చేస్తే, అరెస్ట్ చేశారని అన్నారు. స్థానిక ఎన్నికల్లో పోటీకి ముందుకు రండి, మీకు మేం అండగా ఉంటాం అని కాంగ్రెస్ నాయకులకు కార్యకర్తలకు పిలుపునిచ్చారు.నేతన్నలకు గత ప్రభుత్వం పెట్టిన పెట్టిన భకాయిలను ప్రస్తుత ప్రభుత్వంలో చెల్లించాం అని అన్నారు.నేత కార్మికులకు సంక్షేమ పథకాలు అందించాం అని అన్నారు.కాళేశ్వరం ప్రాజెక్టు తెగి మూడేళ్ళ అవుతుంది అని కాళేశ్వరం ప్రాజెక్టుతో చుక్క నీరు రాకున్నా ఎంతో పంట పండింది అని వారు ఆనాడు చెప్పుకున్నారని అన్నారు.పార్టీ కోసం కష్టపడిన వారికి ప్రాధాన్యత ఉంటుంది అని అనేందుకు నిదర్శనం సంగీతం శ్రీనివాస్ ఉదాహరణ అన్నారు.ప్రతిపక్షంలో ఉన్నప్పుడు అనేక సమస్యలపై పోరాటాలు చేశాం అని అన్నారు.ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో ఎప్పుడూ జరగని అభివృద్ధి చేశాం అని అన్నారు.

అనంతరం హనుమంతరావు మాట్లాడుతూ సిరిసిల్ల నియోజకవర్గంలో చాలా సంవత్సరాల నుండి కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలు లేరు, ఆ దిశగా ప్రయత్నించాలి అని అన్నారు. దీక్షా దివస్ అంటా, ఏం చేసాడని దీక్షా దివస్ అంటున్నారు అని బిఆర్ఎస్ పై మండిపడ్డారు.

సోనియమ్మ తెలంగాణ ఇస్తే వచ్చింది అని తెలంగాణ ఇవ్వకపోతే ఇవ్వాల నాంపెల్లి దర్గా వద్ద అల్లాకా నామ్ సే కుచ్ దేదే బాబా అంటూ ఉండేవాడివి అని అన్నారు.పార్లమెంటు లో బిల్లు పెడితే బిజెపి, బిఆర్ఎస్ ల అసలు రంగు తెలుస్తుంది అన్నారు.

ఈ కార్యక్రమంలో ఉమ్మడి కరీంనగర్ జిల్లా మాజీ పిసిసి అధ్యక్షుడు మృత్యుంజయ, మాజీ జిల్లా అధ్యక్షుడు నాగుల సత్యనారాయణ గౌడ్, బొమ్మన రవి, అంజన్ కుమార్, పట్టణ అధ్యక్షులు చొప్పదండి ప్రకాష్, ఆకునూరి బాలరాజ్, సూర దేవరాజ్, స్వరూప, వనిత , చంద్రకళ , కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

## ప్రజావాణి కార్యక్రమం రద్దు

**(మొదటి పేజీ తరువాయి..)**

నుండి వినతులను స్వీకరించే ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేసినట్లు పేర్కొన్నారు. ప్రజా వాణి కార్యక్రమం రద్దయిన విషయాన్ని జిల్లా ప్రజలు గమనించాలని సూచించారు.

## పల్లెల్లో ఎన్నికల వేళ "ఏకగ్రీవం మాట"..

**ఏకతాటిపై నిలిచేందుకు ముమ్మర కసరత్తు..**

**చిన్న గ్రామాల్లోనూ పోటీ కోసమే పట్టు..**

**కొలిక్కిరాని నేతల సమావేశాలు, సమాలోచనలు**

**జూలూరుపాడు, ప్రభాతవార్త, నవంబర్ 30**

గ్రామ పంచా యతీయలకు ఎప్పుడో రెండేళ్ల క్రితం జరగాల్సి న ఎన్నికలు.. జనం ఇన్నేళ్లుగా ఎదురు చూస్తూనే ఉన్నారు.. గ్రామ పంచాయతీలకు ఎన్నికలు జర గకపోవడంతో పాల కమండలి లేక పల్లెల్లో అభివృద్ధి కుంటుపడింది. ప్రత్యేక అధికారుల పాలన ఇంతకాలం నుంచి కొనసాగుతోంది. పల్లెల్లో కనీసం చెత్తాచెదారం తీయకపోగా, రాత్రివేళ వీధి దీపాలు వెలిగిన పాపాన కూడా పోలేదు. ఎట్టకేలకు గ్రామ పంచాయతీలకు ఎన్నికల నోటిఫికేషన్ విడుదల కావడంతో పల్లె జనంలో కొంత ఉత్సాహం కనిపించింది. మూడు విడతలుగా గ్రామ పంచాయతీలకు ఎన్నికలు నిర్వహించాలని ఎన్నికల కమిషన్ నిర్ణయించింది. ఇందులో భాగంగా మూడవ విడత డిసెంబర్ 17న భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూలూరుపాడు మండలంలో పోలింగ్ జరగనుంది. దీంతో మారుమూల పల్లెల్లో సైతం పంచాయితీల్లో రాజకీయం ఒక్కసారిగా వేడెక్కింది. నిన్నటి దాకా స్తబ్దుగా ఉన్న రాజకీయ పార్టీలు సైతం పల్లెలపై పట్టు కోసం కసరత్తు ముమ్మరం చేశాయి. గ్రామ పంచాయతీల్లో సర్పంచ్ పదవిని కైవసం చేసుకునేందుకు అధికార కాంగ్రెస్ పార్టీతో పాటు ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీలు ప్రయత్నాలు ముమ్మరం చేశాయి. పల్లెల్లో తమకు బలమున్నచోట సిపిఎం, సిపిఐ, బిజెపి, ఎంఎల్ పార్టీలు సైతం తమ సత్తా చాటెందుకు రాజకీయ ఎత్తుగడలు వేస్తున్నాయి. ఇదిలా ఉండగా గత రెండు రోజులుగా గ్రామాల్లో ఎక్కడ చూసినా ఏకగ్రీవం మాట వినిపిస్తోంది. సర్పంచ్ పదవికి పోటీ చేసే అభ్యర్థులు చిన్న గ్రామ పంచాయతీల్లో సైతం దాదాపు పది లక్షల వరకు ఖర్చు చేయాల్సి న వస్తుండడంతో ఏకగ్రీవం మాటకు విలువ పెరుగుతోంది. ఇందుకోసం ఆయా గ్రామాల్లో నాయకులతో పాటు గ్రామ పెద్దలు ఎన్నికల్లో పోటీ చేసేందుకు ఉత్సాహం చూపుతున్న వ్యక్తులతో అందరూ కలిసి సమావేశాలు, సంప్రదింపులు చేస్తున్నారు.

అంతా ఒకే మాట మీద ఉండి ఏకగ్రీవం ద్వారా వృధా ఖర్చు లేకుండా గ్రామ అభివృద్ధి కోసం నిర్ణయాలు తీసుకుందాం అంటూ నిర్వహిస్తున్న సమావేశాలు కొలిక్కి రావడం లేదు. తక్కువ జనాభా, తక్కువ ఓటర్లు ఉన్న చిన్న గ్రామాల్లో సైతం ఆశావహులు సర్పంచ్ పదవుల కోసం పోటీ చేసేందుకే పట్టు పడుతున్నారు.

చింతలతండా, సాయిరాం తండా, నల్లబండబోడు, బోజ్యాతండా, గురవాగుతండా, వినోబానగర్, గుండెపుడి, వెంగన్నపాలెం పలు గ్రామపంచాయతీల్లో ఏకగ్రీవం కోసం నాయకులు సమాలోచనలు చేస్తున్నట్లు తెలుస్తుంది.

# సింగరేణి యువతను ఉన్నత స్థాయిలో నిలపడం లక్ష్యం

**- చెమట చుక్కలకు తర్ఫీదు కార్యక్రమం ప్రారంభించిన సీఎండీ బలరాం**
**-కష్టపడి నైపుణ్యాలు పెంచుకుంటే ఎవరైనా పెద్దస్థాయికి చేరుకోవచ్చు**
**- పల్లె శ్రీనివాస్**

గోదావరిఖని, ప్రభాతవార్త:






సింగరేణి ప్రాంతంలో చదువుకున్న యువతను దేశం, విదేశం రెండింటిలోనూ పోటీ పడగల శక్తి కలిగిన వారిగా తీర్చిదిద్దడం కోసం ఈ కార్యక్రమం ప్రారంభించామని సీఎండీ బలరాం తెలిపారు. యువతకు మార్గదర్శకం, ప్రేరణ కల్పించేందుకు "చెమట చుక్కలకు తర్ఫీదు" పేరుతో ఆశయపూర్వక కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు చెప్పారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఎరేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టివిక్రమార్క ఆదేశాల మేరకు ఈ కార్యక్రమాన్ని సింగరేణి వ్యాప్తంగా నిర్వహిస్తున్నట్లు వివరించారు. కొత్తగూడెం ప్రాంతంలోని ఆర్‌సిఒఎ భవనంలో జరిగిన అవగాహన సమావేశంలో ఆయన మాటల్లో ఈ విషయాలు వెల్లడయ్యాయి. జాబు మేళాలతో పాటు, వివిధ రంగాల్లో అనుభవం ఉన్న వ్యక్తులను యువత ముందుకు తీసుకువచ్చి అవగాహన కల్పించడం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమన్నారు. సింగరేణి కుటుంబాల్లోని ప్రతిభావంతులైన యువతను ఉన్నత స్థాయికి తీసుకెళ్లడమే లక్ష్యమని చెప్పారు. కార్యక్రమంలో పాల్గొన్న పల్లె శ్రీనివాస్ మాట్లాడుతూ!!తాను సింగరేణి కార్మికుడి కుమారుడినని, నేటి స్థాయికి రావడానికి నిరంతర శ్రమతో పాటు నేర్చుకునే ధోరణి కారణమని తెలిపారు. నైపుణ్యాలు పెంచుకుంటే ప్రపంచంలో ఎక్కడైనా అవకాశాలు లభిస్తాయని యువతకు స్ఫూర్తి నింపేలా చెప్పారు. ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినందుకు సింగరేణి యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో డైరెక్టర్ ఆపరేషన్స్ ఎల్వీ సూర్యనారాయణ, డైరెక్టర్ ఈఎండబ్ల్యూ తిరుమలరావు పాల్గొని మాట్లాడారు. గుర్తింపు సంఘం, ప్రతినిధ్య సంఘం, అధికారుల సంఘం ప్రతినిధులు వాసిరెడ్డి సీతారామయ్య, త్యాగరాజన్, నర్సింహారావులు హాజరయ్యారు. ఈ సమావేశానికి కొత్తగూడెం ప్రాంతాధికారి షాలెం రాజు అధ్యక్షత వహించారు. పర్సనల్ విభాగం కిరణ్ కుమార్, ప్రాంతాధికారి కార్యాలయ మండలి కోటి రెడ్డి, మోహన్ రావు, యోహాన్, క్రిస్టఫర్ తదితర అధికారులు పాల్గొన్నారు. కార్పొరేట్ కార్యాలయం నుండి శివకేశవరావు, మజ్జి మురళి, రమేష్ తదితరులు హాజరయ్యారు.

# ప్రభుత్వం అగ్ని ప్రమాద బాధితులను ఆదుకోవాలి

**చిరు వ్యాపారులు భారీగా నష్టపోవడం బాధాకరం**
**సమాచారం తెలియగానే నా మనసు కలచివేసింది**
**తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత**

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

ప్రముఖ పుణ్యక్షేత్రమైన కొండగట్టు బస్టాండ్ సమీపంలో అగ్నిప్రమాదం జరిగి 35 వరకు దుకాణాలు దగ్ధమయ్యి చిరువ్యాపారులు భారీగా నష్టపోయారనే సమాచారం తన మనసును కలచి వేసిందని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ఆదివారం ఒక ప్రకటనలో ఆందోళన వ్యక్తం చేశారుసమ్మక్క జాతర నేపథ్యంలో వేములవాడ రాజన్నను, కొండగట్టు అంజన్నను భక్తులు దర్శించుకోవడం ఆనవాయితీ.. పెద్ద సంఖ్యలో తరలివచ్చే భక్తుల కోసం ఆటబొమ్మలు, దేవుళ్ల చిత్రపటాలు సహా అనేక వస్తువులను చిరువ్యాపారులు పెద్ద ఎత్తున కొనుగోలు చేసి ఆయా దుకాణాల్లో నిల్వ ఉంచారుఒక్కసారిగా చెలరేగిన మంటల్లో ఆ దుకాణాలు పూర్తిగా కాలిపోయి చిరు వ్యాపారులు కట్టుబట్టలతో మిగిలారు.. బాధితులకు ప్రభుత్వం తక్షణసాయంగా రూ.20 వేలు ఇస్తుందని స్థానిక ఎమ్మెల్యే గారు ప్రకటిస్తే.. రూ.5 వేల సాయం అందజేస్తామని స్థానిక కలెక్టర్ చెప్పారుఅగ్నిప్రమాదంలో సర్వస్వం కోల్పోయిన చిరువ్యాపారులను ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉన్నది.. వాస్తవ నష్టాన్ని అంచనా వేసి ప్రతి చిరువ్యాపారికి సాయం అందించాలి.. నామామాత్రపు సాయంతో చేతులు దులుపుకుంటే వారి కుటుంబాలు ఆర్థికంగా చితికిపోయే ప్రమాదం ఉన్న నేపథ్యంలో ప్రభుత్వం వారిపట్ల మానవతా దృక్పథంతో వ్యవహరించాలి.



## నామినేషన్ కేంద్రాలను పరిశీలించిన అడిషనల్ కలెక్టర్

బీర్ పూర్ ప్రభాత వార్త.



జగిత్యాల జిల్లా బీర్ పూర్ మండలంలోని 4 నామినేషన్ కేంద్రాలను జగిత్యాల జిల్లా అడిషనల్ కలెక్టర్ రాజా గౌడ్ సందర్శించారు. మండల పరిషత్ కార్యాలయంలో ఎలక్షన్ మెటీరియల్ చేసి పరిశీలించినట్టు మండల ఎంపీడీవో భీమేష్ తెలిపారు. నామినేషన్ ప్రక్రియ పకడ్బందీగా నిర్వహించాలని ఎటువంటి ఆటంకాలు కలగకుండా చూసుకోవాలని అధికారులకు సూచించారు.

## శ్రీ వెంకటేశ్వర స్వామి సప్తవింశతి వార్షికోత్సవ కళ్యాణంలో పాల్గొన్న దావ వసంత సురేష్

జగిత్యాల,రూరల్ ప్రభాతవార్త:



జగిత్యాల మండలం రూరల్ లక్ష్మీపూర్ గ్రామంలో శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో సప్తవింశతి వార్షికోత్సవ కళ్యాణంలో జిల్లా తొలి జడ్పీ చైర్పర్సన్ దావ వసంత సురేష్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి వెంకటేశ్వర స్వామి ఆశీస్సులు ప్రజలందరి పై ఉండాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల మండల రూరల్ అధ్యక్షుడు ఆనంద్ రావు మాజీ ఎంపీటీసీ సునీత లక్ష్మణ్ నాయకులు శేఖర్ రెడ్డి శ్రీనివాస్ జయ వర్ధన్ రెడ్డి రాజ్ రెడ్డి అభి రెడ్డి ఉదయ్ శ్రీకర్ మహేష్ వినీత్ జనార్ధన్ రెడ్డి వినీల్ హరీష్ రాకేష్ మహిళలు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# నేరాలు-దారుణాలు

## గోదావరి స్నానానికి వెళ్లి వ్యక్తి మృతి

మంథని రూరల్ ప్రభాతవార్త:



మంథని మండలంలోని వెంకటాపూర్ గ్రామానికి చెందిన పంచిక సది (45) ఆదివారం ఉదయం గోదావరి నది స్నానానికి వెళ్లి మునిగి చనిపోయాడు మృతినికి భార్య ఇద్దరు కుమారులు ఉన్నారు. పోలీసు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## ముగ్గురు దొంగలను అరెస్ట్

**డీఎస్పీ రఘు చందర్**

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



దారి దోపిడీలకు పాల్పడుతున్న ముగ్గురు దొంగలు అరెస్టు చేసినట్ల జగిత్యాల డి.ఎస్.పి రఘు చందర్ పేర్కొన్నారుజగిత్యాల జిల్లా కేంద్రంలోని డిఎస్పి కార్యాలయంలో ఆదివారం విలేకరుల సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా డిఎస్పీ రఘు చందర్ మాట్లాడుతూశనివారం అర్ధరాత్రి జగిత్యాల పట్టణ శివారులోని గాంధీ నగర్ వమ్మంచిర్యాల జిల్లాకు చెందిన డీసీఎం వ్యాన్ డ్రైవర్ శనివారం అర్ధరాత్రి జగిత్యాల శివారులో గాంధీనగర్ వద్ద డీసీఎం వ్యాన్ పార్క్ చేసి ఉంచిన అతని వద్దకు బైక్ పై వచ్చిన ముగ్గురు యువకులు బాధితున్ని గాయపరిచారు అదన వద్దను రూ.22 వేల నగదు తో పాటు సెల్ ఫోన్ ఎత్తుకెళ్లారు. బాధితుడు ఫిర్యాదు మేరకు దర్యాప్తు చేపట్టిన పోలీసులు 24 గంటలు గడవక ముందే ఇద్దరు నిందితులను పట్టుకొని అరెస్టు చేశామన్నారువారికి సహకరించిన మరో మైనర్ బాలుడిని పట్టుకొని విచారిస్తున్నామని పేర్కొన్నారు. సమావేశంలో పట్టణ సిస్పెక్టర్ కరుణాకర్ పాల్గొన్నారు

## కలెక్టరేట్ లో మోడల్ కోడ్ అఫ్ కండక్ట్ , ఎంసీఏంసి సహాయ కేంద్రం ఏర్పాటు

**జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్**

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



జగిత్యాల జిల్లాలో పంచాయతీ ఎన్నికల జరుగుతున్న నేపథ్యంలో జిల్లా కలెక్టరేట్ లో మోడల్ కోడ్ అఫ్ కండక్ట్ మరియు సహాయ కేంద్రంను ఇప్పటికే ప్రారంభించామని జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ తెలిపారు. జగిత్యాల జిల్లాలో మూడు విడతల్లో ఎన్నికలు జరుగుతా యని, ఎన్నికలు జరిగే ప్రాంతాల్లో ఏవైనా సమస్యలుంటే టోల్ ఫ్రీ నెంబర్ : 9666234383 ను సంప్రదించాలని 24..7 సేవల కొరకు సంబంధిత సిబ్బంది అందుబాటులో ఉంటారని జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ తెలిపారు. జిల్లా నోడల్ అధికారులు గాజిల్లా సంక్షేమ శాఖ అధికారి బి. నరేష్, జిల్లా పౌరసంబంధాల అధికారి పి. నరేష్ మరియు జిల్లా వ్యవసాయ శాఖ అధికారి వి. భాస్కర్ లను వీసీ సి సినియమించారని తెలిపారు.

# లండన్‌లో ఘనంగా కేసీఆర్ దీక్షా దివస్

## ఎన్నారై బీ ఆర్ ఎస్ యూకే అధ్యక్షుడు నవీన్ రెడ్డి

**కోరుట్ల టౌన్, ప్రభాతవార్త :** లండన్‌లో కేసీఆర్ దీక్షా దివస్ వేడుకలు ఎన్నారై బీఆర్ ఎస్ యూకే అధ్యక్షుడు నవీన్ రెడ్డి ఆధ్వర్యంలో ఎన్నారై బీ.ఆర్.యస్ యూకే విభాగం ఉపాధ్యక్షుడు రవి కుమార్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఎన్నారై బీ.ఆర్.యస్ యూకే విభాగం అధ్యక్షుడు నవీన్ రెడ్డి మాట్లాడుతూ..నవంబర్ 29, 2009 నాడు ఖితెలంగాణ వచ్చుడో కేసీఆర్ సచ్చుడోఖి అనే నినాదం తో కేసీఆర్ తల పెట్టిన దీక్ష తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు ఒక కీలక ఘట్టంగా బావించి, ఆ రోజును దీక్ష దివస్ గా జరుపుకుంటున్నామన్నారు సీనియర్ బీ.ఆర్.యస్ నాయకులు, గ్రీన్ ఇండియా ఛాలెంజ్ కో ఫౌండర్ రాఘవేంద్ర యాదవ్ మాట్లాడుతూ తెలంగాణ ప్రజల దశాబ్దాల కలను సాకారం చేసే క్రమంలో తన ప్రాణాలను పణంగా పెట్టి సకల జనులను ఏకం చేసి, శాంతి యుత పోరాటం తో రాష్ట్రాన్ని సాధించి పెట్టిన కేసీఆర్ గారి ఉద్యమ ప్రస్థానం ప్రపంచానికే ఆదర్శమని తెలిపారు. అనంతరం ఉపాధ్యక్షులు హరి గౌడ్, రవి కుమార్ లు మాట్లాడుతూ నాడు భారత స్వాతంత్ర ఉద్యమానికి గాంధీజీ గారు ఎంచుకున్న అహింసా పద్దతిని మన తెలంగాణ గాంధీజీ కేసీఆర్ గారు పాటించి రాష్ట్ర సాధనోద్యమంలో ఎటువంటి హింసకు తావు లేకుండా, శాంతియుత పంథా తో ఏదైన సాధించవచ్చు అనే గొప్ప సందేశాన్ని, అటు




భారత దేశ పౌరులకే కాకుండా, ప్రపంచానికే గొప్ప సందేశాన్నీ, మార్గాన్ని చూపిన గొప్ప స్పూర్తి దాత నాయకుడు మన కేసీఆర్ గారని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలోఉపాధ్యక్షులు సత్య మూర్తి చిలుముల, సతీష్ రెడ్డి గొట్టిముక్కుల, సత్య మూర్తి చిలుకుల, రవి రేటినేని, ప్రధాన కార్యదర్శి రత్నాకర్ కడుదుల, మాజీ అధ్యక్షులు అశోక్ గౌడ్ దూసరి, అడ్వైజరీ బోర్డు వైస్ చైర్మన్ శ్రీకాంత్ జెల్ల, అడ్వైజరీ సభ్యులు దొంతుల వెంకట్ రెడ్డి, కార్యదర్శి ఐటీ, మీడియా, పీఆర్ రవి ప్రదీప్ పులుసు, కోశాధికారి సురేష్ బుడగం, సోషల్ మీడియా కన్వీనర్స్ అంజన్ రావు, పవన్ కళ్యాణ్, అబ్దుల్ తదితరులు పాల్గొన్నారు.

# కోరుట్ల వార్త

## అజార్ క్రికెట్ ఛాంపియన్ ట్రోఫీ పోస్టర్ ఆవిష్కరణ

### డ్రగ్స్,గంజాయి నిర్మూలనే లక్ష్యంగా క్రికెట్ టోర్నమెంట్..



**కోరుట్ల, ప్రభాతవార్త :** కోరుట్ల పట్టణంలో యువతలో క్రీడాస్ఫూర్తి పెంపొందించడమే కాకుండా, సమాజంలో వేగంగా పెరుగుతున్న డ్రగ్స్,గంజాయి వ్యసనం నివారణపై అవగాహన కల్పించేందుకు ప్రత్యేకంగా రూపొందించిన అజార్ క్రికెట్ ఛాంపియన్ ట్రోఫీ పోస్టర్ ను కోరుట్ల సీఐ సురేష్ బాబు, ఎస్సై చిరంజీవి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సీఐ సురేష్ బాబు మాట్లాడుతూ యువతను చెడు అలవాట్ల నుండి దూరంగా ఉంచేందుకు క్రీడలే ఉత్తమ మార్గం అన్నారు. ఎస్సై చిరంజీవి మాట్లాడుతూ డ్రగ్స్, గంజాయి, మత్తు పదార్థాలు యువత భవిష్యత్తును నాశనం చేస్తున్నాయని,ఇటువంటి క్రికెట్ టోర్నమెంట్లు యువతను ఆరోగ్యకర దిశగా నడిపిస్తాయని, సమాజంలో డ్రగ్ దందాను నిర్మూలించేందుకు పోలీసు శాఖ కఠినంగా చర్యలు తీసుకుంటామన్నారు. యువత చెడు మార్గాలకు దూరంగా ఉండేందుకు అవగాహన కార్యక్రమాలు చాలా అవసరమని,క్రీడలు శారీరక-మానసిక వికాసానికి పునాదిగా నిలుస్తాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు అక్బరుద్దీన్, సుజాయిత్ అలీ, రిజ్వాన్, అర్షత్, ఇర్ఫాన్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ సాయిరామ ఆలయంలో హనుమాత్ పాశువతం

**కోరుట్ల, ప్రభాతవార్త :**



పట్టణంలోని శ్రీ సాయిరామ దేవాలయంలో శ్రీ దత్త జయంతి ఉత్సవాల్లో భాగంగా శనివారం హనుమాన్ పాశువతం చేపట్టారు. ఆదివారం ఉదయం



ఆలయ అర్చకులు రమేష్ శర్మ, శివపురం వినయ్ శర్మ, జగదీష్ ల ఆధ్వర్యంలో నిత్య మండపారాధన, నాలగవ రోజు దత్త పారాయణ హోమము, ఉత్సవ మూర్తులకు విశేష అభిషేకం, ..అరుణ పారయణం ( త్రిచ విధనేన ), సౌర హోమము, సూర్య నమస్కారాలు చేపట్టారు. అనంతరం వేడుకల్లో పాల్గొన్న భక్తులకు అన్నప్రసాద వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ బాలే నర్సయ్య, ఆలయ ఈవో కాంతరెడ్డి, ధర్మకర్త లు గడ్డం కిరణ్, నేమురి భూమయ్య, పెంట అరవింద్, అల్లె సదాశివ్, శ్రీనివాసు, రాచకొండ దేవరాజఒ, కోటగిరి నాగభూషణం, చిలివేరి విద్యాసాగర్, భక్తులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా వివేక్ వెంకటస్వామి జన్మదిన వేడుకలు

**కోరుట్ల, ప్రభాతవార్త :**



రాష్ట్ర మంత్రి చెన్నూరు ఎమ్మెల్యే డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి జన్మదినోత్సవ వేడుకలు స ఆదివారం కోరుట్ల పట్టణంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద ఆల్ ఇండియా అంబేద్కర్ సంఘ రాష్ట్ర నాయ కుడు, సీనియర్ జర్నలిస్ట్ బలిజ రాజారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి మిఠాయిలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర మంత్రి డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి రాబోయే రోజుల్లో మరెన్నో ఉన్నత పదవులు చేపట్టాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఉయ్యాల నరసయ్య, మాజీ కౌన్సిలర్ మోర్తాడ్ లక్ష్మీనారాయణ, బద్ది మురళీధర్, ఉయ్యాల శోభన్, పొట్ట లక్ష్మణ్, గురు మంతుల సత్తయ్య, సామల వేణుగోపాల్, కండ్లే మైకల్ ,కంబ ఆనంద్, పసుల చిన్నయ్య, ఓటారి కారి నాగభూషణం తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా అయ్యప్ప స్వామి అష్టాదశ కలశ మహా పడిపూజ మహోత్సవం





**కోరుట్ల, ప్రభాతవార్త :** అయ్యప్ప మండల దీక్షలో భాగంగా పట్టణంలోని ముక్క ఫంక్షన్ హాల్ లో 36వ సారి మాల ధరించిన సాయిరాం గోపాల్ గురు స్వామి అష్టాదశ కలశ మహా పడిపూజ మహోత్సవం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా కంఠెశ్వర సేవా సమితి సభ్యులు అయ్యప్ప



పడిపూజ మహోత్సవ సందర్భంగా మండపాలను అందంగా తీర్చిదిద్దారు. శ్రీ అయ్యప్ప ఆలయ అర్చకులు పాలెపు రామ శర్మ ఆధ్వర్యంలో గణపతి, సుబ్రహ్మణ్యస్వామి, అయ్యప్ప ఉత్సవ మూర్తులకు ప్రత్యేక పూజలు, అభిషేకార్చనలు, ఫల పంచామృతాభిషేకాలు నిర్వహించారు. ఈ పడిపూజ మహోత్సవంలో పెద్ద మొత్తంలో అయ్యప్ప స్వాములు పాల్గొని భజన కీర్తనలో మునిగితేలారు. అయ్యప్ప నామ స్మరణలతో పడి ప్రాంగణమంతా



మారుమ్రోగింది. అనంతరం అయ్యప్ప స్వాముల తో పాటు భక్తులకు మహా అన్న ప్రసాద వితరణ చేపట్టారు. ఈ కార్యక్రమంలో గురు స్వాములు వెంకటేశ్వర రావు, జితేందర్, శ్రీనివాస్ గౌడ్, తోట రాజు, కోటేశ్వర్, పందిరి శ్రీనివాస్, నాగరాజు, రాజేందర్, గడేల రాజు, నేతి శ్రీకాంత్ మురళీధర్ రావు, ఆకుల రాజేష్, శివ వర్ధన్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# పవర్ ప్లాంట్‌లకు బిఆర్ఎస్ పార్టీ ఎప్పుడూ వ్యతిరేకం కాదు

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త :



పవర్ ప్లాంట్ లకు బిఆర్ఎస్ పార్టీ ఎప్పుడూ వ్యతిరేకం కాద నీ మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ పేర్కొన్నారు.ఇటీవలే కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న స్కామ్‌లను ఎండగడుతున్న హరీష్ రావు దిష్టి బొమ్మ దహనం చేయడాన్ని మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ ఖండించారు ఈ సందర్భంగా మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ మాట్లాడుతూ దేశంలోనే అతిపెద్ద భూస్కాం బయటపడితే.. నేడు మరో రూ.50 వేల కోట్ల పవర్ స్కాం వెలుగు చూసింది ఇందులో దాదాపు 3040 శాతం కమీషన్లు దండుకోబోతున్నరని మాజీ మంత్రి ఆరోపించారు.కాంగ్రెస్ సర్కారు తెచ్చిన విద్యుత్తు పాలసీ పచ్చి బూటకం.. చెప్పేదొకటి చేసేది మరొకరిని ఎద్దేవా చేశారు.ఒక మెగావాట్ కాస్ట్ యాదాద్రికి రూ.8.63 కోట్లు, భద్రాద్రికి రూ.9.74 కోట్లు మాత్రమే ఖర్చు చేసింది. ఎన్టీపీసీ కూడా ఒక మెగావాట్‌కు రూ.12.23 కోట్లు వెచ్చించిందిరేవంత్ సర్కారు నిర్మించబోయే రామగుండం పవర్‌ప్లాంట్ కాస్ట్ పర్ మెగావాట్ రూ.14 కోట్లు అని అంచనా వేశారని, ఇది ఇంతటితో ఆగదని కాస్ట్ మరింత పెరుగుతుందని ఆయన అన్నారు.కానీ, రామగుండం దగ్గర రేవంత్ సర్కారు ప్రతిపాదించిన ప్రాజెక్టుకు మెగావాట్‌కు 14 కోట్లు. ఇది కూడా ఇనిషియల్ కాస్ట్ అని, రామగుండం దగ్గర ఎఫ్‌జీడీ పొల్యూషన్ కంట్రోల్ సిస్టమ్ లేదు. అయినా రూ.14 కోట్లు పెట్టారంటే కాస్ట్ డబుల్ అయిందని అన్నారు..యాద్రాద్రి పవర్‌ప్లాంట్‌ను మేం రూ.7.5 కోట్లతో నిర్మిస్తే.. మీరు రామగుండాన్ని రూ.14 కోట్లు చేశారు.అది పూర్తయ్యేవరకు రూ.16 కోట్లు అవుతుంది. ఒక్కో మెగావాట్‌కు రూ.7 కోట్లు అధికంగా పెట్టారు.800 మెగావాట్లు అంటే ప్రతి మెగావాట్‌కు రూ.ఏడు కోట్లు అంటే మొత్తం రూ.5,600 కోట్లు.రామగుండంలో రూ.5,600 కోట్లు, పాల్వంచలో రూ.5,600 కోట్లు, మక్తల్‌లో రూ.5,600 కోట్లు ఇలా మొత్తం రూ.1520 వేల కోట్లు ధరలు పెంచి బడా స్కాంకు పాల్పడుతున్నారు.రేవంత్ రెడ్డి నాడు యాదాద్రి థర్మల్ పవర్ ప్రాజెక్టులు మేము కడుతుంటే అవి దండుగా, కట్టనే కట్టవద్దని అన్నడు. ఇప్పుడు ముద్దు అంటున్నాడు.తక్కుక ధరకే కరెంట్ వస్తుంటే ఎక్కువ ఉత్పత్తి రేటుతో ప్లాంట్లు ఎందుకు ఏర్పాటు చేస్తున్నారని ఆయన ప్రశ్నించారు.ఎన్టీపీసీ తక్కువ ధరకే 2,400 మెగావాట్ల కరెంట్ ఇస్తానని చెప్పింది నిజమా..? కాదా..? రేవంత్‌రెడ్డి అధికారంలోకి వచ్చిన కొత్తలో మార్కెట్లో రూ.5కే యూనిట్ విద్యుత్ లభిస్తుందని చెప్పారని, ఇప్పుడు యూనిట్ విద్యుత్తు కోసం రూ.10కి పైగా వెచ్చిస్తున్నారు ఇదంతా కమీషన్ కోసం కాదా..?ప్రతిపాదిత రామగుండం ప్లాంట్ డీపీఆర్ ప్రకారం యూనిట్‌కు రూ.7.92 ఖర్చు చేయబోతున్నరు. ప్రాజెక్టు పూర్తి కావడానికి నాలుగైదు ఏండ్లు పడుతుంది. అదనంగా పెరిగే ఇతర వ్యయాలు కలుపుకుంటే ప్లాంటు నిర్మాణ వ్యయం రూ.10,880 కోట్ల నుంచి రూ.1415 వేల కోట్లకు పెరుగుతుంది.కరెంట్ యూనిట్ కాస్ట్ రూ.7.92 నుంచి 9,10 రూపాయలకు పెరుగుతుందని అంచనా, నాడు 4 నుంచి 5 కాస్ట్‌తో విద్యుత్తు కొనుగోలు చేయొచ్చు అన్న రేవంత్‌రెడ్డి నేడు రూ.10 ఒక యూనిట్ కోసం ఖర్చు చేస్తానంటున్నాడు.రామగుండం, పాల్వంచ, మక్తల్‌లో 800 మెగావాట్ల థర్మల్ ప్లాంట్లు పెడతమని క్యాబినెట్‌లో నిర్ణయం తీసుకున్నరు.రామగుండం ప్లాంట్ విషయంలో ఎన్టీపీసీ, జెన్‌కోకు అవకాశం కల్పిస్తామన్నారు. ఎవరు తక్కువ రేట్‌కు కోట్‌చేస్తే, తక్కువ ధరకు కరెంట్ ఇస్తే వారికే ఇస్తానన్నారు. ఇదంతా పెద్ద డ్రామా.! దీనిపై ఎన్టీపీసీ, జెన్‌కోలు రెండు డీపీఆర్‌లు తయారు చేశాయి.ప్లాంట్లు కట్టించి ఇచ్చేందుకు ఎన్టీపీసీ కాంట్రాక్ట్ సంస్థ కాదు. ఇతరుల కోసం ప్లాంట్లను నిర్మించదు. ఈ ప్లాంట్ కోసం క్యాబినెట్‌కు సమర్పించిన జెన్‌కో డీపీఆర్ ప్రకారం ఒక మెగావాట్‌కు రూ.14 కోట్లు ఖర్చవుతుందని చెప్పింది. మొదట రూ.17 కోట్లు చెప్పి.. బద్నాం అవుతామని రూ.14 కోట్లకు తగ్గించారు. ఆ తర్వాత అంచనాలు పెంచే స్కెచ్.. స్కామ్ కూడా దీని వెనుకున్నది.తెలంగాణ కోసమే రాష్ట్ర విభజన చట్టం ప్రకారం ఎన్టీపీసీ 4వేల మెగావాట్ల పవర్ ప్లాంట్‌ను కడుతున్నది. 1600 మెగావాట్ల ప్లాంట్ బీఆర్ఎస్ ప్రభుత్వం ఉన్నప్పుడే కట్టింది. ఈ పవర్‌ను తెలంగాణ తీసుకున్నది కూడా. ఇప్పుడు మరో 2,400 మెగావాట్ల ప్లాంట్‌ను ఎన్టీపీసీ కడుతున్నది. ఎలాంటి అప్పు చేయకుండా రూ.4.12కే యూనిట్ విద్యుత్తు సరఫరా చేస్తామని ఎన్టీపీసీ చెప్తుంటే ఎందుకు వద్దంటున్నారు. ఎన్టీపీసీని తిరసరించడం వెనుక మతలబు ఏమిటి? ఇది స్కామ్ కాకపోతే మరేమిటి?హరిష్ రావు కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న స్కామ్‌లను ఎండగడుతు కాంగ్రెస్ ప్రభుత్వం అన్యాయాలపై నిలదీస్తుంటే సీఎం రేవంత్‌రెడ్డి పార్టీ మాత్రం పార్టీ నాయకులతో హరీష్ రావు దిష్టి బొమ్మను తగుల బెట్టడం ఏంటి..? ఈ కవ్వింపు చర్యలను ఖండిస్తున్నాం అని మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ అన్నారు ప్రభుత్వం పై వస్తున్న అవినీతి ఆరోపణలను రుజువు చేసుకోవాలి కానీ ఈ డైవర్షన్ పాలిటిక్స్ ఏంటని ప్రశ్నించారు బిఆర్ఎస్ పార్టీ పవర్ ప్లాంట్ లకు ఎప్పుడూ వ్యతిరేకంగా కాదని కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకుంటున్న విధానాలకు వ్యతిరేకం అని అన్నారు.చైర్మన్ హరిచరణ్ రావు గారు, ఉప్పుగండ్ల నరేందర్ బిఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు

# ప్రతిష్టాత్మకంగా తుంగూరు సర్పంచ్ స్థానం

**వెన్నుపోటు దారులతో బెంబేలెత్తుతున్న నాయకులు**

**మొదటిరోజు యువ నాయకుడు నామినేషన్**




బీర్ పూర్ ప్రభాత వార్త.జగిత్యాల జిల్లా బీర్పూర్ మండల కేంద్రంలోని తుంగూరు గ్రామపంచాయతీ స్థానం ప్రతిష్టాత్మకంగా మారుతుంది. మండలంలో మేజర్ గ్రామపంచాయతీ తుంగూరు లో రాజకీయాలు ఎవరికి అంతుపట్టడం లేదు. ఎవరికి వారు పోటీకి సై అంటూనే ఒకరి వెనుక ఒకరు గోతులు తీసుకుంటున్నారు. కంటికి కనబడని కట్టప్పలతో నాయకులు సమస్యలు ఎదుర్కొంటున్నారు. మేము సైతం అంటూ ముందుకు వస్తున్న యువ నాయకులను అడ్డుకోవడానికి అడ్డమైన అడ్డదారులను తొక్కుతున్నారు కొత్త తరం నాయకులు. ప్రజలలో చేసిన అభివృద్ధి పనులతో రాజకీయ అనుభవంతో మేము సైతం అంటూ తాజా మాజీలు సైతం పోటీలో దూసుకెళ్తున్నారు. ఏది ఏమైనా తుంగూరు గ్రామ రాజకీయం నామినేషన్ల సమయంలోనే ఎవరికి అంతుపట్టని విధంగా మారిపోయింది. యువ నాయకుడు పోటీలో ఉండటానికి అన్ని రకాలుగా సిద్ధపడి వార్డ్ మెంబర్లతో పోటీకి నామినేషన్ వేద్దామని సమయానికి అందులోని వార్డు మెంబర్ లు చాలామంది కంటికి కనబడని కట్టప్పలుగా మారారని తెలుస్తుంది. ఎంతో నమ్మిన ఒక యువకుడు నమ్మకాన్ని మమ్ము చేస్తూ యువ నాయకునికి వెన్నుపోటు పొడిచి మరొక వర్గానికి చేరిపోయాడు. ఏది ఏమైనా సర్పంచ్ స్థానానికి సై అంటూ తగ్గేదేలే అంటూ యువ ప్రజా నాయకుడు తిరుపతి సర్పంచ్ స్థానానికి తన మొట్టమొదటి నామినేషన్ను సమర్పించారు. ప్రజలకు మంచి చేద్దామని వచ్చే యువకులను ఎదగకుండా చేసి ప్రలోభాలకు గురిచేసి లొంగదీసుకోవడం ఎంతవరకు కరెక్ట్ అని సర్పంచ్ పోటీ దారుడు ప్రశ్నిస్తున్నాడు. ఒక యువ నాయకుడు ఎదుగుతున్నాడు అంటే ఇంత కసి ఎందుకని ఇంతకాలం రాజకీయం చేసిన నాయకులు గ్రామానికి ఏం సేవ చేశారని గ్రామ అభివృద్ధి కోసం ఏదైనా అభివృద్ధి పని చేశారా అది ప్రశ్నించారు. కొత్త మండలం ఏర్పడిన తర్వాత తుంగూరు గ్రామం మండలంలో అతిపెద్ద గ్రామం గా మండలం గా ఏర్పడాల్సింది కొందరు నాయకుల అనైక్యత వలన తుంగూరు గ్రామానికి రావలసిన సదుపాయలేవి పొందలేకపోయామని గ్రామానికి గ్రామపంచాయతీ లేకుండా చేసిన ఘనత మాజీ నాయకులదని వాపోయారు. సర్పంచ్ స్థానానికి పోటీ చేసే సమయంలో వెంట ఉంటాం మీ వెనకే నడుస్తామంటూ ప్రగల్భాలు పలికి వెన్నుపోటు పొడిచిన యువకులకు హెచ్చరిక అని రాజకీయాలలో ఓనమాలు దిద్దే సమయంలో వెన్నుపోటు రాజకీయాలు నేర్చుకోవడం సరైనది కాదని తుంగూరు గ్రామం ప్రజలు యువత వెన్నుపోటు యువకుల విధానాన్ని గమనిస్తుందని వారికి గ్రామ ప్రజలే తగిన బుద్ధి చెప్తారని యువ సర్పంచ్ పోటీ దారుడు వాపోయారు. గ్రామా న్ని అభివృద్ధి చేస్తానని గ్రామానికి కావలసిన నిధులు ఒక్క రూపాయి కూడా దుర్వినియోగం కాకుండా తన స్వార్థానికి ఉపయోగించకుండా గ్రామ అభివృద్ధికి వినియోగించే సత్తా నాకు ఉందని తెలిపాడు. గత పాలకుల ను గమనిస్తే తుంగూరు అభివృద్ధిలో ఎందుకు వెనుకబడిందని ఎవరి నిరక్ష్య్ల వలన వెనుకబడిందో ప్రజలు అర్థం చేసుకోవాలని తెలియజేశారు.తుంగూరు గ్రామ ప్రజలారా వెన్నుపోటు దారులను గుర్తించాలని ఎలక్షన్లలో పోటీ చేయడానికి నమ్మిన నాయకునికి వెన్నుపోటు పొడిచిన వారు పోటీకి వార్డు మెంబర్లు నిలుపుకోలేని వారు రేపు గెలిచిన తర్వాత ప్రజలకు ఏం సేవ చేస్తారని ప్రజలను వెన్నుపోటు పొడవరని గ్యారెంటీ ఏంటని ప్రశ్నించారు. ప్రతిష్టాత్మకంగా మారిన తుంగూరు సర్పంచ్ స్థానాన్ని నీతి నిజాయితీగా ఉండే ప్రశ్నించే నాయకునికి గ్రామ అభివృద్ధి చేయాలని ఆకర్షించే వారికే పట్టం కట్టాలని తెలియజేశారు.

# పెద్దపల్లిలో ఘనంగా మంత్రి వివేక్ జన్మదిన వేడుకలు

**లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో 797వ రోజు మీల్స్ ఆన్ వీల్స్**

పెద్దపల్లి, ప్రభాతవార్త:



పెద్దపల్లిలో ఘనంగా మంత్రి వివేక్ జన్మదిన వేడుకలు ఆదివారం ఘనంగా జరిగాయి. లయన్స్ క్లబ్ ఆఫ్ పెద్దపల్లి ఎంజెఎఫ్ ఆధ్వర్యంలో పెద్దపల్లి జిల్లా ఆసుపత్రి ఆవరణలో హంగర్ రిలీఫ్ ప్రోగ్రాంలో భాగంగా మీల్స్ ఆన్ వీల్స్ ద్వారా నిర్వహిస్తున్న నిత్య అల్పాహార పంపిణీ కార్యక్రమం 797వ రోజు కొనసాగింది. మంత్రి వివేక్ వెంకటస్వామి జన్మదినం సందర్భంగా పెద్దపల్లి సీనియర్ కాంగ్రెస్ నాయకులు బాలసాని సతీష్ గౌడ్ సహకారంతో 160 మందికి అల్పాహారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఆఫ్ పెద్దపల్లి ఎంజెఎఫ్ ప్రెసిడెంట్ బోడకుంట రాంకిషన్, సెక్రటరీ మీసాల సత్యనారాయణ, మీల్స్ ఆన్ వీల్స్ కన్వీనర్ బెల్లంకొండ జయపాల్ రెడ్డి, జక్కుల సాయిలు, సీనియర్ సభ్యులు మట్ట రాంరెడ్డి, క్యాదశి రాంచందర్, ఆరెపల్లి కుమారస్వామి, కందుకూరి ప్రభాకర్, దుబాసి కుమార్, మామిడాల విజయ భాస్కర్, బూసనవేన రమేష్ గౌడ్, బొంకూరి కైలాసం, బోడకుంట సంతోష్, కొండి సతీష్, వైద తిరుపతి, పిట్టల రవి, లక్ష్మరెడ్డి పాల్గొన్నారు.

# పార్టీ శ్రేణుల కోలాహలం నడుమ కాంగ్రెస్ అభ్యర్థి శ్రీలత నామినేషన్

ప్రభాతవార్త ఏటూరు నాగారం నవంబర్ 29:

కాంగ్రెస్ పార్టీ శ్రేణుల కోలాహలం నడుమ మండల కేంద్రంలోని ఓడ వాడ నుండి కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు మహిళలు ఊరేగింపుగా బయలుదేరి స్థానిక గ్రామపంచాయతీ కార్యాలయం నందు శనివారం కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి గుడ్ల శ్రీలత దేవేందర్ నామినేషన్ పత్రాన్ని దాఖలు చేశారు. ఈ సందర్భంగా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఈ ర్స వడ్లవెంకన్న, మండల పార్టీ అధ్యక్షులు చిటమట రఘు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ద్వారానే గ్రామాలుఅభివృద్ధి చెందుతాయని, అభివృద్ధికి పాటు పడే వారికే ప్రజలు పట్టం కట్టాలని పిలుపునిచ్చారు. గుడ్ల శ్రీలత దేవేందర్ నిత్యం ప్రజలతో కలిసి కష్టసుఖాలలో పాలు పంచుకుంటూ మంత్రి సీతక్క ఆశీస్సులతో గ్రామ అభివృద్ధిలో తమ వంతు పాత్ర పోషిస్తున్నారని కొనియాడారు. ములుగు జిల్లాకు నియోజకవర్గాని,కిమంత్రి సీతక్క ప్రత్యేక చొరవతో నిధులు కేటాయించి జిల్లాను అభివృద్ధి పథంలో న నడిపిస్తున్నారని కాంగ్రెస్ పార్టీ ప్రజా సంక్షేమ పథకాలే ఏటూరు నాగారం మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలు కాంగ్రెస్ కైవసం చేసుకుంటాయని దీమా వ్యక్తం చేశారు. మంత్రి సీతక్క ప్రత్యేక చొరవ చూపి ఏటూరు నాగారం మండల కేంద్రంలో 85 లక్షలతో చాపల మార్కెట్ నుండి వై జంక్షన్ వరకు సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేశారని, 5 కోట్ల రూపాయల నిధులతోబస్ డిపోపనులుప్రారంభమయ్యాయి అని, 6.80 ఎస్సీ సబ్ ప్లాన్ నిధులతోసిసి రోడ్లు, మండలంలో తొలి విడత 500 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేశారని,8 కోట్ల ఎస్టి సబ్ ప్లాన్ నిధులతో సిసి రోడ్లు,2.50 లక్షల నిధులతో ఓడ గుడెం వరకు సిసి రోడ్ మంజూరు చేశారని, మండలంలో 1600 కుటుంబాలకు కొత్త రేషన్ కార్డులు ఇవ్వడం జరిగిందని,16.50 లక్షల నిధులతో జంపన్న వాగుపై దొడ్ల కొండాయి బ్రిడ్జి నిర్మాణ పనులు జరుగుతున్నాయని , మండల కేంద్రంలో కోటి రూపాయలతో కూరగాయల మార్కెట్ భవన సముదాయానికి శంకుస్థాపన చేశారని, ఇటీవలే నూతనంగా సిసి రోడ్లు డ్రైనేజీలకు 8 కోట్ల నిధులు మంజూరు చేశారని గుర్తు చేశారు ఎటూర్ నాగారం మేజర్ గ్రామపంచాయతీ గ్రామ అభివృద్ధిచెందాలంటే సీతక్క ఆశీస్సులతో గుడ్ల శ్రీలత దేవేందర్ ద్వారానే సాధ్యమవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. త్వరలో జరగనున్న ఎన్నికల్లో ప్రజలు మండలంలో జరుగుతున్న అభివృద్ధిని గమనించి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గుడ్ల శ్రీలత దేవేందర్ ను భారీమెజార్టీ తో గెలిపించి మంత్రి సీతక్కకు కానుకగా ఇవ్వాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ భానోత్ రవిచందర్ , మాజీ జెడ్పి కోఆప్షన్ సభ్యురాలు వలియాబీ సలీం ,జిల్లా నాయకులు ముక్కెర లాలయ్య మైనార్టీ సెల్ అధ్యక్షులు అయూబ్ ఖాన్, ఖలీల్ ఖాన్, శివాలయం ఆలయ కమిటీ చైర్మన్ మదు గురి ప్రసాద్, వావిలాల చిన్న ఎల్లయ్య ,వావిలాల నరసింహారావు, సర్వ అచ్యుత్ కుమార్, గోపాల్ ,సరికొప్పుల శ్రీనివాస్, కట్కూరి రాధిక, గీ కు రూభాగ్య ,ఝాన్సీ రాణి కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## విశాల సహకార సంఘం లావాదేవీల గూర్చి సహా చట్టం దరఖాస్తు

**మెట్ పల్లి,ప్రభాతవార్త:**

మెట్పల్లి విశాల సహకార సంఘం యొక్క లావాదేవీలు,నిలువల,తదితర వివరాల గూర్చి జిల్లా సహకార అధికారి కార్యాలయంలో మెటుపల్లి పట్టణానికి చెందిన పలువురు వ్యక్తులు సమాచార హక్కు చట్టం కింద దరఖాస్తు చేసినట్లు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.దరఖాస్తు లో భాగంగా.. గత 2018 నుండి 2025 వరకు కలిగి ఉన్నటువంటి కాంప్లెక్స్ స్టాక్,యూరియా స్టాక్,రిసిప్స్ పేమెంట్స్, ట్రయల్ బ్యాలెన్స్ లియాబెటిస ఇన్కమ్, ట్రయల్, బ్యాలెన్స్ అసెట్స్,ఎక్స్పెండిచర్, బ్యాలెన్స్ షీట్,సన్ డ్రై క్రెడిటర్స్, సన్ డ్రై డెప్టర్స్,ఇతర లియాబిలిటీస్, ఇతర రిసేబుల్స్, జనరల్ లెడ్జర్ వంటి పూర్తి వివరాలు కోరినట్లు తెలిపారు.కాగా జిల్లా సహకార కార్యాలయంలో పౌర సమాచార అధికారి ఎండి అసాద్,తెలంగాణ మార్కెట్ ఆఫీస్ నందు జూనియర్ అసిస్టెంట్ కృష్ణారెడ్డి లను కలిసి మెట్పల్లి విశాల



సహకారం సంఘం యొక్క పూర్తి లావాదేవీలు, స్టాక్స్ గురించి నకలు కాపీలు సెక్షన్ (6) 1 సమాచార చట్టం 2005 ప్రకారం లిఖితపూర్వకంగా వ్రాసి ఉన్నటువంటి నకలు కాపీలు సమాచార చట్టం క్రింద అందించాలని కోరడం జరిగిందన్నారు.ఈకార్యక్రమంలో బర్ల అర్జున్,బుర్ర హరీష్,ఎర్ర మణిదీప్,బర్ల బద్రి,తదితరులు పాల్గొన్నారు.

# మెట్‌పల్లి వార్త



## మెట్ పల్లి మున్సిపాలిటీపై విజిలెన్స్ ఎంక్వయిరీ జరగాలి

### బిజెపి పట్టణ అధ్యక్షుడు బొడ్ల రమేష్



**మెట్ పల్లి టౌన్, ప్రభాతవార్త :** మెట్ పల్లి మున్సిపాలిటీలో అవినీతి బాగోతం పై విజిలెన్స్ ఎంక్వయిరీ జరగాలని బిజెపి పట్టణ అధ్యక్షుడు బొడ్ల రమేష్ డిమాండ్ చేశారు. ఆదివారం బిజెపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ మున్సిపాలిటీలో టౌన్ ప్లానింగ్, రెవిన్యూ, శానిటేషన్, ఇంజనీరింగ్ విభాగాలలో అవినీతి జరుగుతోందని వెంటనే ప్రభుత్వం విజిలెన్స్ ఎంక్వయిరీ నిర్వహించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రధాన కార్యదర్శి సుంకేటి విజయ్, ఉపాధ్యక్షుడు బొడ్ల నాగేష్, కోశాధికారి తల్లోజి భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే వీరేశం సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరిక

**కట్టంగూర్, నవంబర్ 30, ప్రభాతవార్త,**



మండల కేంద్రానికి చెందిన బిఆర్ఎస్ నాయకుడు, కట్టంగూర్ 9వ వార్డు మాజీ వార్డు సభ్యులు పొడిచేటి సైదులుగౌడ్ ఆదివారం టిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వీరేశం సైదులుగౌడ్ కు కాంగ్రెస్ పార్టీ కండువాను కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. త్వరలో జరగనున్న సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కట్టంగూర్ మాజీ జెడ్పిటిసి మాద యాదగిరి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పెద్ది సుక్కయ్యగౌడ్, మాజీ సర్పంచ్ గద్దపాటి దానయ్య, కట్టంగూర్ కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థిని బుచ్చాల నాగలక్ష్మి వెంకన్న గౌడ్, నకిరేకల్ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు గుండు పరమేష్ గౌడ్, బండారు కృష్ణ, కాంగ్రెస్ పార్టీ నాయకులు మిట్టపల్లి శివ శంకర్, ఐతగోని నర్సింహగౌడ్, మర్రి రాజరత్నం, కొంపెల్లి యాదయ్య గౌడ్, గోశిక అంజన్ కుమార్, రెడ్డిపల్లి వీరస్వామి, సోమగాని రామకృష్ణగౌడ్, కానుగు శ్రీను, బొడ్డుపల్లి రమేష్, ఐతగోని సైదులుగౌడ్, అంతటి రామకృష్ణ గౌడ్, యర్కల శశిధర్ గౌడ్, మద్దెల గణేష్, ఐతగోని మల్లిఖార్జున్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ వార్డు పాల్గొన్నారు.

## వార్డు సభ్యులుగా నామినేషన్లు దాఖలు చేసిన సిపిఐ(ఎం) అభ్యర్థులు

**నార్కెట్పల్లి ప్రభాతవార్త నవంబర్ 30**

స్థానిక సంస్థల ఎన్నికలలో భాగంగా ఈనెల 11న జరగనున్న మొదటి విడత ఎన్నికలలో పోటీ చేసేందుకు మండలంలోని ఎల్లారెడ్డిగూడెం గ్రామంలో సిపిఐ(ఎం) పార్టీ అభ్యర్థులుగా ఆరుగురు అభ్యర్థులు వార్డు సభ్యులుగా నామినేషన్ దాఖలు చేశారు. 4వ వార్డుకి కుమ్మరి పద్మశంకర్, 6వ వార్డు కల్లూరి యాదమ్మ,7వ వార్డు దండు సరస్వతి నాగరాజు, 8వ వార్డు దండు శంకరయ్య, 9వవార్డు దండు సుమలత రవి, 11వ వార్డు దండు శంకర్ నామినేషన్ దాఖలు చేయడం జరిగింది . ఈ సందర్భంగా చింతపల్లి బయన్న మాట్లాడుతూ నిరంతరం ప్రజల కోసం పోరాటాలు ఉద్యమాలు చేసే సిపిఎం పార్టీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. మోసపూరిత పార్టీల డబ్బులకు,మందులకు, ప్రజలు మోసపోవద్దని అన్నారు. ఈ కార్యక్రమంలో కల్లూరి సుందరయ, కుమ్మరి శంకర్, అంతటి సత్యనారాయణ,దండు శ్రీను,మాడగొని సైదులు,దండు శంకరయ్య,బొంగు లింగయ్య, గంధం కృష్ణ,తదితరులు పాల్గొన్నారు.

## నేషనల్ టీచర్ ఇన్స్పైరేషన్ అవార్డు అందుకున్న ఉపాధ్యాయుడు బలరాం

**జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:**



అంతర్జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ఆదివారం హైదరాబాద్ లోని బిర్లా మందిర్ కాన్ఫరెన్స్ హాల్ లో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయుల సేవలను గుర్తిస్తూ శారదా ఎడ్యుకేషన్ సొసైటీ ఆధ్వర్యంలో నేషనల్ టీచర్ ఇన్స్ప్రెషన్ అవార్డు ఉత్సవం జరిగింది. కరీంనగర్ జిల్లా జమ్మికుంట మండలంలోని కోరపల్లి ప్రాథమిక పాఠశాలలో పనిచేయుచున్న సీనియర్ ఉపాధ్యాయుడు గుడిమిల్ల బలరాం పిల్లలకు సులువుగా అర్థమయ్యే విధంగా తాను తయారు చేసిన తెలుగు దర్శిని తో బోధిస్తూ, ఆట, పాటలతో, కథలతో విద్యార్థులు బడికి రావడానికి ఆసక్తిని పెంచుతూ, పాఠశాలకు వస్తున్న ప్రతి విద్యార్థి పుట్టినరోజున ఆ విద్యార్థిచే బడిలో మొక్కను నాటిస్తూ, వినూతన కార్యక్రమాలు చేపడుతూ పాఠశాలకు పంపిస్తున్న పిల్లల తల్లిదండ్రులకు ప్రభుత్వ బడిపై నమ్మకం కలిగిస్తూ పనిచేస్తున్నందుకు నేషనల్ టీచర్ ఇన్స్ప్రెషన్ అవార్డు కు ఎంపిక చేసినట్లు శారదా ఎడ్యుకేషన్ సొసైటీ చైర్మన్ డాక్టర్ పట్నం కమల మనోహర్ తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన హిమాచల్ ప్రదేశ్ మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ, ఎమ్మెల్సీ దాసోజు శ్రావణ్ గుడిమిల్ల బలరాం కు నేషనల్ టీచర్ ఇన్స్ప్రెషన్ అవార్డును ప్రధానం చేశారు. ఈ అవార్డు వచ్చినందుకు చాలా సంతోషం వ్యక్తం చేస్తూ నాపై ఇంకా బాధ్యత పెరిగిందని, పిల్లల సామర్థ్యాలు పెంచడానికి కృషి చేస్తానని గుడిమిల్ల బలరాం తెలిపారు.

## 23 సర్పంచ్ స్థానాలకు 129 నామినేషన్లు

**మెట్ పల్లి,ప్రభాతవార్త:**

మండలంలో 23 గ్రామాల సర్పంచ్ స్థానాలకు 129 మంది అభ్యర్థులు,212 వార్డ్ స్థానాలకు 395 నామినేషన్లు దాఖలు చేసినట్లు ఎంపీడీఓ సురేష్ ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.సర్పంచ్ అభ్యర్థుల నామినేషన్లు గ్రామాలవారిగా క్రింది విధంగా ఉన్నాయి...ఏ ఎస్ ఆర్ తండా 10,ఆత్మకూర్ 7,ఆత్మనగర్ 3,బండలింగాపూర్ 6,చెర్లకొండాపూర్ 3,చింతలపేట 5,చౌలమద్ది 5,జగ్గసాగర్ 12,కేసీఆర్ తండా 2,కొనరావుపేట 7,కొండ్రికర్ల 7,మేడిపల్లి 3,మెట్ల చిట్టాపూర్ 5,పాటిమీది తండా 4,పెద్దాపూర్ 4,రాజేశ్వరరావు పేట 4,రామలచ్చక్కపేట 4,రామరావుపల్లె 3,రంగారావు పేట 7,సత్తక్కపల్లె 5,వెల్లుల్ల 12,వేంపేట 6,విట్టపేట 5 చొప్పున నామినేషన్లు దాకలైనట్లు ఎంపీడీఓ తెలిపారు.

## అమెరికాలో మెట్ పల్లి వాసి అయ్యప్ప దీక్ష స్వీకరణ

**మెట్ పల్లి టౌన్, ప్రభాతవార్త :**



మెట్ పల్లి పట్టణంలోని చైతన్య నగర్ కు చెందిన రాజారపు అరుణ్ వృత్తిరీత్యా అమెరికాలోని అరిజోనా రాష్ట్రంలో నివసిస్తున్నాడు. హిందూ ధర్మాన్ని, సనాతన సంస్కృతి సాంప్రదాయాలను విదేశాల్లో కూడా మన ధర్మాన్ని అనుసరించాలని అరుణ్ కుమార్ అయ్యప్ప మాల దీక్ష స్వీకరించారు. అయ్యప్ప స్వాములకు చలికాలంలోనే దీక్ష స్వీకరిస్తారు. అలాంటిది అమెరికా అంటేనే మైనస్ డిగ్రీల లో చలి ఉంటుంది. అయినా కూడా అయ్యప్ప స్వామి పై అపారమైన భక్తితోనే దీక్ష స్వీకరించినట్లు అరుణ్ కుమార్ తెలిపారు.

## ఆర్టీసీ డిపోలో టైర్ సంరక్షణ పక్షోత్సవాలు

**మెట్ పల్లి టౌన్, ప్రభాతవార్త :**



తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ ఆదేశాలతో మెట్ పల్లి డిపోలో టైర్ సంరక్షణ పక్షోత్సవాలు ఆదివారం ముగిశాయి. ఉత్తమ ప్రతిభ కనబరిచిన మెకానికులకు డిపో మేనేజర్ దేవరాజ్ శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. డిపో మెకానిక్ లు సత్యనారాయణ వేణుగోపాల్ లను డిపో మేనేజర్ శాలువా కప్పి అభినందించారు. అలాగే టైర్లకు డ్యామేజ్ చేయకుండా మెయింటెనెన్స్ చేసిన డ్రైవర్ నర్సింగమ్ కి మేనేజర్ శాలువా కప్పి సత్కరించారు .ఈ కార్యక్రమంలో గ్యారేజ్ ఇంచార్జి చంద్రయ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలంటూ టీయూడబ్ల్యూజే ధర్నా

.తంగళ్ళపల్లి,ప్రభాతవార్త..

జర్నలిస్టుల సమస్యలను ప్రభుత్వం తక్షణం పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ డిసెంబర్ 3న హైదరాబాద్‌లో నిర్వహించనున్న మహా ధర్నా కరపత్రాలను టీయూడబ్ల్యూజే తంగళ్ళపల్లి మండల అధ్యక్షుడు దొంతుల ఆంజనేయులు టీయూడబ్ల్యూజే ఐజేయు జర్నలిస్టులతో కలిసి ఆదివారం ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆంజనేయులు మాట్లాడుతూ జర్నలిస్టులకు కొత్తగా అక్రెడిటేషన్ కార్డులు జారీ చేయాలని ఆరోగ్య భీమా పథకాన్ని పునరుద్ధరించాలని,అర్హులైన జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలని, వృత్తి కమిటీని వెంటనే ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.డిసెంబర్ 3న హైదరాబాద్ మసాబ్ ట్యాంక్‌లోని రాష్ట్ర సమాచార కమిషనర్ కార్యాలయం వద్ద ఉదయం 10 గంటలకు జరగనున్న మహా



ధర్నాకు రాష్ట్ర,జాతీయ,జిల్లా, మండల నాయకులు తోడ్పడాలని యూనియన్ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో టీయూడబ్ల్యూజే ఐజేయు మండల అధ్యక్షుడు ఆంజనేయులు,ఉపాధ్యక్షుడు ఎనగందుల శ్రీనివాస్,ప్రధాన కార్యదర్శి రంగు శ్యామ్,సహాయ కార్యదర్శి కంకణాల రాజేష్,కార్యవర్గ సభ్యులు దాసరి పరుశురాములు, రమేష్, జర్నలిస్టులు మిడిదొడ్డి ప్రశాంత్,సిద్ధోజి ప్రశాంత్, కోడూరు సంతోష్,బోనాల ప్రశాంత్ తదితరులున్నారు..

## క్రీడలతో మానసిక ఉల్లాసం,శారీరక ధృఢత్వం లభిస్తుంది

సిరిసిల్ల టౌన్ , ప్రభాతవార్త

: క్రీడలతో మానసిక ఉల్లాసం,శారీరక ధృఢత్వం లభిస్తుందనీ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు..ఆదివారం రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో రాజన్న సిరిసిల్ల జిల్లా వాలీబాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మినీ స్టేడియంలో నిర్వహించిన 8 వ రాష్ట్ర స్థాయి జూనియర్ వాలీబాల్ చాంపియన్షిప్ పోటీలను రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ముఖ్య అతిథిగా పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు . అనంతరం ఒలింపిక్ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ మాట్లాడుతూ ఆటలు ఆడటం వల్ల శారీరక దృఢత్వం లభిస్తుందని తెలిపారు .మన



ప్రాంతంలో అనేక మంది క్రీడాకారులకు నిలయంగా మారిందన్నారు.గతంలో విద్యార్థి దశలో ఉన్న సమయంలో కోర్టు లైన్ పోసే వాడినని అప్పటి రోజులను గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో వాలీబాల్ జిల్లా అధ్యక్షుడు శ్రీ కుమార్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు చొప్పదండి ప్రకాష్, శ్యామ్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీకి రాజీనామా

గంభీరావుపేట, ప్రభాతవార్త:

ఇందిరమ్మ ఇల్లు మంజూరు కానందుకు నిరసిస్తూ గంభీరావుపేట మండల కేంద్రానికి చెందిన ఉమ్మడి జిల్లా ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి మద్దెల రాజనర్సు పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు ఆదివారము ఒక ప్రకటనలో తెలిపారు. 30 సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీలో కొనసాగుతుండి స్థలం ఉన్నప్పటికీ ఇందిరమ్మ ఇల్లు మంజూరి కాలేదు అన్నారు. కాంగ్రెస్ పార్టీలో కొనసాగుతూ ఇల్లు మంజూరి కానందుకు నిరసిస్తూ పార్టీకి రాజీనామా చేసినట్లు ప్రకటనలో తెలిపారు.

## కార్మిక హక్కులను కాలరాస్తున్న కేంద్ర బీజేపీ ప్రభుత్వం

సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త:




కార్మిక హక్కుల సారధి పోరాటాల వారధి సిఐటియు రాజన్న సిరిసిల్ల జిల్లా 4 వ. మహాసభలు ఆదివారం సిరిసిల్ల పట్టణం బి.వై. నగర్ లోని షాదీఖానాలో విజయవంతంగా నిర్వహించారు. సిఐటియు జిల్లా అధ్యక్షులు ఎగమంటి ఎల్లారెడ్డి గారు జెండా ఆవిష్కరించారు అనంతరం అమరవీరుల స్థూపానికి నివాళులు నివాళులర్పించి మహాసభలను ప్రారంభించారు .ఈ సందర్భంగా రమ మాట్లాడుతూ కార్మిక వర్గం పోరాడి సాధించుకున్నటువంటి చట్టాలు , హక్కులను కేంద్ర బిజెపి ప్రభుత్వము కాలరాస్తుందని మండిపడ్డారు.పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను కాపాడుకోవడానికి కార్మిక వర్గం సమరశీల పోరాటాలకు సన్నద్ధం కావాలని పిలుపునిచ్చారు.కూరపాటి రమేష్ గ మాట్లాడుతూ పెట్టుబడిదారుల ప్రయోజనాల కోసం కార్మిక వర్గాన్ని బానిసత్వంలోకి నెట్టే విధంగా కేంద్ర బిజెపి ప్రభుత్వం తీసుకొచ్చిన కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. మహాసభలకు ముఖ్య అతిథులుగా సిఐటియు తెలంగాణ పవర్లూమ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు మూషం రమేష్, జిల్లాలోని వివిధ ప్రజా సంఘాల నాయకులు , అన్ని రంగాల కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## చెక్ పోస్ట్ ను ఆకస్మిక తనిఖీ చేసిన డిఎస్పీ

.తంగళ్ళపల్లి,ప్రభాతవార్త

..గ్రామపంచాయతి ఎన్నికల సందర్భంగా తంగలపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని జిల్లెళ్ల వద్ద ఏర్పాటు చేసిన చెక్ పోస్ట్ సిరిసిల్ల డిఎస్పీ నాగేంద్రచారి ఆదివారం ఆకస్మిక తనిఖీ చేసి వాహన తనిఖీలు చేసి నమోదు చేసిన రిజిస్టర్ ను పరిశీలించడంతో పాటు,ప్రత్యక్షంగా పోలీస్ సిబ్బంది వాహనాలు తనిఖీలు చేస్తున్న తీరును క్షేత్ర స్థాయిలో పరిశీలించారు.తనిఖీల సమయంలో సిబ్బంది అప్రమత్తంగా వ్యవహరించండంతో పాటు,వాహనాలను క్షుణ్ణముగా తనిఖీ చేసి అక్రమ నగదు, మద్యం రవాణాను అరికట్టాలని సూచించారు.ఓటర్లను ప్రలోభ పెట్టడానికి డబ్బులు, మద్యం, ఇతర విలువైన వస్తువులు తీసుకొని వెళ్తున్నట్లు సమాచారం ఉంటే పోలీస్ స్టేషన్ వారికి సమాచారం అందించాలనిసూచించారు.శాంతిభద్రతలకు విఘాతం కలిగించే చర్యలకు ఎవరైనా పాల్పడితే వారిపై ఎన్నికల నియమావళి ప్రకారం ప్రకారం చట్ట రీత్యా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు..

## మొదటి రోజు 38 నామినేషన్లు దాఖలు

ఇల్లంతకుంట, ప్రభాతవార్త

మండలములోని ఆయా గ్రామాల్లో సర్పంచ్ అభ్యర్థులు 38 నామినేషన్లు దాఖలు చేసినట్లు ఎన్నికల అధికారి తెలిపారు. అంతే కాకుండా మండలములో294 వార్డులుండగా,46 వార్డులకు అభ్యర్థులు నామినేషన్లు వేశారు.8 గ్రామాల్లో మొదటి రోజు సర్పంచ్ స్థానాలకు ఒక్క నామినేషన్ కూడా దాఖలు కాలేదు. ఆదివారం కావడముతో అభ్యర్థులు నామినేషన్ వేయడానికి సుముఖంగా లేనట్లు సమాచారం.అయితే రెండో విడతలో జరిగే నామినేషన్ల పర్వానికి ఇంకా రెండు రోజులు మిగిలి ఉంది.

## ప్రారంభమైన నామినేషన్ల పర్వం.

.తంగళ్ళపల్లి,ప్రభాతవార్త

..తంగళ్ళపల్లి మండలంలో సర్పంచ్ అభ్యర్థుల నామినేషన్ల పర్వం ప్రారంభమైంది.మొత్తం 26 మంది సర్పంచ్ అభ్యర్థుల నామినేషన్లు,38 మంది వార్డ్ మెంబర్ల స్థానాలకు నామినేషన్లు దాఖలు చేసినట్లు అధికారులు తెలిపారు.తంగళ్ళపల్లి సర్పంచ్ స్థానానికి పెద్దూరు తిరుపతి,చింతల తాన సర్పంచ్ స్థానానికి మెద కొక్కుల అనూష చరణ్, భరత్ నగర్ సర్పంచ్ స్థానానికి చిట్యాల దేవేంద్ర వెంకటేష్ లతో పాటు మిగతా గ్రామాలకు కూడా పలువురు సర్పంచ్ స్థానాలకు నామినేషన్లు దాఖలు చేశారు.

## ప్రమాదవశాత్తు విద్యుత్ తీగ తెగి పాడి గేద మృతి

గంభీరావుపేట, ప్రభాతవార్త:

ప్రమాదవశాత్తు విద్యుత్ తీగ తెగి గంభీరావుపేట మండల కేంద్రానికి చెందిన గంధ్యాడపు శంకర్ పాడి గేదె ఆదివారం మృతి చెందింది. పాడి గేద మృతితో దాదాపు రూ. 50 వేల నష్టం వాటినట్లు తెలిపారు. ప్రభుత్వపరంగా ఆదుకోవాలని కోరారు.




## 144 సెక్షన్ ఎత్తి వేయాలని తహసీల్దార్ కు వినతి

ఇల్లంతకుంట, ప్రభాతవార్త



మండల కేంద్రములోని గ్రామ పంచాయతీ పరిధిలో ఎన్నికల సందర్భంగా విధించిన 144 సెక్షన్ ఎత్తి వేయాలని వర్తక, వ్యాపారులు ఆదివారం స్థానిక తహసీల్దార్ ఫారూక్ కు వినతిపత్రం అందించారు.సర్పంచ్, వార్డు స్థానాలకు నామినేషన్ వేయడానికి గ్రామ పంచాయతీ కార్యాలయం కేటాయించడముతో స్థానిక ఎన్నికల నిబంధనలు పాటించాలని ఎస్ ఐ అశోక్ దుకాణం దారులకు చెప్పడముతో ఒక్క సారి అవాక్కయ్యారు.దుకాణాలు మూసి వేస్తే ఉపాధి కోల్పోతామని వారు ఆవేదన వ్యక్తం చేశారు.

## గౌడ సంఘం యువత అధ్యక్షుడిగా సతీష్

ఇల్లంతకుంట, ప్రభాతవార్త

ఇల్లంతకుంట గ్రామ గౌడ యువత అధ్యక్షునిగా పంజాల సతీష్ ను ఆదివారం ఏక గ్రీవంగా ఎన్నుకున్నారు.ఉపాధ్యక్షులుగా ముత్యం ప్రశాంత్ ఎన్నికయ్యారు.సంఘం అభివృద్ధి,యువత ఐక్యత,సామాజిక సేవ కార్యక్రమాలకు తాము కృషి చేస్తామని నూతన అధ్యక్షుడు పంజాల సతీష్ తెలిపారు. కార్యక్రమంలో గౌడ సంఘ పెద్దలు,యువత,పాల్గొన్నారు.

## పకడ్బందీగా ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలు.

సిరిసిల్ల బ్యూరో, ప్రభాతవార్త



సర్పంచ్ ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల ప్రవర్తన నియమావళి (మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్) ను కఠినంగా అమలు చేయడంతో పాటు,ప్రలోభాలను నివారించేందుకు జిల్లా పోలీస్ శాఖ పకడ్బందీ చర్యలు చేపట్టడం జరిగిందని సిరిసిల్ల డిఎస్పీ నాగేంద్రచారి ఒక ప్రకటనలో తెలిపారు.ఈసందర్భంగా డిఎస్పీ మాట్లాడుతూ..సర్పంచ్ ఎన్నికల సమయంలో గ్రామాల్లో అభ్యర్థులు,వారి అనుచరులు డబ్బు పంచడం,ఓటర్లను ప్రలోభాలకు గురిచేయడం,కుల సంఘాలకు డబ్బు పంచడం,గ్రామ అభివృద్ధి పేరుతో డబ్బులు అడగడం,ఆశాచూపడం వంటి చర్యలపై ఎన్నికల ప్రవర్తన నియమావళి ప్రకారం కేసులు నమోదు చేయడం జరుగుతుందన్నారు. ప్రజలు భయభ్రాంతులు లేకుండా, స్వేచ్ఛాయుతంగా తమ ఓటు హక్కును వినియోగించుకునేలా జిల్లా పోలీసు యంత్రాంగం అన్ని రకాల ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. ఎన్నికల ప్రక్రియ పారదర్శకంగా,శాంతియుత వాతావరణంలో జరిగేలా జిల్లా సరిహద్దుల్లో చెక్ పోస్ట్ లు, మండలాల వారిగా ఎఫ్ ఎస్ టి బృందాలు ఏర్పాటు చేసి నిరంతరం ఎన్నికలపై పర్యవేక్షణ చేయడం జరుగుతుందని డిఎస్పీ తెలిపారు..

## నామినేషన్ కేంద్రాలు,ఎస్ ఎస్ టీ చెక్ పోస్ట్ ను పరిశీలించిన ఇంచార్జి కలెక్టర్.

. జిల్లెల ఎస్ ఎస్ టీ చెక్ పోస్ట్ తనిఖీ.

.తంగళ్ళపల్లి,నవంబర్ 30.

.గ్రామ పంచాయతీ రెండో విడత ఎన్నికల నామినేషన్ కేంద్రాలు,చెక్ పోస్ట్ ను ఇంచార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్ ఆదివారం పరిశీలించారు.తంగళ్ళపల్లి మండలం జిల్లెల ఎస్ఎస్ టీ చెక్ పోస్ట్ ను ఇంచార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి తనిఖీ చేశారు. రిజిస్టర్లు పరిశీలించి, వాహనాల తనిఖీ వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం జిల్లెల గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఆర్ఓ కేంద్రం, తంగళ్ళపల్లి ఎంపీడీఓ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పోస్టల్ బ్యాలెట్ హెల్ప్ డెస్క్, తంగళ్ళపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఆర్ఓ కేంద్రాన్ని పరిశీలించారు. ఆర్ఓ కేంద్రాల్లో అభ్యర్థుల కోసం కల్పించిన సహాయ కేంద్రం, వసతులు పరిశీలించి, అధికారులకు సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో ఆర్డీఓ వెంకటేశ్వర్లు, తహసీల్దార్ జయంత్,ఎంపీడీఓ లక్ష్మీ నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ పంచాయతీ ఎన్నికలు సమర్ధవంతంగా నిర్వహించాలి

■ 144 గ్రామాలు, 1276 వార్డులకు రెండవ విడత నామినేషన్ల స్వీకరణ ప్రారంభం

■ నామినేషన్ల స్వీకరణ కేంద్రాలను సందర్శించిన జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త :





జగిత్యాల జిల్లాలో 144 గ్రామాలు, 1276 వార్డులకు రెండవ విడత గ్రామ పంచాయతీ ఎన్నికలకు నామినేషన్ల స్వీకరణ ప్రారంభమైన నేపథ్యంలో సారంగాపూర్ మండల కేంద్రం, రేచపల్లి, లక్ష్మీదేవిపల్లి గ్రామాలు పోలింగ్ కేంద్రాల్లోని నామినేషన్ ప్రక్రియను జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గెజిట్ నోటిఫికేషన్ ప్రకారం రిజర్వేషన్ల వివరాలు నోటీస్ బోర్డుపై సక్రమంగా ప్రదర్శించబడ్డాయా అనే విషయాన్ని జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ప్రస్తుతం వరకు ఎన్ని నామినేషన్లు స్వీకరించబడ్డాయి, అలాగే నామినేషన్ల పత్రాలు ఎంతమంది అభ్యర్థులు తీసుకున్నారనే వివరాలను సంబంధిత అధికారుల నుంచి కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఎలాంటి పొరపాట్లు జరగకుండా నామినేషన్ల ప్రక్రియను నిర్వహించాలని, నామినేషన్ దరఖాస్తు ఫారాలు తీసుకున్న వారి వివరాలను కూడా రిజిస్టర్ లో నమోదు చేయాలని కలెక్టర్ సూచించారు. దాఖలైన నామినేషన్లకు సంబంధించి జిల్లా కేంద్రానికి సకాలంలో రిపోర్టులు పంపించాలని అన్నారు. నామినేషన్ స్వీకరణ, రికార్డు నిర్వహణ, భద్రతా ఏర్పాట్లు, అభ్యర్థులకు అందిస్తున్న సౌకర్యాలపై ఆయన పలు సూచనలు అందించారు. నామినేషన్ ప్రక్రియ చట్టబద్ధంగా, ఎవరికీ ఇబ్బందులు లేకుండా పూర్తయ్యేలా అన్ని ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. హెల్ప్ డెస్క్, పోలీస్ బందోబస్తు మరియు తదితర అంశాలను పరిశీలిస్తూ, సపోర్టింగ్ స్టాఫ్ సరిపడా ఉన్నారా అని ఆరా తీశారు. నోటీసు బోర్డులపై అతికించిన నోటిఫికేషన్ పత్రాలను తనిఖీ చేశారు. ప్రతి నామినేషన్ సెంటర్ వద్ద హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేశామని, విధుల్లో ఉన్న ప్రభుత్వ సిబ్బంది నామపత్రాలు దాఖలు చేసే విషయంలో అభ్యర్థులకు అవసరమైన సహకారం అందించాలని సూచించారు. ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలను తు.చ తప్పకుండా పాటిస్తూ, ప్రశాంత వాతావరణంలో ఎన్నికల ప్రక్రియను నిర్వహించాలని అన్నారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి పక్కాగా అమలయ్యేలా చూడాలన్నారు. ఎన్నికల నిర్వహణకు సంబంధించి ఎలాంటి సందేహాలు ఉన్నా ఉన్నతాధికారులను సంప్రదించాలని సూచించారు. నవంబర్ 30 నుంచి డిసెంబర్ 2 వరకు రెండవ విడత ఎన్నికల ఉదయం 10:30 నుంచి సాయంత్రం 5 వరకు నామినేషన్ పత్రాలు సమర్పించవచ్చని తెలిపారు. డిసెంబర్ 3 రోజున వీటి పరిశీలన ఉంటుందని తెలిపారు. డిసెంబర్ 6 వరకు ఉపసంహరణ గడువు ఉంటుందని తెలిపారు. రెండవ విడతలో 7 మండలాల్లోని 144 గ్రామాలు, 1276వార్డుల్లో డిసెంబర్ 14 న ఉదయం 7 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు పోలింగ్ జరగనుందని అదే రోజు మధ్యాహ్నం 2 గంటల నుండి ఓట్లు లెక్కించి ఫలితాలు వెల్లడిస్తామని తెలిపారు. ఈ పరిశీలనలో ఎమ్మార్వోలు, ఎంపీడీవోలు మరియు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# వైజ్ఞానిక ప్రదర్శనలో కండ్లపల్లి తెలంగాణ మోడల్ స్కూల్ విద్యార్థుల ప్రతిభ

జగిత్యాల, రూరల్ ప్రభాతవార్త:







జగిత్యాలలో రెండు రోజులపాటు జరిగిన వైజ్ఞానిక ప్రదర్శనలో జిల్లాలోని వివిధ పాఠశాలల నుంచి 350 విద్యార్థులు పాల్గొన్నారు. అందులో భాగంగా జగిత్యాల రూరల్ కండ్లపల్లి తెలంగాణ మోడల్ స్కూల్ విద్యార్థులు అద్భుత ప్రదర్శన కనపరిచారు. వ్యవసాయము సుస్థిర అభివృద్ధి సీనియర్ విభాగంలో వి.వంశీకృష్ణ రైతుల కోసం రూపొందించిన అగ్రి ఫిల్ అండ్ క్యారీ టూల్ రెండవ స్థానం, ఆరోగ్యము, పరిశుభ్రత జూనియర్ విభాగంలో సిహెచ్ .మహాత్ రూపొందించిన పర్యావరణ సహిత ఔషధ సమయసారని రెండవ స్థానం పొందింది. ఈ విద్యార్థులకు పిజిటి జువాలజీ సి.శివకృష్ణ గైడ్ టీచర్ గా వ్యవహరించారుఈ ప్రదర్శనలో కండ్లపల్లి మోడల్ స్కూల్ నుంచి గ్రీన్ ఎనర్జీ జూనియర్ విభాగంలో యాసర్ అబ్బాసి, సీనియర్ విభాగంలో ఎం.దినేష్ పాల్గొని అద్భుత ప్రదర్శన కనబరిచారు. ఈ విద్యార్థులకు డీఈవో, జగిత్యాల లోని వివిధ మండలాలకు చెందిన ఎంఈఓ లు, జిల్లా సైన్స్ ఆఫీసర్ చేతుల మీదుగా ప్రశంస పత్రాలు అందజేశారు. జిల్లాస్థాయిలో వైజ్ఞానిక ప్రదర్శనలో మంచి ప్రతిభను కనబరిచిన విద్యార్థులను గైడ్ టీచర్ ను పాఠశాల ప్రిన్సిపల్ డి.సరితా దేవి, ఇంచార్జి ప్రిన్సిపాల్ సిహెచ్ .సతీష్, వైస్ ప్రిన్సిపల్ నాగేష్ ఉపాధ్యాయ బృందం అభినందించారు.

# లలితమాత ఆలయంలో మంత్రి వివేక్ జన్మదిన సందర్భంగా ప్రత్యేక పూజలు

జగిత్యాల, రూరల్ ప్రభాతవార్త:



తెలంగాణ రాష్ట్ర కార్మిక, గనుల శాఖ మంత్రి, చెన్నూరు ఎమ్మెల్యే డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి జన్మదినోత్సవం సందర్భంగా ఆదివారం జగిత్యాల జిల్లా కేంద్రంలో మాజీ సర్పంచ్, జగిత్యాల ప్రెస్ క్లబ్ అధ్యక్షులు, సీనియర్ జర్నలిస్ట్, ఎన్నం కిషన్ రెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం జగిత్యాల రూరల్ మండలం పొలాసలోని 108 శ్రీచక్ర సహిత లలితమాత ఆలయంలో మంత్రి వివేక్ పేరిట ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ సందర్భంగా కిషన్ రెడ్డి మాట్లాడుతూ మంత్రి వివేక్ వెంకటస్వామి నిత్యం పేదలకోసం పరితపించే నాయకుడున్నారు. పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులుగా, ఎమ్మెల్యే, మంత్రిగా డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి అభివృద్ధి, అన్ని వర్గాల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్నారని కిషన్ రెడ్డి కొనియాడారు మంత్రి వివేక్ ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని కిషన్ రెడ్డి ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గంగారాం, మహేష్, రమేష్, శంకర్, మల్లయ్య, తిరుపతి, వనిత, స్వప్న, రోజా, భాగ్య, అపర్ణ, మధు, తదితరులు పాల్గొన్నారు.

## జగిత్యాల వార్త

# ప్రజావాణి కార్యక్రమం రద్దు

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



జగిత్యాల కలెక్టరేట్ లో ప్రతీ సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేసినట్లు జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికల షెడ్యూల్ విడుదలైన నేపథ్యంలో సమస్యల పరిష్కారం కోసం ప్రజల నుండి వినతులను స్వీకరించే ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేసినట్లు పేర్కొన్నారు. ప్రజావాణి కార్యక్రమం రద్దయిన విషయాన్ని జిల్లా ప్రజలు గమనించాలని అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల కోడ్ ముగిసేంత వరకు ప్రజావాణి కార్యక్రమము ఉండదని పేర్కొన్నారు. ఎన్నికల కోడ్ ముగిసిన తర్వాత ప్రజావాణి కార్యక్రమాన్ని యధావిధిగా కొనసాగిస్తామని కలెక్టర్ ప్రకటనలో వెల్లడించారు.

# ఎస్టీయూ బలోపేతానికి కృషి

## ఎస్టీయూ రాష్ట్ర నాయకులు

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:







రాష్ట్రోపాధ్యాయ సంఘం (ఎస్టీయూ)లో వివిధ హోదాలలో సేవలం దించిన నాయకులు మచ్చ శంకర్ రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శిగా, సీర్ణాంచ రవీందర్ రాష్ట్ర ఉపాధ్యక్షునిగా, శనిగరపు రవి రాష్ట్ర కార్యదర్శిగా నియమితులయ్యారు. ఈ మేరకు రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు జి.సదానంద గౌడ్, జుట్టు గజేందర్ లు ఉత్తర్వులు జారీ చేశారుజిల్లా అధ్యక్షుడు బైరం హరికిరణ్, జిల్లా ప్రధాన కార్యదర్శి పాలెపు శివరామకృష్ణ నూతనంగా ఎన్నికైన రాష్ట్ర నాయకులకు శుభాకాంక్షలు తెలుపుతూ తమ హర్షాన్ని వ్యక్తం చేశారు. అలాగే, రాష్ట్రోపాధ్యాయ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సదానంద గౌడ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జుట్టు గజేందర్ గార్లకు తమ జిల్లా నాయకులకు రాష్ట్ర కార్యవర్గంలో చోటు కల్పించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. జిల్లా నాయకుల ఎన్నికలతో ఉపాధ్యాయ సంక్షేమం, సంఘ బలోపేతం, సంఘ కార్యకలాపాల విస్తరణలో మరింత వేగం పొందుతుందని జిల్లా నాయకత్వం పేర్కొంది. ఈ సందర్భంగా నూతనంగా నియమితులైన రాష్ట్ర బాధ్యులు మాట్లాడుతూ ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని, జిల్లాలో సంఘ బలోపేతానికి కృషి చేస్తామని తమ నియామకానికి సహకరించిన రాష్ట్ర, జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శుల కు కృతజ్ఞతలు తెలిపారు.

# భీమేశ్వర ఆలయంలో ఘనంగా గీతా జయంతి వేడుకలు

వేములవాడ, ప్రభాతవార్త:



వేములవాడ శ్రీ పార్వతి రాజరాజేశ్వర స్వామి దేవస్థానం అనుబంధ ఆలయమైన శ్రీ భీమేశ్వర స్వామి ఆలయంలో గీతా జయంతి వేడుకలు ఆదివారం ఘనంగా ప్రారంభం అయ్యాయి. నాగిరెడ్డి మండపంలో ఉదయం 7.30గంటల నుంచి శ్రీ స్వామి వారికి ఏకాంతంగా మహాన్యాసక పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం, అర్చనలు, గీతాహోమం నిర్వహించారు. అలాగే శ్రీ స్వామివారి అనుబంధ ఆలయాల్లో అర్చనలు జరిపించారు. గీతా జయంతి సందర్భంగా ఈ నెల 30 నుంచి డిసెంబర్ 2 వరకు మూడు రోజుల పాటు వేడుకలను నిర్వహించనున్నట్లు ఈఓ రమాదేవి తెలిపారు. చివరి రోజు పూర్ణాహుతి, కలశోద్వాసన నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.

# స్టేట్ చెస్ టోర్నమెంట్ 2025 ప్రారంభం

కరీంనగర్ స్పోర్ట్స్,ప్రభాతవార్త:
చెస్ ఎంతో మేధాశక్తిని పెంచుతుందని ప్రతి మనిషి తప్పకుండా నేర్చుకోవాల్సిన గేమ్ అని మాజీ మేయర్ యాదగిరి సునీల్ రావు అన్నారు. ఆదివారం కరీంనగర్ భగత్ నగర్ లో జీనియస్ చెస్ అకాడమీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన 18వ తెలంగాణ రాష్ట్ర స్థాయి ఓపెన్,జూనియర్స్ చెస్ టోర్నమెంట్ 2025ను ప్రారంభించి, గేమ్ లో మొదటి ఎత్తును వేసి టోర్నమెంట్ ప్రారంభించాడు. అనంతరం మాట్లాడుతూ జీనియస్ చెస్ కోచ్ అనూప్ సేవలు గుర్తు చేస్తూ వేద భవన్, బాల కుటీర పిల్లలకు ఎంతమంది విద్యార్థులకు ఉచితంగా చెస్ నేర్పించడం గొప్పతనమన్నారు.. ఈ కార్య క్రమంలో జీనియస్ చెస్ అకాడమీ చైర్మన్ కంకటి కనకయ్య, చైతన్య క్లబ్ నిర్వాహకులు ధోలి ఉపేంద్రనాథ్, బొంతల ప్రవీణ్ కుమార్, వర్దినేని వెంకట్రావు, పందుగ నాగరాజు, బత్తిని మధు,నూనె సాయికృష్ణ, డైరెక్టర్ అనూప్ కుమార్ కోఆర్డినేటర్ సృజన్ కుమార్ అకాడమీ కోచ్ లు అభిరామ్ ,రేవిక్ , అరుణ్ ప్రభు , శ్రీనిజ, స్వాతి, తదితరులు పాల్గొన్నారు.



## డిసిసి జిల్లా డాక్టర్స్ సెల్ చైర్మన్‌గా డాక్టర్ వెంకటేశ్వర్లు నియామకం

కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:



జిల్లా కాంగ్రెస్ కమిటీ డాక్టర్ సెల్ మెడికల్ అండ్ హెల్త్ వింగ్ చైర్మన్ గా కరీంనగర్ జిల్లా కేంద్రానికి చెందిన ప్రముఖ సీనియర్ జనరల్ ఫిజీషియన్ డా.వెంకటేశ్వర్లు ని నియమిస్తూ టిపిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ఉత్తర్వులు జారీ చేసినట్లు ఒక ప్రకటనలో ఆదివారం పేర్కొన్నారు. డాక్టర్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన రాష్ట్ర,జిల్లా నాయకులందరికీ కృతజ్ఞతలు తెలిపారు. ముఖ్యంగా జిల్లాలో వైద్యులు ఎదుర్కొంటున్న సమస్యలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి సానుకూలంగా పరిష్కరించే దిశగా కృషి చేస్తానని పేర్కొన్నారు.మానకొండూరు శాసన సభ్యుడు డా.కవ్వంపల్లి సత్యనారాయణ, కరీంనగర్ జిల్లా డిసిసి అధ్యక్షుడు చొప్పదండి శాసనసభ్యుడు మేడిపల్లి సత్యం, కాంగ్రెస్ నాయకుడు ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డా.వి. నరేందర్ రెడ్డితో పాటు పలువురు వైద్యులు హర్షం వ్యక్తం చేస్తూ శుభాకాంక్షలు తెలియజేసినట్లు వెంకటేశ్వర్లు ఆ ప్రకటనలో వివరించారు...

## ఉచిత మెగా వైద్య శిబిరం ప్రారంభించిన సుడా చైర్మన్

కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:



ఉచిత వైద్య శిబిరాలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని ఆరోగ్య పరీక్షల ద్వారా ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండే అవకాశం ఉంటుందని సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి అన్నారు.ఆదివారం ఖాన్ పురలోని ప్రభుత్వ ఉర్దూ మీడియం పాఠశాలలో సితార హాస్పిటల్ సౌజన్యంతో మహమ్మద్ జాఫర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత మెగా వైద్య శిబిరాన్ని సుడా చైర్మన్ ప్రారంభించి రోగులకు ఉచితంగా మందులు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ ఉచిత మెగా శిబిరంలో 350 మందికి పైగా హాజరై వివిధ రకాల పరీక్షలు చేయించుకొని డాక్టర్ల సూచన మేరకు మందులు తీసుకున్నట్లు తెలిపారు.

## నామినేషన్ కేంద్రాలను పరిశీలించిన తహసిల్దార్, సిఐ

మానకొండూర్: ప్రభాతవార్త:



గ్రామ పంచాయతీ ఎన్నికల్లో భాగంగా మండలంలోని వెల్ది, ముంజంపల్లి, మద్దికుంట, లక్ష్మీపూర్, వేగురుపల్లి, ఊటూర్, మానకొండూర్, ముంజంపల్లి గ్రామాలలోని పంచాయతీ ఎన్నికల నామినేషన్ కేంద్రాలను ఆదివారం మానకొండూరు తహసిల్దార్ విజయ్ కుమార్, మానకొండూరు సిఐ సంజీవ్ పరిశీలించారు. అభ్యర్థులకు నామినేషన్ వేసే కేంద్రాలలో ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా నామినేషన్ పత్రాలు స్వీకరించాలని మానకొండూర్ తహసీల్దార్ విజయ్ కుమార్,సీఐ సంజీవ్ రిటర్నింగ్ అధికారులకు సూచించారు. తాహసిల్దార్ హెల్ప్ డెస్క్ ఇతర ఏర్పాట్లను పరిశీలించారు.నామినేషన్ల స్వీకరణకు ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా..?అని ఎన్నికల విధుల్లో ఉన్న అధికారులు,సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున మండల ప్రజలు సహకరించాలని అధికారులు కోరారు.

## నామినేషన్ క్లస్టర్ల కేంద్రాలను సందర్శించిన రాష్ట్ర ఎన్నికల పరిశీలకులు

తిమ్మాపూర్, ప్రభాత వార్త:
కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలంలోని నుస్తులాపూర్,కొత్తపల్లి నామినేషన్ క్లస్టర్ల కేంద్రాలను రాష్ట్ర ఎన్నికల పరిశీలకుడు చంద్రశేఖర్ రెడ్డి(ఐఏఎస్) సందర్శించారు. ఎంపీడీవో ఎస్. రాజీవ్ మల్హోత్రా, అధికారులు,ప్రభుత్వ సిబ్బంది ఉన్నారు.



## పడిపూజకు హాజరైన రామగుండం ఎమ్మెల్యే

గోదావరిఖని ,ప్రభాతవార్త:
రామగుండం ఎన్టీపీ కృష్ణనగర్‌లో ఏబీసీ శ్రీనివాస్ రెడ్డి నివాసంలో ఆదివారం పడి పూజ శోభాయమానంగా జరిగింది. ఈ కార్యక్రమానికి రామగుండం నియోజకవర్గ శాసనసభ్యుడు ఎం.ఎస్. రాజ్ ఠాకూర్ ముఖ్య అతిథిగా హాజరై కుటుంబ సభ్యులకు ఆశీర్వచనాలు అందించారు.ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మాట్లాడుతూ కుటుంబ సౌఖ్యం, ఆరోగ్యం, ఆయురారోగ్యాలతో సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు. ప్రజల అభ్యున్నతే తమ ధ్యేయమని, ప్రాంత అభివృద్ధికి అన్ని విధాల కృషి చేస్తామని హామీ ఇచ్చారు.కార్యక్రమంలో స్థానిక నాయకులు, భక్తులు, పెద్ద సంఖ్యలో ప్రాంతీయులు పాల్గొన్నారు



# కరీంనగర్ వార్త

## కవిత్వంలో వైవిధ్యం,నవ్యత అవసరం


కరీంనగర్ కల్చరల్,ప్రభాతవార్త:




కవిత్వంలో వస్తు వైవిధ్యంతో పాటు నవ్యత ఉండాలని నూతనమైన ఆలోచనలకు భావనలకు ప్రాధాన్యం ఇవ్వాలని కేంద్ర సాహిత్య అకాడమీ తెలుగు సలహా మండలి సభ్యుడు డా.నాళేశ్వరం శంకరం అన్నారు. భవానీ సాహిత్య వేదిక కరీంనగర్ ఆధ్వర్యంలో వైరాగ్యం ప్రభాకర్ అధ్యక్షతన ఆదివారం నగరంలోని వాగేశ్వరి డిగ్రీ కళాశాలలో జరిగిన పుస్తకావిష్కరణ సభకు ముఖ్య అతిథిగా హాజరై కుమారి గౌత్రి శ్యామల రచించిన అక్షరమా నీకు వందనం కవితా సంపుటి మరియు అనుభవం నేర్పిన పాఠం రెండు పుస్తకాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎవరూ స్పృశించని అంశాలను తీసుకొని కవిత్వం రాయాలన్నారు. పరిచయమున్న అంశాలపై రాసినా అందులో నవ్యత్వం,కొత్తదనం కనిపించాలన్నారు. వయసులో చిన్నదైనా షెడ్యూల్ క్యాస్ట్ పక్షాన, స్త్రీల పక్షాన నిలబడి పర్యావరణం, ప్రకృతి, సామాజికాంశాలపై మంచి కవిత్వాన్ని అందించిన శ్యామలను అభినందించారు. విశిష్ట అతిథి ఎస్ ఆర్ ఆర్ ప్రభుత్వ డిగ్రీ పిజీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కలువకుంట రామకృష్ణ మాట్లాడుతూ శ్యామల కవిత్వంలో ప్రకృతి పర్యావరణాలతో పాటు తాత్విక చింతన, మానవతా విలువలు ఉన్నాయన్నారు. అనుభవం నేర్పిన పాఠంలో చాలా మంచి విషయాలను మల్లెలాంటి పరిమళ పుష్పాలతో గుదిగుచ్చిన పూలదండలా కూర్చి అందించిందని, తాను దర్శించిన విషయాన్ని సృజనతో ప్రకటించడం తద్వారా ఎదుటివారిలో ఆలోచన కలిగించేలా కవిత్వాన్ని అందించడం ,లోకానికి హితం చేకూర్చేది అన్న విశ్వాసాన్ని కలిగి ఉండడం ప్రతి కవిలో ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో అన్నాడి గజేందర్ రెడ్డి, డా.తన్నీరు సురేష్, తదితరులు పాల్గొన్నారు.

## యువత రక్తదానం చెయ్యాలి

కరీంనగర్ హెల్త్,ప్రభాతవార్త:



అత్యవసర పరిస్థితుల్లో రక్తం దొరకక చాలా మంది ప్రాణాలు కోల్పోవడం జరుగుతుందని, యువత రక్తదానం చేసే విషయంలో ముందుండాలని రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ పి కేశవ రెడ్డి పిలుపునిచ్చారు. ఆదివారం కరీంనగర్ లో తలకు తీవ్ర గాయాలతో ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చేరిన వ్యక్తికి రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా సెక్రెటరీ ఊట్కూరి రాధాకృష్ణారెడ్డి రక్తదానం చేశారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎప్పుడు అవసరం ఉన్న బ్లడ్ ఇవ్వడానికి తాము ముందుంటామని తెలిపారు.బ్లడ్ ఇవ్వడానికి యువత ముందుకు రావాలని,బ్లడ్ బ్యాంకులలో బ్లడ్ ఇవ్వడం, ప్రాణాలను కాపాడడం వంటి విషయాలలో యువత ముందు ఉండాలని కోరారు. 68వ సారి రక్తదానం చేసిన రాధాకృష్ణారెడ్డిని ఈ సందర్భంగా పలువురు అభినందించారు.

# ఇసుక దొంగలు బిఆర్ఎస్ నేతలు

-- నేరెళ్ళ దళితుల ఘటన మరిచారా...??

-- రాష్ట్ర పిసిసి మెంబర్ పత్తి కృష్ణారెడ్డి

**జమ్మికుంటహుజురాబాద్, ప్రభాత వార్త:**

తెలంగాణ రాష్ట్రం ఆవిర్భావించగా... పదేండ్ల బిఆర్ఎస్ పాలనలో రాష్ట్ర వ్యాప్తంగా అక్రమ ఇసుక రవాణా చేసి రాష్ట్ర ప్రజల గుండెల్లో ఇసుక దొంగలు అన్నముద్ర వేసుకున్నది బిఆర్ఎస్ పార్టీ నేతలు కాదా... సిరిసిల్ల నియోజకవర్గంలోని నేరెళ్ళల్లో ఇసుక ట్రాక్టర్లకు అడ్డు వచ్చిన ట్రాక్టర్లను అడ్డు తొలగించుకున్న చరిత్ర బిఆర్ఎస్ నేతలది కాదా....?? అంటూ రాష్ట్ర పిసిసి మెంబర్ పత్తి కృష్ణారెడ్డి బిఆర్ఎస్ నేతల పై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆదివారం కరీంనగర్ జిల్లా జమ్మికుంట పట్టణంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో కలిసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పత్తి కృష్ణారెడ్డి మాట్లాడుతూ.... గత 10 రోజుల క్రితం విలాసాగర్, శంభునిపల్లి, తనుగుల గ్రామాల సమీపంలోని చెక్ డ్యాం కుంగి, కూలిపోయిన సంఘటన పై బిఆర్ఎస్ పార్టీ నేతలు రాజకీయ లబ్ధికోసం గోరంతను కొండంతను చేస్తూ అసత్యపు గ్లోబల్ ఆరోపణలు చేయడం సిగ్గుచేటని పత్తి కృష్ణారెడ్డి తీవ్రంగా దుయ్యబట్టారు. పదేండ్ల పాటు అక్రమ ఇసుక రవాణా చేసి కాంట్రాక్టర్ దగ్గర కోట్ల రూపాయలు గడించి ఇసుక దొంగతనం చేసిన వారే దొంగ.... దొంగ... అంటూ అరవడం నీతిమాలిన చర్య అని అన్నారు. హుజురాబాద్ స్థానిక శాసన సభ్యుడు, మాజీ మంత్రి గంగుల కమలాకర్, మరికొంత మంది బిఆర్ఎస్ నేతలు చెక్ డ్యాం పై సమగ్ర



న్యాయ విచారణ జరిపించాలని వినతి పత్రం సమర్పించడం దొంగతనానికి వెళ్ళిన వారే దొంగ... దొంగ... అని అరిచినట్లు ఉందని బిఆర్ఎస్ నేతలపై పత్తి కృష్ణారెడ్డి తీవ్రంగా ధ్వజమెత్తారు. జమ్మికుంట మండలం వావిలాల, తనుగుల ప్రాంతాల నుండి నిత్యం లారీలలో, ట్రాక్టర్లలో ఇసుక సరఫరా చేసి ఆర్ అండ్ బి రోడ్లు ధ్వంసం అయిపోయినదానికి కారకులు ఎవరిని పత్తి కృష్ణారెడ్డి సూటిగా ప్రశ్నించారు. చెక్ డ్యాం కూలిపోయిన ప్రదేశాన్ని రాష్ట్ర మాజీ మంత్రి హరీష్ రావు, గంగుల కమలాకర్ తో పాటు పలువురు బిఆర్ఎస్ నేతలు పరిశీలించడాన్ని స్వాగతిస్తున్నామని, ఎవరి హయంలో నిర్మాణం అయ్యింది... నాణ్యత ప్రమాణాలు లేకుండా అప్పుడు చెక్ డ్యాంలు ఎవరు నిర్మించారని...?? కృష్ణారెడ్డి ప్రశ్నించారు. ఈ ప్రాంత రైతాంగాన్ని, ప్రజలను దృష్టిలో పెట్టుకోని రేపు రానున్న రబీ సీజన్ లో పంటకు నీటి ఎద్దడి ఏర్పడకుండా తక్షణ మరమ్మత్తుల కోసం రాష్ట్ర ప్రభుత్వానికి నివేదిక అందించడం జరిగిందని, రెండు... మూడు రోజుల్లో కూలిపోయిన చెక్ డ్యాంల పై నివేదిక రానున్నందని కృష్ణారెడ్డి వెల్లడించారు. నిజంగానే డ్యాం కూల్చివేస్తే ఏ స్థాయిలో ఉన్న వ్యక్తులను అయిన కాంగ్రెస్ ప్రభుత్వం వదిలిపెట్టదని, బాధితులు అయిన వారిపై ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని కృష్ణారెడ్డి స్పష్టం చేశారు. ఇప్పటికైనా బిఆర్ఎస్ పార్టీ నేతలు చెక్ డ్యాం కూలిపోయిన సంఘటనలపై అసత్యపు ఆరోపణలు మానుకోవాలని కృష్ణారెడ్డి హితవు పలికారు. హుజురాబాద్ నియోజక వర్గంలో రేపు జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గ్రామ గ్రామాన జెండా ఎగురవేస్తుందని పత్తి కృష్ణారెడ్డి స్పష్టం చేశారు. ఈ విలేకరుల సమావేశంలో జమ్మికుంట పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు సుంకరి రమేష్, పట్టణ మహిళా అధ్యక్షురాలు పూదరి రేణుక - శివ కుమార్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు తోట స్వప్న, వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ ఎర్రం సతీష్ రెడ్డి, రామారావు, రాజేశ్వర్ రావు, దీక్షిత్ తో పాటు పలువురు సీనియర్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రిజర్వేషన్ల పై కుట్రలను నిరసిస్తూ హుజురాబాద్‌లో జేఏసి నిరసన

-- రాష్ట్రంలో రెడ్ల రాజ్యం

-- బిసి జేఏసి, ప్రజాస్వామిక బిసిల ఉద్యమ వేదిక

**జమ్మికుంటహుజురాబాద్, ప్రభాత వార్త:**




రాష్ట్రంలో బిసిల రిజర్వేషన్ల పై జరుగు తున్న కుట్రలను నిరసిస్తూ ఆదివారం హుజురాబాద్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద బిసి జేఏసి ఆధ్వర్యంలో నాయ కులు నిరసన ప్రదర్శన నిర్వ హించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వాతంత్రం వచ్చిన కాలం నుండి బిసిలను అన్ని రాజకీయ పార్టీలు ఎన్నికల కోసమే వాడుకున్నాయని అన్నారు. బిసిలను ఉపయోగించుకొని అగ్రవర్ణాలు తమ రాజకీయ ఆధిపత్యాన్ని నిలబెట్టుకున్నాయని అన్నారు. బిసిలు తాము మోసపోయామని గుర్తించారని, అందుకే ఐక్యంగా 42 శాతం రిజర్వేషన్ల పై ముందుకు వచ్చారని అన్నారు. అందుకే బిసిలు ఐక్యంగా స్థానిక సంస్థల ఎన్నికల్లో జనరల్ స్థానాల్లో కూడా బిసిలను నిలబెట్టి గెలిపించుకోవడానికి సిద్ధమయ్యారని అన్నారు. రాష్ట్ర ఎన్నికల సంఘం బిసిల లెక్కలను ప్రకటించిన గెజిట్ సక్రమంగా లేదని, చాలా ప్రాంతాల్లో అతి తక్కువ శాతం లో బిసిలకు సీట్లు వచ్చాయని అన్నారు. రాష్ట్రంలో రెడ్ల రాజ్యం నడుస్తుందని బిసి జేఏసి ఆరోపించారు. ప్రభుత్వం విడుదల చేసిన జీవో 46 ను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. డిసెంబర్ 8 జంతర్ మంతర్ వద్ద మహా ధర్నా 9వ తారీకున పార్లమెంటు ముట్టడి చేపట్టనున్నట్లు వారు తెలిపారు. బిసి జాతీయ నాయకులు జాజూల శ్రీనివాస్ నిర్వహిస్తున్న ధర్మ యుద్ధ భేరికి మద్దతు ప్రకటిస్తున్నట్లు తెలిపారు.



ఈ కార్యక్రమంలో బిసి జేఏసి గౌరవ అధ్యక్షులు చందుపట్ల జనార్ధన్, పట్టణ అధ్యక్షులు సంధ్యల వెంకన్న, ప్రధాన కార్యదర్శి చిలుకమారి శ్రీనివాస్, ఇప్పలపల్లి చంద్రశేఖర్, వొడ్నాల ప్రభాకర్, తాళ్లపల్లి రమేష్, అఖిలపక్షాల నాయకులు తాళ్లపెల్లి శ్రీనివాస్ గౌడ్, భీమగోని సురేష్ గౌడ్, చీకట్ల సమ్మయ్య గౌడ్, తాళ్లపెల్లి అమరేందర్ గౌడ్, పంజాల రామ్ శంకర్ గౌడ్, గోస్కుల నాగమణి, మధుకర్, పంజాల వెంకటేశ్వర్లు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

**ప్రజాస్వామిక బిసిల ఉద్యమ వేదిక ఆధ్వర్యంలో**

అగ్రవర్ణాల దోపిడీకి గురవుతున్న బిసిలను ఐక్యం చేసి వారి వాటాను సాధించుకునే విధంగా ఐక్య పోరాటం చేస్తామని ప్రజాస్వామిక బిసిల ఉద్యమ వేదిక అడహాక్ కమిటి కన్వీనర్ సాదుల రవీందర్ బాబు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిసిలను అగ్రవర్ణాలు రాజకీయ అవసరాల కోసం వాడుకొని వదిలేసారని, బిసిలు చైతన్యవంతులు కాకుండా చూశారని అన్నారు. ప్రస్తుత స్థానిక సంస్థల ఎన్నికల్లో కేవలం బిసిలకు 17 శాతం మాత్రమే సీట్లు ఇవ్వడం ద్వారా బిసిలు మోసపోయారని అన్నారు. అగ్రవర్ణాలు, ప్రభుత్వ వర్గాలు, రాజకీయ పార్టీలు చేస్తున్న మోసాలను గ్రహిస్తున్న బిసిలు తమ వాటా సాధన కోసం ముందుకు వచ్చాయని, అందుకే ఐక్యంగా వాటా సాధన కోసం పోరాటం చేస్తున్నామని అన్నారు. అందరిని కలుపుకొని బిసిల వాటా సాధన చేస్తామని ఆయన అన్నారు. దీనికోసం హుజురాబాద్ లో మరొక సమావేశం ఏర్పాటు చేయనున్నట్లు ఆయన తెలిపారు. ఈ సమావేశంలో బిసి నాయకులు భీమోజు సదానందం, కొలిపాక సారయ్య, ప్రజా సంఘాల నాయకులు వేల్పుల రత్నం, డాక్టర్ శేఖర్, గోస్కుల ముత్యం రాజు, వేల్పుల ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# హుజూరాబాద్ వార్త



## ఘనంగా మహా దివ్య పడిపూజ, భిక్ష

హుజూరాబాద్ టౌన్, ప్రభాత వార్త:





హుజురాబాద్ పట్టణంలోని పరకాల క్రాస్ సమీపం వరంగల్ రోడ్డులో గల వాసవి ఇండస్ట్రీస్ ప్రాంగణంలో ఆదివారం మహా దివ్య పడిపూజ, స్వాములకు భిక్ష కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ప్రముఖ రైస్ మిల్లు వ్యాపారులు కాళ్ళ బసవయ్య కుమారుడు కాళ్ళ సంతోష్, అనిమ దంపతులు స్వంత ఖర్చుతో ఈ కార్యక్రమాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. కల్లూరు వెంకట్రావు, కన్నన్ దురై రాజ్ గురు స్వాముల ఆధ్వర్యంలో పేద పండితుల మంత్రోచ్ఛారణల మధ్య సాగిన ఈ పూజ వేడుకల్లో పట్టణం, గ్రామీణ ప్రాంతాల నుంచి అయ్యప్ప మాల ధరించిన సుమారు 500 మంది స్వాములు, 200 మంది నానుస్వాములు పాల్గొన్నారు. ఉదయం నుండి మధ్యాహ్నం వరకు పెద్ద ఎత్తున పూజా కార్యక్రమాలు నిర్వహించగా ఆవరణమంతా అయ్యప్ప స్వామి శరణు ఘోషతో మారు మ్రోగింది. పట్టణానికి చెందిన పలువురు ప్రముఖులు, రైస్ మిల్ వ్యాపారులు, ఆడితి వ్యాపారులు, కిరాణా వర్తక సంఘం నాయకులు, వ్యాపారులు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని భక్తిశ్రద్ధలతో స్వామివారిని ఆరాధించారు. హుజురాబాద్ శివరామకృష్ణ, రామానంద భజన మండలిల ఆధ్వర్యంలో భజన, కీర్తనలు నిర్వహించగా ఆ ప్రాంతమంతా భక్తి వాతావరణం నెలకొంది. సంతోష్ కుమార్ పడి అందించగా ఒక్కసారిగా స్వాములు లేచి స్వామియే శరణమయ్యప్ప అంటూ కొలిచారు. అనంతరం భిక్ష, తీర్థప్రసాదాలు అందజేసి పాదాభివందనం చేసుకున్నారు. ఈ కార్యక్రమం ఈ ఏడాది హుజురాబాద్ పట్టణంలోనే మొట్టమొదటిసారిగా పెద్ద పడిపూజ నిర్వహించినట్లుగా చర్చించుకుంటున్నారు.

## నామినేషన్ లో అన్ని పత్రాలు ఉంటేనే.. ముందడుగు

**చిట్యాల రూరల్, నవంబర్ 30, ప్రభాతవార్త :**

పంచాయతీ ఎన్నికల్లో మొదటి విడత ప్రక్రియలో ఒక కీలక ఘట్టం ముగిసింది. అభ్యర్థులు తమ నామపత్రాలను దాఖలు చేశారు. రిటర్నింగ్ అధికారి ఆధ్వర్యంలో వాటిని క్షుణ్ణంగా పరిశీలించనున్నారు. నిర్దేశించిన ధ్రువపత్రాలన్నీ సమర్పించారా.. లేదా అనే అంశాలను ఒక్కొక్కటిగా పరిశీలిస్తారు.

**అభ్యంతరాలు ఉంటే..**

నామినేషన్‌పై ఎవరైనా అభ్యంతరాలు తెలుపితే.. వాటికి అనుగుణంగా ఆధారాలు సమర్పించాలి. సమర్పించిన ఆధారాలను, నిబంధనలను పరిశీలించిన తర్వాతే రిటర్నింగ్ అధికారి నిర్ణయం తీసుకుంటారు. అన్ని పత్రాలు సరిగా ఉంటే నామినేషన్‌ను ఆమోదిస్తారు. ఏదైనా లోటు, తప్పు ఉంటే తిరస్కరిస్తారు.

# 14 ఏళ్లుగా సింగరేణి, హాస్పిటల్స్‌లో జల శుద్ధి సేవలు

పరిశ్రమలు, వైద్య సేవలకు కీలకమైన నీటి నిర్వహణలో
నిష్ణాతులు మేనేజింగ్ డైరెక్టర్, ప్రసన్ కుమార్ కుంభం

గోదావరిఖని ,ప్రభాతవార్త:



రాష్ట్రంలో నీటి నిర్వహణ రంగంలో కీలక పాత్ర పోషిస్తున్న ఎక్సలెన్సీ వాటర్ మేనేజ్‌మెంట్ సొల్యూషన్స్ సంస్థ, తమ సేవల్లో 14 ఏళ్ల అనుభవాన్ని చేరుకుంది. ముఖ్యంగా, సింగరేణి వంటి అతిపెద్ద ప్రభుత్వ రంగ సంస్థల్లో అనేక ప్రముఖ ఆసుపత్రులలో సుదీర్ఘకాలంగా సమర్థవంతమైన జల శుద్ధి (వాటర్ ట్రీట్‌మెంట్) సేవలను అందిస్తూ సంస్థ తన నిబద్ధతను చాటుకుంది.ఈ సందర్భంగా ఎక్సలెన్సీ మేనేజింగ్ డైరెక్టర్ కుంభం ప్రసన్ కుమార్ మాట్లాడుతూ, పారిశ్రామిక, వైద్య రంగాలలో కీలక సేవలు అందిస్తున్న మా ఎక్సలెన్సీ కంపెనీ, నేతృత్వంలో పారిశ్రామిక, వైద్య రంగాల అవసరాలకు అనుగుణంగా అధునాతన వాటర్ ట్రీట్‌మెంట్



ప్లాంట్‌లను నెలకొల్పి, వాటి నిర్వహణను చేపడుతోంది.సింగరేణి వంటి సంస్థల్లో బొగ్గు ఉత్పత్తి, ఇతర కార్యకలాపాలకు అవసరమైన నీటి శుద్ధిని అందిస్తోందన్నారు. సంస్థ అందిస్తున్న ముఖ్యమైన సేవల్లో, ఆసుపత్రులలోని రోగుల అవసరాలకు, డయాలసిస్ వంటి కీలక చికిత్సలకు, ల్యాబ్‌లకు అత్యంత నాణ్యమైన, స్వచ్ఛమైన నీటిని అందించడంలోఎక్సలెన్సీ కీలక పాత్ర పోషిస్తోంది. దానితో పాటు, పర్యావరణ నిబంధనలకు అనుగుణంగా మురుగునీరు, వ్యర్థ జలాలను శుద్ధి చేసి తిరిగి వినియోగించేందుకు ఉపయోగపడుతుంది. ఐఎస్ఓ ధృవీకరణ, నాణ్యత ఎక్సలెన్సీ సంస్థ 9001:2008 సర్టిఫైడ్ కంపెనీగా గుర్తింపు పొందింది. ఇది మా సేవల నాణ్యతకు నిర్వహణ ప్రమాణాలకు నిదర్శనం. కంపెనీ కేవలం ప్లాంట్లను ఏర్పాటు చేయడమే కాక, వాటి నిర్వహణ ఏఎంసి (వార్షిక నిర్వహణ కాంట్రాక్టులు) సేవలను కూడా అందిస్తూ, తమ ఖాతాదారులకు నిరంతరాయంగా మద్దతు ఇస్తోంది అని అన్నారు.

**భవిష్యత్తు లక్ష్యాలు...**

14 ఏళ్ల సుదీర్ఘ అనుభవం, నిపుణులైన సిబ్బందితో, ఎక్సలెన్సీ వాటర్ మేనేజ్‌మెంట్ సొల్యూషన్స్ భవిష్యత్తులో మరిన్ని ప్రాంతాలకు, మరిన్ని రంగాలకు తమ సేవలను విస్తరించాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఈ కంపెనీ యొక్క దీర్ఘకాలిక సేవలు, నిబద్ధత, రాష్ట్రంలో ఆరోగ్యకరమైన, శుభ్రమైన నీటి పంపిణీకి, పర్యావరణ పరిరక్షణకు ఎంతగానో దోహదపడుతుందని చెప్పారు.

## పదవి విరమణ - ఘన సన్మానం

గోదావరిఖని ,ప్రభాతవార్త:

ఆర్టీసీ డిపోలో గత 29 సంవత్సరాలుగా కండక్టర్‌గా కర్తవ్య పరాయణంతో విధులు నిర్వర్తించిన కాంద్రేగుల మణికుమారి ఆదివారం పదవి విరమణ చేశారు. ఈ సందర్భంగా డిపో ప్రాంగణంలో జరిగిన సన్మాన కార్యక్రమంలో సీపీఐ నాయకులు మణికుమారి-చిన్న సత్యనారాయణ దంపతులకు పూలగుచ్ఛం అందించి, శాలువా కప్పి ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర సమితి సభ్యుడు గౌతం గోవర్ధన్, నగర కార్యదర్శి కనకరాజు, ఏఐటీయూసీ కేంద్ర కార్యదర్శి కందుకూరి రాజారత్నం, మహిళా సమాఖ్య నాయకురాలు మడికొండ ఓదెమ్మ, సీపీఐ జిల్లా కౌన్సిల్ సభ్యుడు తొడుపునూరి రమేశ్, ఏఐవైఎఫ్



పట్టణ కార్యదర్శి ఆసాల నవీన్ పాల్గొన్నారు.పదవి విరమణ చేసిన మణికుమారి కి నాయకులు శుభాకాంక్షలు తెలియజేస్తూ, వారి శేష జీవితాన్ని ఆరోగ్యంగా, ఆనందంగా, ప్రశాంతంగా గడపాలని ఆకాంక్షించారు.

## ఈ నెల 11న గ్రాండ్ క్రిస్మస్ వేడుకలు

గోదావరిఖని ,ప్రభాతవార్త:



గోదావరిఖని జవహర్లాల్ నెహ్రూ (సింగరేణి) స్టేడియం క్రిస్మస్ శోభతో ముస్తాబుకానుంది. ఇంటర్ డినామినేషన్ పాస్టర్ ఫెలోషిప్ ఆధ్వర్యంలో ఈ నెల డిసెంబర్ 11వ తేదీ గురువారం సాయంత్రం 5:30 గంటలకు నిర్వహించబడుతున్న క్రిస్మస్ సెలబ్రేషన్ కార్యక్రమం ఘనంగా జరగనుంది.ఈ మహా సభలో పాస్టర్ రాజా హెబేల్ ప్రధాన ప్రసంగికులుగా క్రిస్మస్ సందేశాన్ని అందిం చనున్నారు. ముఖ్య అతిథిగారామగుండం నియోజకవర్గ శాసనసభ్యులు మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ సభకు విచ్చేసి పాల్గొననున్నారు. సభకు ఇప్పటికే పెద్ద సంఖ్యలో విశ్వాసులు, యువత, కుటుంబాలు హాజరు కావడానికి సిద్ధమవుతున్నారని నిర్వాహకులు తెలిపారు..ఈ కార్యక్రమం ద్వారా ప్రేమ, శాంతి, సహోదర భావం సందేశం ప్రతి ఇంటికీ చేరాలని పాస్టర్ యం. మహిపాల్ రెడ్డి (ఛైర్మన్ 8886500700), పాస్టర్ పి.డిలైట్ (కన్వీనర్ - 9440619475), పాస్టర్ కె. సొలోమోన్ రాజు (ఫైనాన్షియల్ కన్వీనర్ - 8522925551) తెలిపారు. బ్రదర్ ఆర్. జిమ్మి బాబు, బ్రదర్ దయానంద్ గాంధి , బ్రదర్ విలాసాగరపు శ్రీనివాస్ లు కోఆర్డినేటర్లుగా వ్యవహరిం చరనున్నారు.ప్రతి ఒక్కరూ సమయానికి హాజరై ఈ ఆధ్యాత్మిక ఉత్సవంలో పాల్గొనాలని నిర్వాహకులు కోరారు.

# భీమేశ్వర స్వామి ఆలయంలో పెరిగిన భక్తుల రద్దీ

- ఏర్పాట్లను పర్యవేక్షించిన ఈఓ రమాదేవి

వేములవాడ, ప్రభాతవార్త:

వేములవాడ శ్రీ పార్వతి రాజరాజేశ్వర స్వామి దేవస్థానం అనుబంధ ఆలయం శ్రీ భీమేశ్వర స్వామి ఆలయంలో భక్తుల రద్దీ నెలకొంది. ఆదివారం సెలవు దినం కావడంతో స్వామివారిని దర్శించుకునేందుకు భారీ సంఖ్యలో భక్తులు తరలి వచ్చారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ కార్యనిర్వహణాధికారి రమాదేవి ఏర్పాట్లను పర్యవేక్షించారు. ఉచిత దర్శనం, కోడె క్యూలైన్లు, క్యూలైన్లలో భక్తులకు ఎండ తగలకుండా ఏర్పాటు చేసిన టెంట్లు, అన్న పూజ టిక్కెట్లు, 300 టికెట్ దర్శనం, అనంతరం వసతులను పరిశీలించారు.



ఈఓ వెంట ఈఈ రాజేష్, డిఈ మైపాల్ రెడ్డి, ఏఈఓలు బ్రమ్మాన్నగారి శ్రీనివాస్, శ్రావణ్ కుమార్, అశోక్ కుమార్, పర్యవేక్షకులు శ్రీనివాస్ శర్మ, రాజేందర్, సీనియర్ అసిస్టెంట్ భాస్కర్, ఎస్పిఎఫ్ సిబ్బంది, ఆలయ ఉద్యోగులు ఉన్నారు.

## దివ్యాంగుల దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించాలి

కొనరావుపేట ప్రభాతవార్త:

డిసెంబర్ 3 బుధవారం నిర్వహించనున్న దివ్యాంగుల దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించాలని కోనరావుపేట మండల వికలాంగుల సంక్షేమ సంఘం బాధ్యులు ఎల్లె రవీందర్రెడ్డి. పల్లం లింగయ్య.. సిర్రం నర్సయ్య కోరారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ దివ్యాంగుల దినోత్సవాన్ని అన్ని మండలాల్లో అధికారికంగా ప్రభుత్వమే నిర్వహించాలన్నారు.. దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా కోనరావుపేట మండలకేంద్రంలో ఉదయం 11 గంటలకు ర్యాలీ.. సమావేశం తదితర కార్యక్రమాలు ఉంటాయని. ఈ కార్యక్రమాలకు అన్ని గ్రామాల దివ్యాంగులు హాజరుకావాలని కోరారు. వారి వెంట మాందాల సుధాకర్ తదితరులు ఉన్నారు..

# పెద్దపల్లి వార్త

## ఫిర్యాదు దారులు పోలీసుస్టేషన్‌కు నేరుగా రావాలి

### ఎస్సై చంద్రకుమార్

సుల్తానాబాద్



పోలీస్ స్టేషను వచ్చే ఫిర్యాదు దారులు నేరుగా రావాలని దళారులను నమ్మవద్దని ప్రజల ఆర్జీలను పరిష్కరించేందుకు పోలీసులు నిరంతరం పనిచేస్తారని ఎస్సై చంద్రకుమార్ అన్నారు. ఆదివారం నూతనంగా సుల్తానాబాద్ పోలీస్ స్టేషన్ ఎస్ హెచ్ ఓ గా బాధ్యతలు స్వీకరించిన అనంతరం మీడియాతో మాట్లాడుతూ జరగనున్న సర్పంచ్ ఎన్నికలలో ప్రజలు పోలీసులకు సహకరించాలని శాంతియుత వాతావరణంలో ఎన్నికలు జరిగేందుకు అందరూ సహకరించాలని సూచించారు. ప్రజలకు ఎలాంటి సమస్యలు ఉన్నా మధ్య వర్తిత్వాలు లేకుండా నేరుగా పోలీస్ స్టేషన్ కు రావాలని, చట్ట పరిధిలోనే పరిష్కరించుకోవాలని అన్నారు. యువత చెడు అలవాట్లకు దూరంగా ఉంటూ లక్ష్యంతో చదివి ఉన్నత శిఖరాలను చేరుకొని తల్లితండ్రులకు మంచి పేరు తీసుకురావాలన్నారు. అసాంఘిక కార్యకలాపాలపై నిరంతరం పోలీసుల నిఘా ఉంటుందని గ్రామాల్లో ఏదైనా సంఘటన జరిగితే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని ఎస్సై చంద్రకుమార్ పేర్కొన్నారు.

## ఘనంగా వివేక్ వెంకటస్వామి జన్మదిన వేడుకలు

గోదావరి ఖని, ప్రభాత వార్త:



స్థానిక చౌరస్తాలో ఆదివారం కార్మిక ఉపాధి కల్పన భూగర్భ గనుల శాఖ మాత్యులు డాక్టర్ వివేక్ వెంకటస్వామి జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి.కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు దుబాసి మల్లేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వేడుకలకు నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరై సందడి చేశారు.జన్మదిన సందర్భంగా ప్రత్యేకంగా అందించిన కేక్‌ను కట్ చేసి, అనంతరం స్వీట్లు పంపిణీ చేశారు. ప్రజల మధ్య సేవాభావంతో పనిచేసే నేతగా వివేక్ వెంకటస్వామి గారి సేవలను ఈ సందర్భంగా పలువురు నాయకులు స్మరించారు.తరువాత జరిగిన సమావేశంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, ఐఎన్‌టీయూసీ నాయకులు బాబర్ సలీం పాషా, గుమ్మడి కుమారస్వామి, పి. మల్లికార్జున్ అతిథులుగా పాల్గొని నేతకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.అలాగే ఈ కార్యక్రమంలో రాచకొండ కోటేశ్వర్లు, నర్సింగ్ దొర, కలువల సంజీవ్, బాబు, దీపక్, ఎరుకల కిషోర్, కామ విజయ్, జావీద్, శ్యామ్, టీ. మధు, తాని శ్రావణ్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి కార్యక్రమం రద్దు

### జిల్లా కలెక్టర్ శ్రీ హర్ష

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:



కలెక్టరేట్లో సోమవారం నాడు (01.12.2925) నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజలు వినతులు ఇవ్వడానికి కలెక్టరేట్‌కు రావద్దని విజ్ఞప్తి చేశారు. పంచాయతీ ఎన్నికలు మాడల్ కోడ్ అమలులో ఉన్నందున అధికారులంతా క్షేత్రస్థాయిలో ఎన్నికల విధులలో ఉన్నందున ప్రజావాణి రద్దు చేస్తున్నట్లు కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# తృతీయ వార్షికోత్సవానికి సిద్ధమవుతున్న జ్ఞాన సరస్వతి ఆలయం

**డిసెంబర్ 3న నగర సంకీర్తన**
**డిసెంబర్ 4న అమ్మవారి కళ్యాణ మహోత్సవ వేడుకలు**
**ఘనంగా ఏర్పాట్లు చేస్తున్న ఆలయ అర్చకులు, ఆలయ కమిటీ**






**చొప్పదండి ప్రభాతవార్త,** చొప్పదండి పట్టణంలోని జ్ఞాన సరస్వతి ఆలయం తృతీయ వార్షికోత్సవానికి సిద్ధమవుతోంది కోరిన కోరికలను తీరుస్తూ కొంగు బంగారంగా నిలుస్తున్న జ్ఞాన సరస్వతి అమ్మవారు తృతీయ వార్షికోత్సవం లోకి అడుగు ఈడుతున్న సందర్భంగా ఆలయ అర్చకులు ఆలయ కమిటీ సభ్యులు ఘనంగా ఏర్పాట్లను చేస్తున్నారు డిసెంబర్ 3న ఉదయం 9 గంటలకు నగర సంకీర్తన పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించిన అనంతరం ఆలయంలో అన్న ప్రసాద వితరణ ఏర్పాట్లను చేస్తున్నారు డిసెంబర్ 4న ఉదయం 11. 18 నిమిషాలకు అమ్మవారి కళ్యాణ మహోత్సవ వేడుకలను నిర్వహించేందుకు ఏర్పాట్లను చేశారు బ్రహ్మ స్వరూపలు పంచాంగ కర్త శ్రీ జగన్నాథం విష్ణువర్ధనాచార్యుల వేదమంత్రోచ్చా రణతో అమ్మవారి కళ్యాణ మహోత్సవ వేడుకలను నిర్వహించేందుకు అన్ని రకాల ఏర్పాట్లను పూర్తి చేశారు ఈ ఆలయంలో జ్ఞాన సరస్వతి అమ్మవారితోపాటు లక్ష్మి అమ్మవారు లలితాదేవి ఆలయ ప్రాంగణంలో విఘ్నేశ్వరుడు పంచముఖ ఆంజనేయుడు మానసా దేవి సుబ్రహ్మణ్యస్వామి లు కొలువై ఉన్నారు ఇక్కడ భక్తులకు కొంగుబంగారంగా నడుస్తూ ఉండడంతో మన జిల్లాతో పాటు పక్క జిల్లాల నుండి కూడా భక్తులు అధిక సంఖ్యలో వచ్చి అమ్మవారి కృపకు పాత్రులు అవుతున్నారు ఈ ఆలయంలో నిత్యం పూజలను నిర్వహిస్తూ ప్రధానార్చకులు పూజా కార్యక్రమాలను నిర్వహిస్తూ భక్తులకు ఆశీర్వచనాలను అందజేస్తున్నారు సందర్భంగా జ్ఞాన సరస్వతి సేవాదళ్ సభ్యులు వారి సేవలను అందించనున్నారు పలు పాఠశాలల నుండి విద్యార్థులు హాజరై సంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించేందుకు సిద్ధమైనారు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు కాగలరని అర్చకులు ఆలయ కమిటీ సభ్యులు భక్తులందరినీ ఆహ్వానిస్తున్నారు ఈ ఆలయాన్ని సందర్శించి కోరికలు కోరుకున్న చాలామంది భక్తులకు శుభ పరిణామాలు జరిగాయని ఆలయ ప్రధాన అర్చకులు సింహాచలం జగన్మోహన్ స్వామి శ్రీ భాష్యం నవీన్ కుమార్లు తెలిపారు కళ్యాణ మహోత్సవ వేడుకలను జయప్రదం చేయాలని వారు కోరారు

# చొప్పదండి వార్త

# కొండగట్టు బాధితులకు ఆర్థిక సహాయం అందజేత

**మల్యాల, ప్రభాత వార్త**



కొండగట్టు దిగివ ప్రాంతంలో జరిగిన అగ్ని ప్రమాదం లో దుకాణాలు కాలిపోయి నష్టపోయిన బాధితులకు ఆదివారం రాత్రి జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఒక్కో కుటుంబానికి తక్షణ సహాయం కింద 5000 రూపాయలను 10 కిలోల బియ్యం అందజేసినట్లు మల్యాల తహసిల్దారు వసంత తెలిపారు, అగ్ని ప్రమాద సంఘటనలో 25 దుకాణాలు పూర్తిగా దగ్ధం కాగా మరో ఐదు దుకాణాలలో సామానులు పాక్షికంగా కాలి పోయినట్లు తెలిపారు, కార్యక్రమంలో రెవెన్యూ ఇన్స్పెక్టర్ తిరుపతి పాల్గొన్నారు

# అయ్యప్ప ఆలయం అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తా

**చైర్మన్ పొన్నం రాజేష్**



**చొప్పదండి ప్రభాతవార్త,** పట్టణంలోని శ్రీ వెంకటేశ్వర మణికంఠ ఆలయం అభివృద్ధికి అందరి సహకారం తీసుకొని నిరంతరం కృషి చేస్తానని చొప్పదండి అయ్యప్ప ఆలయం నూతన చైర్మన్ పొన్నం రాజేష్ పేర్కొన్నారు. ఈ మేరకు ఆదివారం చొప్పదండి అయ్యప్ప ఆలయంలో నూతన కమిటీ కై ఎన్నికలు నిర్వహించారు. ఈ ఎన్నికల్లో పొన్నం రాజేష్, మునిగాల సుధాకర్ లో పోటీ పడ్డారు. ఎన్నికల నిర్వహణ గౌరవ అధ్యక్షులు వేంసాని రవీందర్ యాదవ్, గొల్లపల్లి శ్రవణ్ కుమార్, మాజీ చైర్మన్లు నలు మాచు రామకృష్ణ, బొడిగ వెంకటేష్, బొడిగ వెంకన్న, కటకం మల్లికార్జున్, చేపూరి సత్యనారాయణ, పైడ మహేష్, చీకట్ల లచ్చయ్య లు వ్యవహరించారు. ఈ ఎన్నికల్లో పొన్నం రాజేష్ కు 96 ఓట్లు రాగా, మునిగాల సుధాకర్ కు 74 ఓట్లు పోలయ్యాయి. మునిగాల సుధాకర్ పై పొన్నం రాజేష్ 22 ఓట్లతో గెలుపొందారు. అనంతరం కుందూరు శాంతన్ రెడ్డి మాలాధారణ భక్తులకు అయ్యప్ప ఆలయంలో భిక్షా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కట్ట సత్యనారాయణ, మామిడాల నిరంజన్, పోరండ్ల భాస్కర్, ఏన్నం మునీందర్, దండే రవీందర్, దండే సత్యానందం, మరిమడ్ల రాజిరెడ్డి, పిల్లి ధర్మరాజు, నార్ల నాగరాజు, తాటిపల్లి సతీష్, చల్ల శివారెడ్డి, ఐట్ల మల్లేశం, బైరగోని రవీందర్ తోపాటు పలువురు స్వాములు పాల్గొన్నారు.

# నామినేషన్ కేంద్రాలను పరిశీలించిన జడ్పీ సీఈవో

**మల్యాల, ప్రభాత వార్త**



రెండవ విడత ఎన్నికలు జరుగ నున్న మల్యాల మండలంలో ఆదివ్నార ప్రారంభమైన నామినేషన్ల స్వీకరణ కార్యక్రమాన్ని జగిత్యాల జెడ్పి సీఈవో గౌతంరెడ్డి పరిశీలించారు, ఈ సందర్భంగా పలు కేంద్రాలలో నామినేషన్ల స్వీకరణ తీరు, కేంద్రాల వద్ద ఏర్పాట్లను పరిశీలించారు, కార్యక్రమంలో ఎంపీడీవో స్వాతి, ఆయా కేంద్రాల రిటర్నింగ్ అధికారులు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు తొలి రోజు సర్పంచ్ 19, వార్డు నెంబర్ స్థానాలకు 48 నామినేషన్లు కాగా ఆదివారం మండలంలో 19 గ్రామ పంచాయతీలలో సర్పంచ్ స్థానాలకు 19 నామినేషన్లు దాఖలు కాగా, 186 వార్డ్ మెంబర్ స్థానాలకు గాను 48 నామినేషన్లు దాఖలు అయినట్లు మండల అధికారులు తెలిపారు,

# జాతీయస్థాయి నెట్ బాల్ పోటీలకు ఎంపికైన విద్యార్థి

**అభినందించిన డిఈఓ**



**చొప్పదండి ప్రభాతవార్త,** డిసెంబర్ 8 నుండి రాజస్థాన్ జోధ్ పూర్ లో జరిగే ఎస్ జి ఎఫ్ జాతీయ స్థాయి నెట్ బాల్ (అండర్ 17 ఇయర్స్) విభాగంలో పాల్గొనే తెలంగాణ రాష్ట్ర బాలుర జట్టుకు ఎంపికైన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బాలుర చొప్పదండి విద్యార్థి టీ తరుణ్ కుమార్(9వ తరగతి)ను జిల్లా విద్యాధికారి పి మొండయ్య అభినందించారని పాఠశాల ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు ఎండి జలీల్ తెలిపారు. జాతీయస్థాయి పోటీలలో పాల్గొనేలా విద్యార్థులకు శిక్షణ ఇచ్చిన పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ కె. కృష్ణ ను ప్రోత్సహిస్తున్న పాఠశాల ఉపాధ్యాయ బృందాన్ని మండలం లో క్రీడలను ప్రోత్సహిస్తున్న మండల విద్యాధికారి పి మోహనను అభినందించారు. ఈ సందర్భంగా జిల్లా విద్యాధికారి పి.మొండయ్య తరుణ్ కుమార్ కు జాతీయ స్థాయి పోటీలో కూడా చక్కటి ప్రతిభ కనబరిచి రాణించాలని సూచించారు. తరుణ్ కుమార్ ఈనెల 21 నుండి 23వ తేదీ వరకు నల్గొండలో జరిగిన రాష్ట్రస్థాయి నెట్బాల్ పోటీలలో ప్రతిభ కనబరిచి జాతీయస్థాయి పోటీలకు ఎంపిక కావడం జరిగినది కార్యక్రమంలో జిల్లా ఎస్జీఎఫ్ సెక్రెటరీ ఎం వేణుగోపాల్ పాల్గొన్నారు.

# విద్యార్థులకు అవగాహన కార్యక్రమం

**నార్కట్పల్లి ప్రభాతవార్త నవంబర్ 30**

మహాత్మా గాంధీ విశ్వ విద్యా లయం, విద్యార్థుల మానసిక ఆరోగ్య సంరక్షణకు సహాయం పేరుతో ఏర్పాటు చేసిన కౌన్సిలింగ్ సెంటర్ ఆధ్వర్యంలో కృష్ణవేణి బాలికల హాస్టల్ లో విద్యార్థు లకు అవగాహన కార్య క్రమాన్ని నిర్వహించారు. ప్రధాన వక్తగా ప్రభుత్వ మెడికల్ కళాశాల అసోసియేట్ ప్రొఫెసర్ డా శ్రీ వాణి గాయత్రి మహిళల ఆరోగ్యం పై ప్రసంగించారు. ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ పౌష్టికాహారం ప్రధానమైన ఆరోగ్య సంరక్షణ సూత్రంగా మరియు విద్యార్థులు సోషల్ మీడియాకు దూరంగా ఉంటూ మానసిక ఆరోగ్యాన్ని సంరక్షించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో సహాయం కౌన్సిలింగ్ సెంటర్ కోఆర్డినేటర్ డా శ్వేత, డా హైమావతి, డా జి లక్ష్మీప్రభ పాల్గొన్నారు.

# కొండగట్టు అగ్నిప్రమాద బాధితులకు జాగృతి నాయకుల పరామర్శ.

**మల్యాల, ప్రభాతవార్త**

కొండగట్టులో శనివారం అర్ధరాత్రి పూట జరిగిన భారీ అగ్నిప్రమాదంలో తీవ్రంగా ఆస్తి నష్టం జరిగి షాపులు నిర్వహించుకునే అనేక కుటుంబాలు దిక్కు తోచని స్థితిలో రోడ్డున పడ్డారని తెలంగాణ జాగృతి కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు గుంజపడుగు హరిప్రసాద్ అన్నారు. ఆదివారం సాయంత్రం జాగృతి నాయకులు బాధిత కుటుంబాలను పరామర్శించారు,నిరుపేదలైన దాదాపు 35 కుటుంబాలకు చెందిన షాపులు దగ్ధం కావడంతో వారు పూర్తిగా దిక్కు తోచని స్థితిలో ఉన్నారని అన్నారు. సకాలంలో స్పందించి ఉంటే ఇంత పెద్దగా అస్థి నష్టం జరిగేది కాదని అన్నారు. త్వరలో జరిగే సమ్మక్క సారలమ్మ జాతర సందర్భంగా భక్తులు కొండగట్టు దర్శనం చేసుకోవడం ఆనవాయితీ కాగా, ఇక్కడికి వచ్చే భక్తులు వివిధ వస్తువులు కొనుగోలు చేస్తారనే ఉద్దేశంతో ప్రతి షాపు యజమానులు దాదాపు 4 నుంచి 5 లక్షల వరకు సామాగ్రిని కొనుగోలు చేసుకుని పెట్టుకున్నారని రాత్రి జరిగిన ప్రమాదంలో వారు సర్వం కోల్పోయారని, ప్రభుత్వం వెంటనే బాధితుల కుటుంబాలను అదుకోవాలి ప్రతి కుటుంబానికి జరిగిన నష్టాన్ని అంచనావేసిపేద కుటుంబాలకు అదులోవాలని ఆయన డిమాండ్ చేశారు, కార్యక్రమంలో జాగృతి మహిళ విభాగం జిల్లా అధ్యక్షురాలు అక్కం శివరాణి, బిసి విభాగం జిల్లా అధ్యక్షుడు శ్రీరాముల రమేష్, యువజన నాయకులు హుస్నాబాద్ రాజ్ కుమార్, మహిళ విభాగం నాయకురాలు జంగ అపర్ణ, విజయ్, వెంకటేష్, పాల్గొన్నారు



## వేములవాడలో ఘనంగా గీతా జయంతి ఉత్సవాలు

### -గీతా జయంతిలో పాల్గొన్న వాకర్స్ క్లబ్ సభ్యులు

వేములవాడ టౌన్, ప్రభాతవార్త:



గీతా జయంతి సందర్భంగా వేములవాడ మండల పరిషత్ పార్కు ఆవరణలో వాకర్స్ క్లబ్ ఆధ్వర్యంలో భగవద్గీత బోధించిన కృష్ణ పరమాత్ముకు పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా గీత బోధకులు కట్కం భూమయ్య మాట్లాడుతూ ప్రపంచ దేశాలకు భగవద్గీత ఆదర్శనీయమంగా మారిందని 18 అధ్యాయాలు 700 శ్లోకాలతో మహాభారత యుద్ధంలో శ్రీకృష్ణుడు అర్జునునికి బోధించిన గీతాసారమే భగవద్గీత అని అన్నారు. ప్రతి మనిషి భగవద్గీత సూచించిన మార్గాన్ని ఎన్నుకొని దాని దారిలోని నడిచి అందరికీ ఆదర్శంగా ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వాకర్స్ క్లబ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## స్నేహితుడి కుటుంబానికి ఆర్థిక సాయం అందించిన చిన్ననాటి మిత్రులు

రుద్రంగి ప్రభాత వార్త:



రుద్రంగి మండల కేంద్రానికి చెందిన మరిపెల్లి సతీష్ అనే వ్యక్తి నెల రోజుల క్రితం గుండెపోటుతో మస్కట్ దేశంలో మృతి చెందగాదయనీయమైన పరిస్థితిని చూసి ఆదివారం తన చిన్ననాటి మిత్రులు రుద్రంగి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఎస్ఎస్సి 2000–01 బ్యాచ్ మిత్రులు సతీష్‌కుటుంబానికి 10వేల రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉపాధి నిమిత్తం గల్ఫ్ దేశం వెళ్లిన సతీష్ గుండెపోటుతోమరణించడం చాలా బాధకరమన్నారు. నిరుపేద కుటుంబానికి చెందిన సతీష్ కుటుంబాన్ని ఎవరైన దాతలు ముందుకు వచ్చి సహాయం చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో ఎస్ఎస్సి 2000–01 బ్యాచ్ మిత్రులు గడప వేణు, ఆకుల రవి, మ్యాకల శ్రీధర్, ఎల్లా గంగాధర్, లైశెట్టి గంగాధర్, దాసు మహేందర్, దర్శనాప్రవీణ్, ఎలేశ్వరం అనిల్లలతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## భీమేశ్వర స్వామిని దర్శించుకున్న ఎన్నికల అబ్జర్వర్లు

వేములవాడ, ప్రభాతవార్త:



వేములవాడ శ్రీ పార్వతి రాజరాజేశ్వర స్వామి దేవస్థానం అనుబంధ ఆలయం శ్రీ భీమేశ్వర స్వామి ఆలయాన్ని సిద్దిపేట ఎన్నికల అబ్జర్వర్ హరిత, జగిత్యాల ఎన్నికల అబ్జర్వర్ బి.రమేష్ ఆదివారం దర్శించుకున్నారు. ముందుగా స్వామివారికి కోడె మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. వారి వెంట పలువురు అధికారులున్నారు.

## ఘనంగా శ్రీ మల్లికార్జున స్వామివారి కళ్యాణోత్సవం

చందుర్తి, నవంబరు 30: ప్రభాతవార్త



చందుర్తి మండలం నర్సింగాపూర్ గ్రామంలో మోహినికుంట శ్రీలక్ష్మీ మల్లికార్జున స్వామి వారి కళ్యాణోత్సవం ఆదివారం ఘనంగా నిర్వహించారు. కళ్యాణోత్సవం సందర్భంగా ఆలయాన్ని బంతి పూలతో అలంకరిం శ్రీ విష్ణు వాసవ నామ సంవత్స మార్గశిర బహుళ దశమి ఆదివారం ఉదయం 1159 నిమిషాలకు స్వామివారి కళ్యాణోత్సవంను వేదికపై ఉత్సవమూర్తులను పెట్టి వేదమంత్రోర్చణల మధ్య కళ్యాణాన్ని అంగరంగ వైభవంగా పండితులు సంపత్ కుమార్, ఆలయ వంశపారంపర్య అర్చకులు మూడపల్లి భద్రయ్య శర్మ ఆధ్వర్యంలో నిర్వహించారు. కళ్యాణాత్సవంలో వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కమిటి సభ్యులు ఆది శ్రీనివాస్‌ను శాలువతో ఘనంగా సత్కరించారు. ఉమ్మడి కరీంనగర్, నిజామాబాద్ జిల్లాలకు చెందిన భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం అన్నదానం కార్యక్రమాన్ని నిర్వహించారు, అలాగే వివిధ పార్టీలకు చెందిన నాయకులు కూడా స్వామివారి దర్శించుకుని పూజలు చేశారు.

## చలి వణికిస్తోంది

.వేములవాడ ప్రభాతవార్త:



వేములవాడలో గత కొద్ది రోజులుగా తగ్గుముఖం పట్టిన చలి మూడు రోజుల నుండి వెనక్కిస్తోంది. రాత్రి పగలు చలి తీవ్రత ఎక్కువగా ఉంటుంది చలి నుండి కాపాడుకునేందుకు భాజపా నాయకుడు ప్రతాప రామకృష్ణ ఉన్ని దుస్తులు ధరిస్తూ మంటకు కాచుకుంటున్నారు. రాత్రి 10 డిగ్రీల ఉష్ణోగ్రత కంటే తగ్గిపోతున్నాయి. దిత్వ తుఫాన్ కారణంగా చల్లటి గాలులు ఇస్తున్నాయి దీంతో ప్రజలు బయటకు రావాలంటేనే వణికిపోతున్నారు. చలి తీవ్రత కారణంగా రోడ్లన్నీ నిర్మానుష్యంగా మారాయి. రానున్న రోజుల్లో చలి తీవ్రత పెరిగే అవకాశం ఉంది. చలి ఎక్కువగా ఉందని ప్రజలు స్వెటర్లు ధరిస్తూ ఇంట్లో హీటర్లు వాడుతూ చలి నుండి రక్షి ంచుకోవాలని రామకృష్ణ కోరారు.

## సర్పంచ్ అభ్యర్థుల నామినేషన్ల పరిశీలన

చందుర్తి నవంబరు 30: ప్రభాతవార్త



చందుర్తి మండలంలో సర్పంచ్, వార్డు సభ్యుల నామినేషన్ ల పరిశీలన అనంతరం సర్పంచులకు 86, వార్డు సభ్యులకు సంబంధించి 393 నామినేషన్లను ఆమోదించినట్లు చందుర్తి ఎంపీడీవో రాధ ఆదివారం తెలిపారు. మండలంలోని19 గ్రామాలలో సర్పంచ్ పదవులకు 113 నామినేషన్లు సమర్పించగా, ఒకే వ్యక్తి 23 సెట్లు వేయడంతో వాటిలో ఒక్క నామినేషన్ ని మాత్రమే పరిగణలోకి తీసుకున్నట్లు తెలిపారు. మొత్తం సర్పంచ్ లకు 86 మంది నామినేషన్ లు, ఇదే విధంగా 174 వార్డ్ లకు వచ్చిన 397 నామినేషన్ లలో




## బోణి కొట్టిన బీఆర్ఎస్

### కమ్మరిపేట తండ సర్పంచ్‌గా ఏకగ్రీవం

#### మండలంలో మొదటి ఏకగ్రీవం గ్రామ పంచాయతీ

కోనరావుపేటరూరల్, ప్రభాతవార్త:



స్థానిక సంస్థల ఎన్నికల్లో భారత రాష్ట్ర సమితి పార్టీ మద్దతు తెలిపే అభ్యర్థి సర్పంచ్ గా గెలుపొందారు. కోనరావుపేట మండలంలో కమ్మరిపేట తండ గ్రామపంచాయతీ పాలకవర్గం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. సర్పంచ్ గా మాలోత్ మంజుల ఏకగ్రీవంగా ఎన్నిక కాగా, వార్డు సభ్యులుగా భూక్య లక్ష్మి మాలోతు లక్ష్మీ మాలోతు తిరుపతి భూక్య చంద్రకళ లు ఏకగ్రీవమయ్యారు. గ్రామపంచాయతీ ఏర్పాటు జరిగిన రెండోసారి జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు పాలకవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. 232 జనాభా గలిగిన కమ్మరిపేట తండా వాసులు తండాలో అభివృద్ధి జరిగేందుకు ఏకతాటిపైకి వచ్చి సర్పంచ్ తోపాటు వార్డు సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకొని ఇతర గ్రామాలకు ఆదర్శంగా నిలిచారు. ఈ సందర్భంగా ఎన్నికైన సర్పంచ్ మాలోత్ మంజుల మాట్లాడుతూ తమపై నమ్మకం ఉంచి ఏకగ్రీవంగా ఎన్నుకున్న తండావాసులకు కృతజ్ఞతలు తెలపడంతో పాటు తండాను మండలంలోని అభివృద్ధి పథంలో ముందుంచుతమన్నారు. ఏకగ్రీవంగా ఎన్నికైన పాలకవర్గానికి నాయకులు చల్మెడ లక్ష్మీ నరసింహారావు, టిఆర్ఎస్ మండల శాఖ అధ్యక్షుడు మల్యాల దేవయ్య, సెస్ వైస్ చైర్మన్ తిరుపతి సర్పంచుల ఫోరం మాజీ అధ్యక్షుడు గోపు పరశురాములు అభినందనలు తెలిపారు.

## ప్రభుత్వం బీడీ కార్మికుల సమస్యలు వెంటనే పరిష్కరించాలి

ఏఐటియుసి జాతీయ కార్యదర్శి కాశీ విశ్వనాథం

బీడీ,సిగార్,టోబాకో వర్కర్స్ ఫెడరేషన్

ఏఐటీయూసీ జాతీయ కౌన్సిల్ ప్రతినిధుల సమావేశం

వేములవాడ టౌన్, ప్రభాతవార్త:




అల్ ఇండియా బీడీ, సిగార్, టోబాకో వర్కర్స్ ఫెడరేషన్ ఏఐటీయూసీ అనుబంధ, జాతీయ కౌన్సిల్ ప్రతినిధుల సమావేశం వేములవాడలో నిర్వహించారు. ఈ సమావేశంలో ఏఐటీయూసీ జాతీయ కార్యదర్శి విశ్వనాథం మాట్లాడుతూ బీడీ సంక్షేమ శాఖ ద్వారా బీడీ కార్మిక పిల్లలకు స్కాలర్షిప్, ఇంటి నిర్మాణానికి సహాయం, ప్రతి జిల్లాలో నిఖీ హాస్పిటల్, సంచార వైద్యశాల, నిశివీవీ ద్వారా కనీస పెన్షన్ 6000 ఇవ్వాలని కోరారు.దేశ వ్యాప్తంగా వెయ్యి బీడీలకు 300రూపాయల వేతనం, ప్రతినెల బీడీ కార్మికులకు బ్యాంక్ ద్వారా కాకుండా నేరుగా వేతనం చెల్లించాలని, నెలలో 26రోజులు పని ఇవ్వాలని డిమాండ్ చేశారు. బీడీ రంగ సమస్యలపై సేవ్ ఇండియా సేవ్ బీడీ వర్కర్స్ నినాదంతో చలో ఢిల్లీ ప్రోగ్రామ్ నిర్వహిస్తామని, సమస్యల పరిష్కారం కోసం కేంద్ర మంత్రు లను కలిసి సమస్యలను వివరిస్తామని తెలిపారు. ఈ సమావేశంలో ఏఐటీయూసీ నాయకులు నవాబ్ ,విలాస్, దేవదాస్, రాంబిలాస్ శర్మ, సభీందు గారా , శపన్ చందా , కడారి. రాములు, అజ్జ. వేణు, వడ్డెపెల్లి. లక్ష్మన్, అనసూర్య తదితరులు పాల్గొన్నారు


మంథని వార్త

# పంచాయితీల్లో మొదలైన నామినేషన్లు

## సర్పంచ్ స్థానాలకు 30, వార్డు స్థానాలకు 65 నామినేషన్‌లు

మానకొండూర్: ప్రభాతవార్త:

మానకొండూర్ మండలంలో స్థానిక సంస్థల ఎన్నికల సందడి మొదలైంది. వివిధ గ్రామాల్లో సర్పంచ్, వార్డు సభ్యుల స్థానాలకు ఆదివారం అభ్యర్థులు నామినేషన్ లు దాఖలు చేశారు. మానకొండూర్ మండలంలో 29 గ్రామ పంచాయతీలలో సర్పంచ్ అభ్యర్థులు, వార్డు సభ్యుల కోసం పోటీ చేసే అభ్యర్థులు వారి వారి మద్దతుదారులతో వచ్చి నామినేషన్ లు వేశారు. రెండవ విడత నామినేషన్ల ప్రక్రియ ఆదివారం ప్రారంభమైంది. మండలంలో మొత్తం 29 గ్రామపంచాయతీలు ఉండగా, 280 వార్డు స్థానాలు ఉన్నాయి. 30న మొదలైన నామినేషన్ల ప్రక్రియ డిసెంబర్ 2వరకు కొనసాగనుంది. నామినేషన్ ల మొదటి రోజు సర్పంచ్ అభ్యర్థులు, వార్డు స్థానాలకు పోటీ చేసే అభ్యర్థులు నామినేషన్ దాఖలు చేశారు. వేగురుపల్లి గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా పడాల సత్యనారాయణ గౌడ్, మండల మల్లారెడ్డి నామినేషన్లు దాఖలు చేశారు. కొండపల్కల సర్పంచ్ అభ్యర్థిగా నాగిశెట్టి రాజేశ్వరి రాజయ్య, గంగిపల్లి సర్పంచ్ పదవికి వాల అంజుత్ రావు, మద్దికుంట సర్పంచ్ పదవికి బుర్ర శ్రీధర్ గౌడ్, రంగపేట సర్పంచ్ పదవికి గోపు శ్రీనివాస్ రెడ్డి, మండల బక్కారెడ్డి, శ్రీనివాస్ నగర్ సర్పంచ్ పదవికి ఎరుకల శ్రీనివాస్ గౌడ్, ఈదులగట్టెపల్లి సర్పంచ్ పదవికి బెడద ప్రభాకర్, ఖాదర్ గూడెం సర్పంచ్ పదవికి సీత పద్మ, ముంజంపల్లి సర్పంచ్ పదవికి యేల్పుగొండ కొంరమ్మ లింగయ్య, దేవంపల్లి సర్పంచ్ పదవికి టేకుమల్ల అంజయ్య, జీడీ సదయ్య, జగ్గయ్యపల్లి సర్పంచ్ పదవికి పాకాల వందన, గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా పెంచాల కిషన్ రావు నామినేషన్లు దాఖలు చేశారు. నామినేషన్ల కేంద్రాలను తహసీల్దార్ విజయ్ కుమార్, ఎంపిడిఓ వరలక్ష్మి ్మ, ఎంఈఓ మధుసూదన్ చారి, సీఐ సంజీవ్, ఎంపిఓ సతీష్ రావు పరిశీలించారు. పోలీసులు నామినేషన్ కేంద్రాల వద్ద 144 సెక్షన్ విధించి, ఎలాంటి అవాంఛనీలు సంఘటనలు చోటు చేసుకోకుండా సీఐ సంజీవ్ ఆధ్వర్యంలో బందోబస్తు ఏర్పాటు చేశారు.

## జోరుగా మొదటి రోజు నామినేషన్లు

### మండలంలో ఏడు నామినేషన్ కేంద్రాలు

### మొదటి రోజు 74 నామినేషన్ ల స్వీకరణ

కొడిమ్యాల, ప్రభాతవార్త:

జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలంలో రెండో విడత పంచాయతీ ఎన్నికలలో ఆదివారం రోజు నుండి నామినేషన్ల ప్రక్రియ మొదలవగా మొదటి రోజున మొత్తం ఏడు నామినేషన్ కేంద్రాలు ఏర్పాటు చేయగా సర్పంచ్ అభ్యర్థులుగా 33 మంది, వార్డు మెంబర్ స్థానాలకు గాను 41 మంది మొత్తం 74 మంది అభ్యర్థులు నామినేషన్ దాఖలు చేశారు. తిర్మలాపూర్ కేంద్రంలో దమ్మయపేట గ్రామ సర్పంచ్ స్థానానికి 2, వార్డ్ మెంబర్ స్థానానికి 1, గంగారం తండా సర్పంచ్ స్థానానికి 2, వార్డ్ మెంబర్ స్థానాలకు 6, సూరంపేట గ్రామ సర్పంచ్ స్థానానికి 1, తిరుమలాపూర్ గ్రామ సర్పంచ్ స్థానానికి 1, వార్డ్ మెంబర్ స్థానానికి 1, తిరుమలాపూర్ కేంద్రంలో సర్పంచ్ స్థానానికి 8, వార్డ్ మెంబర్ స్థానాలకు నామినేషన్ దాఖలు చేశారు. నాచుపల్లి కేంద్రంలో డబ్బు తిమ్మాయపల్లి గ్రామ సర్పంచ్ స్థానానికి 1, వార్డ్ మెంబర్ స్థానానికి 1, హిమ్మత్రావుపేట గ్రామ సర్పంచ్ స్థానానికి 2, వార్డ్ మెంబర్ స్థానానికి 8, నాచుపల్లి గ్రామ సర్పంచ్ స్థానానికి 1, వార్డ్ మెంబర్ స్థానానికి 2, శనివారం పేట గ్రామ సర్పంచ్ స్థానానికి 3, వార్డ్ మెంబర్ స్థానాలకు 8, తిప్పాయపల్లి కేంద్రంలో తిప్పాయపల్లి గ్రామ సర్పంచ్ స్థానానికి 3, వార్డ్ మెంబర్ స్థానానికి 4, నమిలకొండ కేంద్రంలో నమిలకొండ గ్రామ సర్పంచ్ స్థానానికి 2, వార్డ్ మెంబర్ స్థానానికి 2, శ్రీరాములపల్లి గ్రామ సర్పంచ్ స్థానానికి 2, తుర్కాశీనగర్ సర్పంచ్ స్థానానికి 2, వార్డ్ మెంబర్ స్థానానికి 4, పూడూరు కేంద్రంలో గౌరాపూర్ గ్రామ సర్పంచ్ స్థానానికి 3, పూడూరు గ్రామ సర్పంచ్ స్థానానికి 3, కొడిమ్యాల కేంద్రంలో కొడిమ్యాల సర్పంచ్ స్థానానికి 5, వార్డ్ మెంబర్ స్థానానికి 1, నామినేషన్లు వచ్చినట్లు మండల అభివృద్ధి అధికారి స్వరూప తెలిపారు. మొదటిరోజు నామినేషన్ల పర్వం ప్రశాంతంగా ముగిసినట్లు తెలిపారు.

## దశమి పర్వదినం పురస్కరించుకొని ప్రత్యేక పల్లకి సేవ

జగిత్యాల అర్బన్ ప్రభాతవార్త



భానువాసరే మార్గశిర మాసం శుక్ల పక్షం దశమి పర్వదినం సందర్భంగా శ్రీ సూర్య ధన్వంతరి దేవాలయములో ప్రత్యేక పల్లకి సేవ. సూర్య భగవానుని విశిష్టత :ఆదివారం సూర్య భగవానుని ప్రత్యేక దినంఆదివారం హిందూ సాంప్రదాయంలో సూర్య భగవానుని సూర్యుని కి అంకితమైన పవిత్రమైన రోజు. ఈ రోజు సూర్యదేవుని ఆరాధించడం వల్ల ఆరోగ్యము, ఆయుష్మానుభవం, విజయం, ధనం, మరియు ప్రసిద్ధి లభిస్తాయని విశ్వాసం ఉంది. దశమి పర్వదినం పురస్కరించుకొని శ్రీ సూర్య ధన్వంతరి దేవాలయములో శ్రీ సూర్య భగ వానుకి, ప్రత్యేక పూజల అనంతరం ప్రత్యేక పల్లకి సేవ నిర్వహించడం జరిగినది. తదనంతరం అమ్మత నిర్గుండి కశాయం ఉచిత వితరణ చేయడం జరిగినది. తదనంతరం భక్తులు ముడుపులు కట్టారు. యిట్టి కార్యక్రమములో ఫౌండర్ !!ఛైర్మెన్ డాక్టర్ వడ్ల గట్ట రాజన్న, వోడ్నాల శ్రీనివాస్, భారతాల రాజ సాగర్, వడ్లగట్ట గోపి స్వాతి, బోనగిరి సురేష్ రాధ, వేద శరణ్య, జీడిగే వేణుమాధవ్ వినీత, వాసం హరిత, గాలిపల్లి పరమేష్ వనిత, సిద్దార్థ్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## రెండో రోజు నామినేషన్ల పర్వం

ప్రభాతవార్త ఏటూర్ నాగారం నవంబర్ 28:

ఏటూరు నాగారం మండలంలో 12 గ్రామ పంచాయతీల పరిధిలో రెండవ రోజు మొత్తం 19 సర్పంచ్ అభ్యర్థుల నామినేషన్లు దాఖలు అయినట్లు మరియు 9 వార్డు సభ్యుల నామినేషన్లు దాఖలు అయినట్లు శుక్రవారం అధికారులు వెల్లడించారు

## బీర్పూర్ మండలంలో మొదటి రోజు సర్పంచ్ స్థానాలకి 17 నామినేషన్లు

బీర్ పూర్ ప్రభాత వార్త

జగిత్యాల జిల్లా బీర్ పూర్ మండలంలో అన్ని గ్రామాలలో సర్పంచ్ స్థానాలకు మండలంలోని నాలుగు క్లస్టర్లలో మొదటి రోజు నామినేషన్లు మందకోడిగా సాగినాయి. మొత్తంగా అన్ని గ్రామాలను కలుపుకొని ఇప్పటివరకు 17 సర్పంచ్ అభ్యర్థులు, వార్డు మెంబర్లకు 30 మంది అభ్యర్థులు మొదటి రోజు నామినేషన్ దాఖలు చేశారు.

## మంథని తహసిల్దార్‌గా ఆరీఫ్ ఓద్దీన్

మంథని రూరల్ ప్రభాతవార్త:

మంథని తహసిల్దార్ కుమారస్వామి బదిలీపై వెళ్లగా ఆరీప్ ఒద్దీన్ సోమవారం బాధ్యతలు స్వీకరించనున్నారు. ప్రస్తుతం ఉన్న తాసిల్దార్ కలెక్టరేట్కు బదిలీ అయినట్టు సమాచారం

## అంగరంగ వైభవంగా లక్ష్మీదేవర కృష్ణుడి కళ్యాణ మహోత్సవం.

### ముఖ్యఅతిథిగా హాజరైన మంత్రి సీతక్క.

వెంకటాపూర్ (రామప్ప) ప్రభాతవార్త :

మండల కేంద్రంలోని నాయక పోడు కులస్తుల ఆరాధ్య దైవమైన లక్ష్మీ ్మ దేవర కృష్ణుడి పరిణయ కార్యక్రమం శుక్రవారం అంగరంగ వైభవంగా జరిగింది. కన్నుల పండుగగా జరిగిన ఈ కళ్యాణ మహోత్స వానికి తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళ , శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా నాయకపోడు కులస్తులు సాంప్రదాయ పద్ధతిలో ఆహ్వానించి, లక్ష్మీ దేవర వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం లక్ష్మీదేవర యొక్క ఆశీస్సు లు, ఆశీర్వచనాలు మంత్రి సీతక్కకు అందజేశారు. వారి వెంట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు బైరెడ్డి భగవాన్ రెడ్డి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ బండి శ్రీనివాస్, మాజీ ఎంపిటిసి జంగిలి శ్రీలత రవి, గ్రామ కమిటీ అధ్యక్షులు చెన్నోజు శ్రీనివాస్, జిల్లా నాయకులు మిల్కురి ఐలయ్య, చీకుర్తి రమేష్ ,మామిడి శెట్టి స్వామి, కుల పెద్ద మనుషులు గుర్రం రాజు, గుర్రం రమేష్ ,పెరుక పోశాలు, గాలి సమ్మయ్య ,మేకల రాజేష్, ముసలి కనకయ్య, గాలి లక్ష ్మణు ,పొలం రమేష్, మేకల సమ్మయ్య, ఖమ్మం సారయ్య, పోలం కృష్ణ, గుర్రం సంపత్, ఎన్ఎస్ యుఐ జిల్లా అధ్యక్షుడు మాడిశెట్టి కోటి, మహిళలు తదితరులు ఉన్నారు.

## అర్ధరాత్రి వరకు కొనసాగిన నామినేషన్ల పర్వం

### ముత్తారంలో సర్పంచ్ 90, వార్డు మెంబర్ 283 నామినేషన్లు

ముత్తారం, ప్రభాతవార్త:

మొదటి విడత గ్రామ పంచాయతీ ఎన్నికల్లో భాగంగా ముత్తారం మండలంలో శనివారం అర్ధరాత్రి వరకు నామినేషన్ల స్వీకరణ కొనసాగింది. చివరి రోజు కావడంతో అభ్యర్థులు భారీగా సంఖ్యలో వచ్చి నామినేషన్లు దాఖలు చేశారు. దీంతో అర్ధరాత్రి వరకు ఎన్నికల అధికారులు నామినేషన్ల స్వీకరించారు. నామినేషన్ల గడువు ముగిసే వరకు ముత్తారం మండలంలోని 5 క్లస్టర్ల పరిధిలో గల 15 సర్పంచ్ స్థానాలకు 115 నామినేషన్లు వచ్చాయి. 138 వార్డు స్థానాలకు గాను 314 నామినేషన్లు దాఖలయ్యాయి.

అయితే చివరి రోజు శనివారం సర్పంచ్ స్థానాలకు 90, వార్డు మెంబర్ స్థానాలకు 283 నామినేషన్లు వచ్చినట్లు ఎంపిడిఓ సురేష్ తెలిపారు. గ్రామాల వారిగా ముత్తారంలో సర్పంచ్ స్థానాలకు 7, వార్డు మెంబర్ స్థానాలకు 36, ఓడేడులో సర్పంచ్ 8, వార్డు మెంబర్ 29, అడవీ శ్రీరాంపూర్‌లో సర్పంచ్ 6, వార్డు మెంబర్ 28, మైదంబండలో సర్పంచ్ 8, వార్డు మెంబర్ 14, హరిపురంలో సర్పంచ్ 2, వార్డు మెంబర్ 9, పోతారంలో సర్పంచ్ 9, వార్డు మెంబర్ 11, కేశనపల్లిలో సర్పంచ్ 2, వార్డుమెంబర్ 14, దరియాపూర్‌లో సర్పంచ్ 2, వార్డు మెంబర్ 16, పారుపల్లిలో సర్పంచ్ 9, వార్డు మెంబర్ 23, లక్కారంలో సర్పంచ్ 7, వార్డు మెంబర్ 21, మచ్చుపేటలో సర్పంచ్ 1, వార్డు మెంబర్ 14, ఖమ్మంపల్లిలో సర్పంచ్ 11, వార్డు మెంబర్ 32, ఇప్పలపల్లిలో సర్పంచ్ 3, వార్డు మెంబర్ 15, జిల్లెల్లపల్లిలో సర్పంచ్ 10, వార్డు మెంబర్ 8, సీతంపేటలో సర్పంచ్ 5, వార్డు మెంబర్ 13 నామినేషన్లు దాఖ్కలెనట్లు ఎంపిడిఓ వివరించారు.

## విశ్వబ్రాహ్మణ అర్చక పురోహిత సంఘం జిల్లా అధ్యక్షునిగా బాణాల విష్ణు ఆచార్య

ముత్తారం, ప్రభాతవార్త:



విశ్వబ్రాహ్మణ అర్చక పురోహిత సంఘం జిల్లా అధ్యక్షునిగా ముత్తారం మండలం మచ్చుపేట గ్రామానికి చెందిన బాణాల విష్ణు ఆచార్య ఎన్నిక య్యారు. ఆదివారం విశ్వ బ్రాహ్మణ అర్చక పురోహిత సంఘం ఎన్నిక జరిగింది. ఈ ఎన్నికల్లో సంఘం జిల్లా అధ్యక్షునిగా బాణాల విష్ణు ఆచార్య, ప్రధాన కార్యదర్శిగా నాగుల మల్యాల వీరాచారి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. తనను ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు సంఘ సభ్యులకు జిల్లా అధ్యక్షుడు బాణాల విష్ణు ఆచార్య కృతజ్ఞతలు తెలిపారు. విశ్వబ్రాహ్మణ అర్చక పురోహితుల సమస్యల పరిష్కారానికి, సంఘం బలోపేతానికి కృషి చేస్తానన్నారు. జిల్లా బాణాల విష్ణు ఆచార్య ఏకగ్రీవంగా ఎన్నికవ్వడం పట్ల మంథని డివిజన్ ఆర్ఎంపిల సంఘం అధ్యక్షుడు, విశ్వబ్రాహ్మణ సంఘం నాయకుడు కసిపొజ్జుల వీరాచారి హర్షం ప్రకటించారు.

## ఇతర పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలోకి పలువురి చేరిక

గోవిందరావుపేట ప్రభాతవార్త

ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పార్టీ కండువా కప్పి పార్టీలోకి అశోక్ సాదరంగా ఆహ్వానించారు. మండలంలోని మెద్దులగూడెం గ్రామానికి చెందిన పలువురు నాయకులు కాంగ్రెస్ విధివిధానాలు అభివృద్ధి నచ్చి, శుక్రవారం కాంగ్రెస్ పార్టీలోకి చేరారు. వారిని డిసిసి అధ్యక్షులు పైడాకుల అశోక్ సాధారంగా కాంగ్రెస్ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా అశోక్ మాట్లాడుతూ, మెదులగూడెం గ్రామానికి చెందిన టిఆర్ఎస్ పార్టీ యూత్ గ్రామ అధ్యక్షుడు తుడుసుకు కుమార్, కత్తుల రాజు, బి ఆర్ ఎస్ పార్టీ సోషల్ మీడియా ఇన్చార్జి ఎలగందుల మొగిలి, ఆధ్వర్యంలో పిఏసిఎస్ పన్నాల ఎల్లారెడ్డి పలువురు కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగిందన్నారు.

# చల్లంగా చూడు మల్లన్న స్వామి

-పెద్ద ఎత్తున తరలివచ్చిన భక్తులు

-బోనాలు తీసి మొక్కులు చెల్లించుకున్న భక్తులు

గొల్లపల్లి, ప్రభాతవార్త :

మల్లన్న స్వామి చల్లగా చూడు అంటూ భక్తుల శరణు ఘోషతో ఆలయ పరిసరాలు ప్రతిధ్వనించాయి. దొంగ మల్లన్న జాతర ఉత్సవాలు దండి వారం తర్వాత మొదటి ఆదివారం కావడం సెలవు దినం కావడంతో భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చారు.అర్చకులు రాజేందర్ స్వామివారికి అలంకరణ చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఉదయం నుండే ఆలయం భక్తులతో నిండిపోయింది.ఒగ్గు పూజారుల డమరుక నాదాలు శివసత్తుల పూనకాల మధ్య కొత్త బియ్యం, బెల్లం తో వండిన బోనం పై పసుపు చల్లుతూ ఆలయం వద్దకు తరలివచ్చి చుట్టూ ప్రదక్షిణ చేసి స్వామి వారికి నైవేద్యం సమర్పించారు. బియ్యం, పసుపు(బండారు) స్వామివారికి సమర్పించి కొబ్బరికాయలు కొట్టి ఆలయ ప్రాంగణంలో పట్నం వేసి భక్తులు మొక్కులు చెల్లించుకున్నారు. ఆదివారం సెలవు దినం కావడంతో సుమారు 45 వేల మంది భక్తులు స్వామివారి దర్శనం చేసుకున్నారని వివిధ సేవా టికెట్ల ద్వారా లక్ష రూపాయల ఆదాయం సమకూరినట్లు ఆలయ ఫౌండర్ ట్రస్ట్ కొండూరు శాంతయ్య, ఈ వో విక్రం గౌడ్ తెలిపారు. జాతర ఉత్సవాలలో



బెట్టింగ్ టోకెన్స్ ద్వారా అందర్ బాహర్ ఆట నిర్వహిస్తున్న వ్యక్తిని అదుపులోకి తీసుకొన్నారు. 4 వేల రూపాయల నగదు తో పాటు బెట్టింగ్ టోకెన్స్ స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసినట్లు ఎస్సై ఎం కృష్ణసాగర్ రెడ్డి తెలిపారు.. జాతర ఉత్సవాలలో ధర్మపురి సిఐ రామనరసింహారెడ్డి నేతృత్వం లో ,ఎస్ఐలు కృష్ణ సాగర్ రెడ్డి, ఉదయ్ కుమార్, మహేష్, సతీష్, రవీందర్ ,సుప్రియ బందోబస్తు నిర్వహించారు మరియు అన్ని విభాగాల సిబ్బంది సేవలందించారు.

# విశ్వశాంతి కోసం గాయత్రి మహాయజ్ఞం

## అధిక సంఖ్యలో హాజరైన భక్తులు

గొల్లపల్లి, ప్రభాతవార్త :

విశ్వశాంతి , లోక కళ్యాణం కోసం అఖిల విశ్వ గాయత్రి పరివార్ శాంతి కుంజ్ హరిద్వార్ ఆధ్వర్యంలో ఆదివారం గొల్లపల్లి మండల కేంద్రంలో 108 గుండాల గాయత్రి మహా యజ్ఞం కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు.గాయత్రి మహా యజ్ఞంలో గొల్లపల్లి మండలంలోని వివిధ గ్రామాలతో పాటు ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా భక్తులు ,మహిళలు పెద్ద ఎత్తున తరలివచ్చి యజ్ఞంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ విశ్వశాంతి ,లోక కళ్యాణం కోసం రెండు రోజులుగా యజ్ఞ కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని తెలిపారు. 2026 లో జరిగే అఖండ జ్యోతి మాతా భగవతి దేవి శర్మ జన్మ శతాబ్ది ఉత్సవాల్లో భాగంగా గాయత్రి మహా యజ్ఞం మరియు జ్ఞాన జ్యోతి కలశ యాత్ర నిర్వహించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉమ్మడి కరీంనగర్ జిల్లా నుండి కాకుండా మంచిర్యాల, వరంగల్ ,ఖమ్మం జిల్లాల నుండి గాయత్రి పరివార్ ముఖ్య



కార్యకర్తలు హాజరైనట్టు సామాజిక కార్యకర్త తౌట రామచంద్రం తెలిపారు. ఈ కార్యక్రమంలో శాంతి కుంజ్ సభ్యులు విక్రమ్, శివాజీ, శ్రీశైలం, శివరాం పాటిదర్, మంజిత్ , గాయత్రి పరివార్ తెలంగాణ కన్వీనర్ వాణి పాండురంగారావు, కార్యక్రమ నిర్వాహకులు వేముల రామిరెడ్డి, ఖట్కం అమరనాథ్, అన్నెడ మనోహర్ రెడ్డి, జగిత్యాల జిల్లా గాయత్రి పరివార సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

## పగిలిన మిషన్

# భగీరథ పైపు లైన్

గొల్లపల్లి, ప్రభాతవార్త :




మండల కేంద్రంలో పలు చోట్ల మిషన్ భగీరథ పైప్ లైన్ లు పగిలి వృధాగా పోతున్న నీరు. మండల కేంద్రంలోని నల్లగుట్ట హెచ్ పి పెట్రోల్ పంపు వద్ద గత కొద్దిరోజులుగా మిషన్ భగీరథ పైప్ లైన్ పగిలి నీరు వృథాగా పోతున్న అధికారులు పట్టిం చు కో వట్లేదని అలాగే పోలీస్ స్టేషన్ వద్ద మిషన్ గత రెండు రోజుల క్రితం భగీరథ పైప్ లైన్ పగలటంతో నీరు రోడ్డుపై ప్రవహిస్తుంది దీంతో వాహనదారులకు ఇబ్బందిగా మారింది. గ్రామం లో పాత వాడ వెనుగుమట్ల రోడ్ లో గత కొద్దిరోజులుగా పైప్ లైన్ పగిలి నీరు వృధాగా పోతుందని అధికారులు స్పందించి మండల కేంద్రం లో పగిలిన మిషన్ భగీరథ పైప్ లైన్ లను మరమ్మతులు చెయ్యాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## చాయ్ తాగుతూ సరదాగా ముచ్చటించిన మంత్రి

వేములవాడ, ప్రభాతవార్త:




రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో ఆదివారం ఓ కార్యక్రమానికి వెళ్తున్న మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ వేములవాడ నంది కమాన్ వద్ద కాసేపు ఆగారు. ఈ సందర్భంగా స్థానిక నాయకులు, కార్యకర్తలతో కలిసి చాయ్ తాగుతూ సరాదా ముచ్చటించారు. అనంతరం హోటల్ నిర్వాహకులతో మాట్లాడారు.

## నృసింహస్వామిని దర్శించుకున్న భక్తులు.

**మంగపేట నవంబర్29, ప్రభాతవార్త.** మంగపేట మండలంలో ని పవిత్ర పుణ్యక్షేత్రం మల్లూరు శ్రీ హేమాచల లక్ష్మీ నరసింహ స్వామిని శనివారం భక్తులు దర్శించుకున్నారు. సెలవు రోజు కావడంతో ఆలయంలో భక్తుల సందడి. మంగపేట నవంబర్ మంగపేట మండలంలోని పవిత్ర పుణ్యక్షేత్రం మల్లూరు శ్రీ హేమాచల లక్ష్మీనృసింహస్వామి వారి దేవస్థానం లో శనివారం సెలవు రోజు కావటం, మల్లూరు ఆలయానికి భక్తుల పోటెత్తారు. హేమాచల క్షేత్రం భక్తులతో కిటకిట లాడింది.

ధర్మపురి వార్త

## కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడిని కలిసిన ఉమ్మడి వెల్గటూర్ మండల నాయకులు

వెల్గటూర్ ,ప్రభాతవార్త,



వెల్గటూర్ ఉమ్మడి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు తాటిపర్తి శైలేందర్ రెడ్డి , ఆధ్వర్యంలో జగిత్యాల జిల్లా నూతన డిసిసి ప్రెసిడెంట్ ,పొలాస నందన్న ను ఆదివారం మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సన్మానం చేశారు, ఈ కార్యక్రమంలో వెల్గటూర్ మాజీ సర్పంచ్ మెరుగు మురళి గౌడ్, ఏఎంసి వైస్ చైర్మన్ గొల్ల తిరుపతి ,మాజీ ఉపసర్పంచ్ గుండాటి సందీప్ రెడ్డి మార్కెట్ కమిటీ డైరెక్టర్ జూపాక ప్రవీణ్ పో లోజు శ్రీనివాస్ గాజుల విజయ్ గళ్ళు శ్రీనివాస్ సోషల్ మీడియా ఇన్చార్జ్ జితేందర్ సిరిపురం కృష్ణ ఉమ్మడి వెల్గటూర్ మండల కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు,

## బాధిత కుటుంబాలను పరామర్శించిన మాజీమంత్రి

గొల్లపల్లి, ప్రభాతవార్త :



అనారోగ్యం ఇతర కారణాలతో మృతి చెందిన వారి బాధిత కుటుంబాలను మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ ఆదివారం పరామర్శించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. మండలంలోని లోత్తునూరు,అబ్బా పూర్ గ్రామాలకు చెందిన లక్కం రాజయ్య, బొడ్డ మల్లయ్య లు అనారోగ్యం ఇతర కారణాలతో ఇటీవల మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ పరామర్శించి మృతుల చిత్ర పటాలకు పూలు వేసి నివాళులు అర్పించారు .ఈ సందర్భంగా కుటుంబ సభ్యులకు మనోధైర్యం కల్పించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. వెంట మాజీ మార్కెట్ చైర్మన్ కాంపల్లి హనుమన్లు, చందోలి ఫ్యాక్స్ వైస్ చైర్మన్ రేవెళ్లి సత్తయ్య,బి ఆర్ ఎస్ మండల యూత్ అధ్యక్షులు చెవుల రవీందర్, ఉపాధ్యక్షులు కూన రాజేందర్, నాయకులు పుట్టపాక సత్యం, కొండయ్య, మధు, బి ఆర్ ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

## ప్రశాంతంగా ముగిసిన మొదటి విడత నామినేషన్ల ప్రక్రియ

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

జగిత్యాల జిల్లాలో మొదటి విడత 122 గ్రామ పంచాయతీ ఎన్నికలకు నవంబర్ 29 వ తేది నాటి వరకు సర్పంచ్ స్థానాలకు 848, వార్డు మెంబర్ స్థానాలకు 2572 నామినేషన్ లు వచ్చినట్లు జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి బి. సత్యప్రసాద్ తెలిపారు.సర్పంచ్ స్థానాలకు భీమారం : 87కథలాపూర్ : 131మల్లాపూర్ :180కోరుట్ల : 108మెట్ పెల్లి : 161ఇబ్రహీంపట్నం : 99మేడిపెల్లి: 82వార్డు మెంబర్ స్థానాలకుభీమారం : 271కథలాపూర్ : 472మల్లాపూర్ : 474కోరుట్ల : 372మెట్ పెల్లి : 403ఇబ్రహీంపట్నం : 314మేడిపెల్లి : 266, నామినేషన్లు వచ్చినాయి.

# పచ్చని పల్లెల్లో రాజకీయ రణరంగం

■మొన్నటి వరకు అన్నదమ్ములు స్నేహితులు నేటి నుండి బద్ధ శత్రువులు..

■పంచాయతీ ఎన్నికలవేళ మారుతున్న సమీకరణాలు

■సర్పంచ్ కుర్చీ కొరకై ఊసరవెల్లి పాట్లు

■ఖద్దర్ చొక్కా వెనుక కనిపించని కట్టప్పలు

■ఆలోచనలకు అందని జనం నాడి

బీర్ పూర్ ప్రభాత వార్త.

జగిత్యాల జిల్లా బీర్ పూర్ మండలం లో రాజకీయాలు రసవత్తరంగా మారాయి. పచ్చని పల్లెల్లో రాజకీయ రణరంగం కురివిప్పి నాట్యము చేస్తుంది. అన్న తమ్ముడు కాక అల్లుడు మామ అని ప్రేమతో పిలుచుకున్న బంధాలు పంచాయతీ ఎన్నికలు మొదలు కావడంతో ఊసరవెల్లి చాయాలన్నీ బయటపడుతూ రాజకీయమే ప్రధానంగా బద్ధ శత్రువులుగా తమ అభ్యర్థి గెలుపే ధ్యేయంగా మారిపోతున్నారు. పంచాయతీరాజ్ ఎన్నికలు మొదలు కావడంతో రెండు సంవత్సరాలుగా స్తబ్దుగా ఉన్న పల్లె రాజకీయం ఒక్కసారిగా వేడెక్కింది. రెండు సంవత్సరాలుగా ఎన్నికలు నిర్వహించకపోవడం వలన గ్రామాలలో అన్ని రాజకీయ పార్టీ నాయకులు అంతా కలిసిమెలిసి ఉన్నారు. పంచాయతీ ఎన్నికలు మొదలు కావడంతో మళ్లీ ఎవరికివారు ఎన్నికలలో ఎలా గెలుపొందాలని వ్యూహాలు పన్నుతున్నారు. ఇన్ని రోజులుగా ఉన్న బంధాలన్నీ ఒక్కసారిగా చెదిరిపోయి బద్ధ విరోధులుగా తయారవుతున్నారు.

### ◉ పచ్చని పల్లెల్లో రాజకీయ రణ రంగం

పాలకవర్గాల గడువు ముగిసిన తర్వాత రెండు సంవత్సరాల వరకు ఎలక్షన్లు జరగలేదు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పంచాయతీరాజ్ ఎన్నికల నిర్వహించాలని షెడ్యూల్ ప్రకటించి నామినేషన్ లు ప్రారంభించడంతో పల్లెల్లోనే రాజకీయ సమీకరణలు వేగంగా మారుతున్నాయి. పచ్చని పల్లెల్లో పంచాయతీ ఎన్నికల దృశ్య రాజకీయ రణరంగం మొదలుకానుంది పోటాపోటీ ఎన్నికల్లో గెలిచి తీరెందుకు ఆశావహులు సిద్ధమవుతున్నారు. ఎంత ఖర్చు కైనా సరే వెనకాడకుండా సర్పంచ్ సీటు కైవసం చేసుకోవాలని రాజకీయ రణరంగంలో బంధాలన్నీ విడిచిపెట్టి ప్రేమానురాగాలు లేకుండా బద్ధ శత్రువులుగా మారిపోయి గెలవడమే ధ్యేయంగా పోటీలో తలబడుతున్నారు. పంచాయతీ ఎలక్షన్ నోటిఫికేషన్ వచ్చే ముందు వరకు మంచి స్నేహితులుగా అన్నదమ్ములుగా బంధువులుగా కలిసి ఉన్న వారంతా



పంచాయతీ ఎలక్షన్ నామినేషన్ మొదలు కాగానే బద్ధ విరోధులు అవుతున్నారు. గ్రామాల్లో బంధాలకు పట్టింపులకు విలువ ఎక్కువ. కానీ సర్పంచ్ గా ఎన్నిక కావడానికి ఇదే అవకాశం గా ఎవరు ఎవరిని పట్టించుకోకుండా వెంట నడిచేవాడే నా వాడు అంటూ వర్గపోరుతో ఎంతో కాలంగా కలిసి ఉండే స్నేహితులు మిత్రులు తమ తమ అదృష్టాన్ని పరీక్షించుకోవడానికి సిద్ధమవుతున్నారు. ఏది ఏమైనా రాజకీయాలలో గెలుపు ఓటములు సహజమే ఎవరు కూడా రాజకీయాలను వ్యక్తిగతంగా తీసుకోవద్దని చెప్పడమే కానీ ఆ చానల్లో సాధ్యం కావడం లేదు. బీర్ పూర్ మండలంలోని అన్ని పల్లెల్లో జరుగుతున్న ఎన్నికలు దేశ రాష్ట్ర ఎన్నికల నుంచి ఆసక్తిని పెంచుతున్నాయి. మండలంలోని 17 గ్రామ పంచాయతీలలో ఎన్నికలు జరుగుతున్న వేళ నామినేషన్ల పర్వం మొదలైన సమయాన నాయకులకు కనిపించని కట్టప్పల భయం పట్టుకుంది. తమ వెంటనే ఉండి సలహాలను ఇస్తూ ఇంకొక వర్గానికి సపోర్ట్ చేసే కట్టప్పలు ప్రతి గ్రామంలో ప్రతి వర్గంలో ఉన్నారని అటువంటి కట్టప్పలను గుర్తించకపోతే నాయకుల పరిస్థితి అధోగతే అని అభిప్రాయాలు తెలుపుతున్నారు. విజయంలో తోడుంటామంటూ వెంట నడుస్తూ వెన్ను వీరిచే కట్టప్పలతో జర జాగ్రత్త నాయకులారా. ఎవరు ఏ వర్గానా ఉన్నారో ఎవరు ఎవరికి ఓటు వేస్తారు ఊహకు కూడా అందకుండా ఉన్నది ఈ పల్లెల్లో పంచాయతీ ఎన్నికలవేళ ఇక చెప్పాలంటే ప్రతి నాయకుడు వెంట నడిచే కట్టప్పలకు లెక్కనే లేదు వారిని గుర్తించని నాయకుల పరిస్థితి అదో గతి. ఓటమి తర్వాత కట్టప్పలను గుర్తించ కంటే ముందే తమ వర్గంలోని కట్టప్పలు కనిపెట్టి విజయానికి గెలుపు బాటలు వేసుకోవాల్సిన బాధ్యత నాయకుల పైనే ఉంది. నమ్ముకున్న వ్యక్తులే కట్టప్పల రూపంలో వెన్నుపోటు పొడిచే అవకాశాలు పల్లె పంచాయతీ రాజకీయాలలో ఎక్కువగా కనిపిస్తున్నాయి బీర్పూర్ మండలంలో ఈ కట్టప్పల తోని నష్టపోయిన రాజకీయ నాయకులకు లెక్కనే లేదు. కావున జరగబోయే పంచాయతీ ఎన్నికలలో రాజకీయ నాయకుడా బహుపరాక్.

# ఫ్రీ అండ్ ఫెయిర్‌గా పంచాయతీ ఎన్నికలు నిర్వహించాలి

❋ఎంసిసి ఉల్లంఘనల పట్ల కఠినంగా వ్యవహరించాలి

❋సాధారణ ఎన్నికల పరిశీలకులు అనుగు నర్సింహా రెడ్డి

❋పంచాయతీ ఎన్నికల నిర్వహణపై సమీక్ష



పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:

పెద్దపల్లి జిల్లాలో పంచాయతీ ఎన్నికలు ఫ్రీ అండ్ ఫెయిర్‌గా నిర్వహించాలని సాధారణ ఎన్నికల పరిశీలకులు అనుగు నర్సింహా రెడ్డి అన్నారు. ఆదివారం సాధారణ ఎన్నికల పరిశీలకులు అనుగు నర్సింహా రెడ్డి పెద్దపల్లి జిల్లా సమీకృత జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, డిసిపి కరుణాకర్, అదనపు కలెక్టర్‌లు జె.అరుణ శ్రీ, డి.వేణులతో కలిసి పంచాయతీ ఎన్నికల నిర్వహణపై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా సాధారణ ఎన్నికల పరిశీలకులు అనుగు నర్సింహా రెడ్డి మాట్లాడుతూ, ప్రతి ఎన్నిక మొదటిసారిగా నిర్వహిస్తున్నట్లు భావించి అధికారులు పని చేయాలని అన్నారు. ఎంసిసి అమలులో ఎటువంటి నిరక్ష్ యర్ల వహించడానికి వీలు లేదని అన్నారు. ఎన్నికల విధులు నిర్వహించే ప్రతి సిబ్బంది తప్పనిసరిగా పోస్టల్ బ్యాలెట్ వినియోగించేలా చూడాలని అన్నారు. ఎన్నికల ప్రచార సమయంలో జరిగే ప్రతి ఖర్చు వివరాలు కట్టుదిట్టంగా అభ్యర్థి ఖాతాలో నమోదు చేయాలని అన్నారు. పోలింగ్, కౌంటింగ్ కేంద్రాలు వేర్వేరు ఉన్న చోట బ్యాలెట్ తరలింపు అప్రమత్తంగా చేయాలని అన్నారు. ప్రతి విడత పోలింగ్‌కు రెండు రోజుల ముందు వైన్ షాప్స్ మూసి వేసేలా చూడాలని అన్నారు. తనిఖీలలో జప్తు చేసే నిధులు నిబంధనలు ప్రకారం చేయాలని అన్నారు. పంచాయతీ ఎన్నికల ప్రశాంతంగా నిర్వహించాలని, ఎక్కడ చిన్న పొరపాటు కావడానికి ఆస్కారం లేదని, ఫ్రీ అండ్ ఫేయిర్ గా ఎన్నికలు నిర్వహించాలని ఆయన స్పష్టం చేశారు. ఎంసిసి నిబంధనల ఉల్లంఘనలు జర్గకుండా చూడాలని, అభ్యర్థులు వినూత్న రీతిలో ఓటర్లను ప్రలోభ పెట్టేందుకు ప్రయత్నిస్తారని, దీనిని నిరోధించేందుకు పక్కా నిఘా పెట్టాలని అన్నారు. ప్రతి ఒక్కరు తమ విధులను పకడ్బందీగా నిర్వహిస్తూ బృందంగా పని చేయాలని, ఎన్నికల పారదర్శకంగా జరగాలని అన్నారు. ఎఫ్‌సిటి, ఎస్ఎస్‌టి ఏర్పాటు పట్ల విస్తృత ప్రచారం కల్పించాలని అన్నారు. అనంతరం ఎన్నికల సిబ్బంది శిక్షణ, బ్యాలెట్ పేపర్, ప్రింటింగ్ మేటిరయల్ , బ్యాలెట్ బాక్స్, రవాణా వాహనాలు, గుర్తుల కేటాయింపు మొదలగు వివిధ అంశాలకు సంబంధించిన అంశాలను ఆయన అడిగి తెలుసుకున్నారు.

జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, పెద్దపల్లి జిల్లా పరిధిలో మొదటి విడత డిసెంబర్ 11న 99 గ్రామాలు, 896 వార్డులకు , రెండవ విడత డిసెంబర్ 14న 73 గ్రామాలు, 684 వార్డులకు , మూడవ విడత డిసెంబర్ 17న 91 గ్రామాలు, 852 వార్డులకు ఎన్నికల జరుగుతాయని అన్నారు. మొదటి విడత జరిగే 99 గ్రామ పంచాయతీలకు 823 నామినేషన్ స్వీకరించామని, రెండవ విడత నోటిఫికేషన్ నేడు విడుదల చేయడం జరిగిందని అన్నారు. నామినేషన్ల స్వీకరణకు పకడ్బందీ ఏర్పాట్లు చేసినట్లు కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో ఆర్డీఓలు బి. గంగయ్య, సురేష్, డీసీపీ రామ్ రెడ్డి, ఎసిపి రమేష్, జడ్పీ సీఈఓ నరేందర్, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కాళిందిని, డిపిఓ వీరు బుచ్చయ్య, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పదవి ముందు బంధుత్వం బలాదూర్...!

◆సర్పంచ్ ఎన్నికల్లో పోటీ కి దిగుతున్న రక్త సంబంధికులు

◆అధికారమే పరమావధి అంటున్న వైనం

మంథని ప్రభాతవార్త;



గ్రామపంచాయతీ ఎన్నికలు రక్త సంబంధీకుల మధ్య విభేదాలను పోడు చూపుతూ పదవులే పరమావధిగా గ్రామాల్లో ముందుకు సాగుతున్నారు. తమకు సర్పంచ్ పదవి ముఖ్యమని బంధుత్వం తర్వాత విషయమని గ్రామాల్లో బాహాటంగా అంటున్నారు. గ్రామపంచాయతీ సర్పంచ్ గా వార్డు సభ్యుడిగా పోటీ చేస్తున్నవారు తన సొంత అన్నదమ్ములు, అక్కాచెల్లెళ్ల , తండ్రి కొడుకులు , తోడికోడళ్ళు ఒకే పదవి కోసం పోటీ పడుతున్నారు. దీనిలో భాగంగా పంచాయతీ ఎన్నికలు కుటుంబాల మధ్య విభేదాలను పొడుచూపే విధంగా సాగుతున్నాయి. సర్పంచ్ పదవి ముందు అన్ని బలాదూర్ అని బంధుత్వాలు కలుపుకుంటే ఉంటాయి లేకుంటే పోతాయి కానీ సర్పంచ్ పదవి రిజర్వేషన్ అనుకూలంగా ఒకేసారి వస్తుందని వచ్చినప్పుడు తాము ఎందుకు వదులుకుంటామని అంటున్నారు. మండలంలోని పలు గ్రామ పంచాయతీలో ఎక్కువ శాతం అన్నదమ్ములు, తోటి కోడలు, పలుచోట్ల రక్తసంబంధీకులు పోటీ పడటం విశేషం. మరికొన్ని పంచాయతీలో ఒకే ఇంట్లో ఇద్దరు అన్నదమ్ములు ఒకే పదవి కోసం పోటీ పడటంతో ప్రజలు ఎవరికి మద్దతు తెలిపారు తెలియని పరిస్థితి ఏర్పడింది. ఏదేమైనా ప్రశాంతంగా ఉన్న పల్లెల్లో పంచాయతీ ఎన్నికలు చిచ్చు రేపుతున్నాయి. తమకు అవకాశం వచ్చినప్పుడే పోటీ చేస్తామని లేకుంటే ఎందుకు చేస్తామని ప్రజల ఆశీర్వాదం ఎవరిపైన ఉంటే వారే గెలుస్తారని రక్తసంబంధం ఉందని పోటీ చేయకుండా ఉండలేవని ఆశావహులు బహిరంగంగా అంటున్నారు.

# దాడుల మద్యం జాడేది..?

❖ బెల్ట్ షాపుల పై ఎక్సైజ్ దాడులు కేసులు

❖ నమోదు చేయడంలో మీనమేషాలు

❖ ఎక్సైజ్ పోలీసులు తీరు పై అనుమానాలు

కోనరావుపేటరూరల్, ప్రభాతవార్త:



స్థానిక సంస్థల ఎన్నికల సమయంలో కమిషన్ కోడ్ నిబంధన విధించింది. గ్రామాల్లో ఎలాంటి అనుమతులు లేకుం డా మద్యం విక్రయాలు చేపట్టకూడదని, బెల్ట్ షాప్ ల నిర్వహణ చేయరాదని ఎన్నికల కమిషన్ ఆదేశాలు జారీ చేసినప్పటికీ క్షేత్ర స్థాయిలో మాత్రం అమలు కావడం లేదు. ఎన్నికల కమిషన్ జారీచేసిన ఆదేశాలను పక్కాగా అమలు చేయాల్సిన అధికారులు నిమ్మకు నీరు ఎత్తినట్లు వ్యవహరించడంతో గ్రామాల్లో మద్యం ఏరులై పారుతుంది. ఎక్సైజ్ అధికారులు నామమాత్రం దాడులు నిర్వహించినప్పటికీ దాడుల్లో పట్టుబడిన మద్యం వివరాలు వెల్లడించకపోవడంపై పలు అనుమానాలకు తావిస్తోంది. కోనరావుపేట మండలంలో ఎన్నికల కోడ్ అమలులో ఉండగా ఎక్సైజ్ పోలీసులు పలు గ్రామాల్లోని బెల్ట్ షాపులపై దాడులు నిర్వహించి, మద్యాన్ని స్వాధీనం చేసుకున్నారు. కాగా బెల్ట్ షాప్ ల నిర్వాహకులపై ఇలాంటి చర్యలు చేపట్టకపోవడంతో పలు అనుమానాలకు తావిస్తోంది. అందులో భాగంగా కొలనూరు మామిడిపల్లి, పల్లిమక్త తో పాటు పలు గ్రామాల్లో మద్యం బాటిల్ స్వాధీనం చేసుకున్న అధికారులు, కేవలం కొలనూరులో స్వాధీనం చేసుకున్న మద్యం బాటిల వివరాలను మాత్రమే వెల్లడించారు. పట్టుకున్న మద్యం వివరాల జాడేదని స్థానికులుఅధికారులను ప్రశ్నిస్తున్నారు. కాగా ఎన్నికల కోడ్ అమలు లో ఉన్నప్పుడు తహసీల్దార్ ఎదుట బెల్ట్ షాప్ నిర్వాహకులను బైండొవర్ చేస్తేనే కేసులు నమోదు చేస్తామని అధికారులు చెప్పడం విడ్డురంగా ఉంది. కోడ్ ను పక్కగా అమలు చేయాల్సిన అధికారులు నిరక్ష్ యర్ల వహించడం పై స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయం మై ఎల్లారెడ్డిపేట ఎక్సైజ్ సీఐ శ్రీనివాస్ వివరణ కోరగా బెల్ట్ షాప్ లపై దాడులు చేశామని, వివరాలు వెల్లడించే సమయం లేకుండ పోయింది. అన్ని గ్రామాల్లో కోడ్ ఉల్లంఘన కాకుండా చర్యలు తీసుకుంటున్నాం. కోడ్ ను అమలు చేసే విషయం లో కేసులు తప్పక చేస్తాం. బెల్ట్ షాప్ లో మద్యం అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటాం.